4th ANNIVERSARY CELEBRATIONS
సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

# సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు



ట్రంప్ అమెరికా అధ్యక్షుడైతే భారత స్టాక్ మార్కెట్‌కు వణుకెందుకు?

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యస్.మహేశ్వరరెడ్డి | బుధవారం 22 జనవరి, 2025 | సంపుటి : 03 / సంచిక : 355/ పేజీలు : 8 / వెల : రూ.5/-



## భువనేశ్వరి, బ్రాహ్మణి సంపాదిస్తుంటే..
# నేను, లోకేష్ రాజకీయాలు చేస్తున్నాం..

నేను రాజకీయం చేస్తే నా సతీమణి వ్యాపారం చూస్తుంది. లోకేష్ కూడా రాజకీయాలు చేస్తుంటే బ్రాహ్మణి వ్యాపారాలు చూస్తున్నారంటూ జ్యూరిచ్ లో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు సీఎం. నిత్యస్ఫూర్తినిచ్చే తెలుగు జాతిలో పుట్టడం నా అదృష్టంగా భావిస్తున్నా...

ఎవరు ఏ రంగంలో రాణించాలన్నా ఆర్థికంగా ఇబ్బందులు ఉండకూడదు. రాజకీయాల్లో ఉండి డబ్బులు సంపాదిస్తే ఎప్పటికీ గౌరవం రాదు. కుటుంబం రాజకీయాలపై ఆధారపడకూడదని ఒకటి రెండు సార్లు విఫలం అయినా హెరిటేజ్ స్థాపించి గౌరవంగా ఉన్నాం. నేను రాజకీయం చేస్తే నా సతీమణి వ్యాపారం చూస్తుంది. లోకేష్ కూడా రాజకీయాలు చేస్తుంటే బ్రాహ్మణి వ్యాపారాలు చూస్తున్నారంటూ జ్యూరిచ్ లో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు సీఎం. నిత్యస్ఫూర్తినిచ్చే తెలుగు జాతిలో పుట్టడం నా అదృష్టంగా భావిస్తున్నా. మళ్లీ జన్మంటూ ఉంటే తెలుగుబిడ్డగానే పుడతా. నేనెక్కడున్నా నా మనసు తెలుగు జాతి కోసమే తపనపడుతుంది' అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో పాల్గొనేందుకు దావోస్ వెళ్లిన సీఎం చంద్రబాబు నాయుడు జ్యూరిచ్‌లో తెలుగు కమ్యూనిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మీట్ అండ్ గ్రీట్‌లో పాల్గొన్నారు. అనంతరం

..2లో..

వర్క్‌ఫ్రం హోమ్ హబ్‌గా ఏపీ...
సంపద సృష్టించడం కష్టం కాదు. 2047 నాటికి నెంబర్ గా తెలుగుజాతి ఉండాలనేదే నా సంకల్పం. వ్యవసాయం, కూలీ కుటుంబాల నుంచి వచ్చాం. ప్రపంచలో ఎక్కడికెళ్లినా రాణిస్తున్నాం. ఉక్రెయిన్‌లో యుద్ధం ప్రకటిస్తే ఏం చేయాలో ఆలోచించి మన వాళ్లను కాపాడుకోగలిగాం. మనం వచ్చిన మార్గాన్ని ఎప్పుడూ మర్చిపోకూడదు. ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీల కోసం నాడు ఫైళ్లు పట్టుకుని తిరిగాను కారణం మన వాళ్ళ భవిష్యత్తు కోసం.



## జలసౌధలో కేఆర్ఎంబీ
# సమావేశం..
### హాజరైన ఏపీ, తెలంగాణ ఉన్నతాధికారులు

**హైదరాబాద్ :** నగరంలోని జలసౌధలో కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) సమావేశం ప్రారంభమైంది. కేఆర్ఎంబీ ఛైర్మన్ అతుల్‌జైన్ అధ్యక్షతన జరుగుతున్న సమావేశంలో తెలంగాణ, ఏపీ నుంచి జలవనరుల శాఖ ఉన్నతాధికారులు, ఇంజినీర్లు పాల్గొన్నారు. తెలంగాణ ఈఎన్సీ అనిల్‌కుమార్, ఏపీ ఈఎన్సీ వెంకటేశ్వరరావు ఈ భేటీకి హాజరయ్యారు. ఈ సమావేశంలో వివిధ అంశాలపై అధికారులు చర్చిస్తున్నారు. రెండు రాష్ట్రాలకు కృష్ణా జలాల విడుదల, ఇప్పటివరకు వినియోగం, జలాశయాల్లో నిల్వలు, కృష్ణా పరీవాహకంలో టెలిమెట్రీ పరికరాల ఏర్పాటు, సాగర్, శ్రీశైలం జలాశయాల ఆనకట్టల మరమ్మతులు, బోర్డుకు నిధుల కేటాయింపు, రెండు రాష్ట్రాలు నిర్మిస్తున్న ప్రాజెక్టులపై పరస్పర ఫిర్యాదులు తదితరాలపై చర్చిస్తున్నట్లు సమాచారం

### గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల తేదీలు ప్రకటించిన ఏపీపీఎస్సీ


2




## గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్..
# హబ్‌గా ఏపీ...!!
### : దావోస్‌లో సీఎం చంద్రబాబు

- భారతీయుల రక్తంలోనే వ్యాపార లక్షణాలు ఉన్నాయి
- ప్రపంచ దేశాలకు భారతీయులు అత్యుత్తమ సేవలు అందిస్తున్నారు
- మీ అందర్నీ చూస్తుంటే నాలో నమ్మకం పెరిగింది
- భవిష్యత్‌లో నా కలలు నిజమవుతాయనే నమ్మకం కలిగింది
- రెండున్నర దశాబ్దాల్లో హైదరాబాద్ అభివృద్ధి చెందింది
- భారత్‌లో అత్యంత నివాసయోగ్యమైన నగరంగా తీర్చిదిద్దడంలో ఎంతో కృషి చేశాం
- అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాం. 25 ఏళ్ల కిందట బిల్‌గేట్స్ ఐటీ సేవలను తీసుకొచ్చారు
- 1991లో దేశంలో ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టారు..
- ఇంటర్నెట్, ఆర్థిక సంస్కరణలను వినియోగించి రెండో తరం సంస్కరణలను ప్రవేశపెట్టాను
- 1999లో తొలిసారిగా విద్యుత్ సంస్కరణలు ప్రారంభమయ్యాయి
- ఈవీ వాహనాలు ఉత్పత్తికి ప్రోత్సాహకాలు..
- ఇంధన వనరుల్లో సౌర, పవన, గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిపై ఎక్కువ దృష్టి పెట్టాం
- పంప్డ్ స్టోరేజీ ద్వారా హైడల్ విద్యుత్ ఉత్పత్తిపైనా ఏపీలో ఎక్కువ దృష్టి పెట్టాం
- 115 బిలియన్ డాలర్ల మేర పెట్టుబడులు ఇంధన వనరుల్లో వస్తున్నాయి
- ఏపీలో విద్యుత్ ఉత్పాదనకు మంచి అవకాశాలున్నాయి..
- సుదీర్ఘమైన తీరప్రాంతం, రవాణాకు అందుబాటులో పోర్టులు ఉన్నాయి
- ఈవీ వాహనాలు ఉత్పత్తి చేసేందుకు ఏపీ ప్రోత్సాహకాలు అందిస్తుంది
- పీఎం సూర్యఘర్ ఇంటింటికీ సౌరఫలకాలు ఏర్పాటు చేసి విద్యుత్ ఉత్పత్తి చేయబోతున్నాం
- అత్యంత తక్కువ ఖర్చుతోనే ఈ విద్యుత్ ప్రజలకు అందుబాటులోకి రావాలి

2లో



**దావోస్:** భారతీయుల రక్తంలోనే వ్యాపార లక్షణాలు ఉన్నాయని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ప్రపంచ దేశాలకు భారతీయులు అత్యుత్తమ సేవలు అందిస్తున్నారని కొనియాడారు. దావోస్‌లో ప్రపంచ ఆర్థిక సదస్సులో భాగంగా సీఐఐ

భారతీయుల రక్తంలోనే వ్యాపార లక్షణాలు ఉన్నాయని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు.

ఎక్కడికి వెళ్లినా ఏపీ పారిశ్రామిక వేత్తలు.. రాష్ట్రంలో ఆర్గానిక్ వ్యవసాయంపైనా దృష్టి పెట్టాం. గ్లోబల్ కమ్యూనిటీ కోసం ఏపీ ఓ మంచి మోడల్ అవుతుంది. విధాన రూపకర్తగా ప్రజల ప్రయోజనాల కోసం మాట్లాడుతూనే పరిశ్రమలకూ ప్రోత్సాహకాలు అందిస్తాం. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేసేందుకు ఏపీలో ఉన్న అవకాశాలు వినియోగించుకోవాలని పారిశ్రామిక వేత్తలను కోరుతున్నాం. ఎక్కడికి వెళ్లినా ఏపీ పారిశ్రామికవేత్తలే కనిపిస్తున్నారు. భారతీయులు అందిస్తున్న సేవలపట్ల గర్విస్తున్నాను. భవిష్యత్‌లోనూ ఇదే తరహాలో సేవలు అందించాలి. ప్రపంచంలోని అనేక దేశాల్లో రాజకీయ అనిశ్చితి ఉంది. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్‌లో స్థిరమైన ప్రభుత్వం ఉంది"అని చంద్రబాబు అన్నారు.

## మద్దికేర ఏపీ మోడల్ స్కూల్ బాలికల వసతి గృహంలో..
# బట్టబయలైన అవినీతి...?

- ఒక విద్యార్థి హాజరుకాగా 70 మందికి ఆన్లైన్ అటెండెన్స్..!
- తూ తూ మంత్రంగా మంగళవారం విచారణ..!
- నామక వాస్తిగా అలా వచ్చి ఇలా వెళ్లి..!
- అవినీతిని కప్పిపుచ్చేందుకు జిసిడిఓ ప్రయత్నం..?
- జిల్లా కలెక్టర్ చొరవ చూపి చర్యలు తీసుకోవాలి




**కర్నూల్ బ్యూరో జనవరి 21 సూర్య న్యూస్ :** జిల్లా పరిధిలోని మద్దికేర ఏపీ మోడల్ బాలికల వసతి గృహంలో అవినీతి అక్రమాలు బట్ట బయలైన, ఒక విద్యార్థిని సోమవారం హాజరైతే, ఏకంగా 70మందికి ఆన్లైన్ అటెండెన్స్ వేసి తప్పు విచారణలో బహిర్గతమైనప్పటికీ, విచారణకు వచ్చిన అధికారి తూతూ మంత్రంగా విచారణ చేసి ప్రభుత్వ ఆదేశాలను దిక్కరం చేస్తూ, నామకవాస్తిగా విచారణ పేరిట లెటర్ రాపించుకొని వెళ్లడం పలు అనుమానాలకు దారితీస్తుంది. మద్దికేర ఏపీ మోడల్ గర్ల్స్ హాస్టల్ లో ఒక విద్యార్థికి బదులుగా 70 మంది ఆన్లైన్ అటెండెన్స్ వేసినట్లు విచారణలో రుజువైనప్పటికీ, విచారణకు వచ్చిన జిల్లా అధికారిని జిసిడిఓ విచారణలో అలసత్వం వహించి విద్యాశాఖ ఆదేశాలు తుంగలో తొక్కి, జిల్లా ఉన్నతాధికారులను సైతం పక్కదో పట్టించే ప్రయత్నంలో విచారణ చేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారి, అక్కడ కలిసి మాట్లాడిన పాత్రికేయులతో పొరపాటున 70 మందికి అటెన్షన్ వేసిందని జిల్లా అధికారి పేర్కొనడం ఎంతవరకు సమంజసమని, కింది స్థాయి అధికారులు తప్పు చేస్తే పై స్థాయి అధికారులు విచారణ చేసి చర్యలు తీసుకోవాలి, చేసిన తప్పు ఇంకొకచోట వేరే అధికారి చేయకుండా ఉంటారు. అయితే మంగళవారం మద్దికేర ఏపీ మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్ కు విచారణకు వచ్చిన జి సి డి ఓ స్నేహలత తుతుమాత్రంగా తనిఖీ చేసి వెళ్లడం,ఈ తనిఖీ వెనక రహస్య అంతర్యం ఏమిటని పలువురు పేర్కొంటున్నారు. మద్దికేర ఏపీ మోడల్ స్కూల్ హాస్టల్ లో అటెండెన్స్ తప్పుగా వేస్తూ ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేస్తున్న సంబంధిత అధికారులపై జిల్లా కలెక్టర్ పూర్తి స్థాయిలో విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు, విద్యార్థి సంఘాలు కోరుతున్నారు.



**జి సి డి ఓ స్నేహలత వివరణ :-** మద్దికేర ఏపీ మోడల్ స్కూల్ బాలికల వసతి గృహంలో సోమవారం ఒక విద్యార్థిని హాజరు కాగా, 70 మంది హాజరైనట్లు ఆన్లైన్ అటెండెన్స్ లో దొంగ హాజరు వేశారు దీనిపై ఇలాంటి చర్యలు తీసుకుంటున్నారని సూర్య న్యూస్ ప్రతినిధి వివరణ మంగళవారం కొరగా, తప్పు చేశానని ఒప్పుకుంది లెటర్ రాసి ఇచ్చింది. పై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం వారి నిర్ణయాన్ని బట్టి చర్యలు తీసుకుంటామని వివరణ ఇచ్చింది.




**ఏపీసి శ్రీనివాసులు వివరణ :-** మద్దికేర ఏపీ మోడల్ స్కూల్ బాలికల వసతి గృహంలో ఒకరు హాజరైతే 70 మంది దొంగ హాజరుపై శ్రీనివాసులను మంగళవారం సూర్య న్యూస్ ప్రతినిధి వివరణ కోరగా తప్పు తప్పే జి సి డి ఓ ను విచారణకు పంపడం, షోకాజు నోటీసులు జారీ చేస్తాం, ఒకరోజు రెండు రోజులు నుండి వార్డెన్ ఉద్యోగం చేయడం లేదు, చాలా రోజుల నుండి చేస్తుంది తప్పు అంటే ఎలా, జిల్లా కలెక్టర్ కు పంపిస్తాం కలెక్టర్ ఆదేశాల మేరకు కఠినమైన చర్యలు తీసుకుంటాం అని ఏపీసి శ్రీనివాసులు వివరణ ఇచ్చారు.

# గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా ఏపీ !

**(మొదటిపేజి తరువాయి)** ఆధ్వర్యంలో గ్రీన్ ఇండస్ట్రియలైజేషన్‌పై నిర్వహించిన సదస్సులో సీఎం మాట్లాడారు. "మీ అందర్నీ చూస్తుంటే నాలో నమ్మకం పెరిగింది. భవిష్యత్‌లో నా కలలు నిజమవుతాయనే నమ్మకం కలిగింది. రెండున్నర దశాబ్దాల్లో హైదరాబాద్ అభివృద్ధి చెందింది. భారత్‌లో అత్యంత నివాసయోగ్యమైన నగరంగా తీర్చిదిద్దడంలో ఎంతో కృషి చేశాం. అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాం. 25 ఏళ్ల కిందట బిల్‌గేట్స్ ఐటీ సేవలను తీసుకొచ్చారు. 1991లో దేశంలో ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టారు. ఇంటర్నెట్, ఆర్థిక సంస్కరణలను వినియోగించి రెండో తరం సంస్కరణలను ప్రవేశపెట్టాను. 1999లో తొలిసారిగా విద్యుత్ సంస్కరణలు ప్రారంభమయ్యాయి. పాలనా వ్యవస్థలో ఉన్న వ్యక్తిగా ఆ సంస్కరణలు తీసుకువచ్చినందుకు ఎన్నికల్లో ఓడిపోయా. ఇప్పుడు ఆ విధానాలే ప్రజలకు అనుకూలంగా, అత్యుత్తమంగా మారిపోయాయి.

**ఈవీ వాహనాలు ఉత్పత్తికి ప్రోత్సాహకాలు..** 2014లో మరోమారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్నాక సౌర విద్యుత్‌పై ఎక్కువ దృష్టి పెట్టాం. ఇప్పుడు ప్రధాన మంత్రి సూర్యఘర్ కింద ఇంటింటికీ సౌర ఉత్పత్తి చేయాలని ఓ విధాన నిర్ణయం ప్రకటించారు. సంప్రదాయేతర ఇంధన



వనరుల్లో సౌర, పవన, గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిపై ఎక్కువ దృష్టి పెట్టాం. అలాగే పంప్డ్ స్టోరేజీ ద్వారా హైడల్ విద్యుత్ ఉత్పత్తిపైనా ఏపీలో ఎక్కువ దృష్టి పెట్టాం. 115 బిలియన్ డాలర్ల మేర పెట్టుబడులు ఇంధన వనరుల్లో వస్తున్నాయి. 500 మెగావాట్ల , 5 ఎంపీటీఏ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయబోతున్నాం. 21 బిలియన్ డాలర్ల పెట్టుబడితో ఎన్టీపీసీ-ఏపీ జెన్‌కో సంయుక్తంగా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయబోతున్నాయి. ఏపీ గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా మారబోతోంది. ఏపీలో విద్యుత్ ఉత్పాదనకు మంచి అవకాశాలున్నాయి. సుదీర్ఘమైన తీరప్రాంతం, రవాణాకు అందుబాటులో పోర్టులు ఉన్నాయి. ఈవీ వాహనాలు ఉత్పత్తి చేసేందుకు ఏపీ ప్రోత్సాహకాలు అందిస్తుంది. పీఎం సూర్యఘర్ కింద ఇంటింటికీ సౌరఫలకాలు ఏర్పాటు చేసి విద్యుత్ ఉత్పత్తి చేయబోతున్నాం. అత్యంత తక్కువ ఖర్చుతోనే ఈ విద్యుత్ ప్రజలకు అందుబాటులోకి రావాలి. ఓవైపు పర్యావరణాన్ని సంరక్షిస్తూనే ఈ విద్యుత్ ఉత్పత్తి పెద్ద ఎత్తున జరగాల్సి ఉంది.

## భావనపాడులో పెట్రో కెమికల్ హబ్
# ఏర్పాటు చేయండి

ప్రముఖ పారిశ్రామికవేత్త, ఆర్సెలార్ మిత్తల్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ లక్ష్మీమి త్తల్‌తో ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రు లు నారా లోకేశ్, టీజీ భరత్ భేటీ అయ్యారు. దావోస్‌లో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా భావనపా డులో పెట్రో కెమికల్ హబ్ ఏర్పాటుకు పెట్టుబడులకు లోకేశ్ ఆహ్వానించారు. పెట్రోకెమికల్స్ అన్వేషణకు భావనపాడు వ్యూహా త్మక ప్రాంతమని తెలిపారు. ఏపీలో సోలార్ సెల్ తయారీ ప్లాంటు ఏర్పాటును పరిశీలించాలని విజ్ఞ ప్తి చేశారు. ప్రణాళికాబద్ధమైన 83.3 ఎంటీపీఏ సామర్థ్యం గల పోర్టు, విశాఖపట్నంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ ఉం డటం, స్థిరమైన మౌలిక సదుపాయాలు, బలమైన ప్రభుత్వ మద్దతు పెట్రోకెమికల్ రంగంలో పెట్టుబడులకు అనుకూలతలుగా ఉంటాయని లోకేశ్ వివరించారు. భావనపాడు-మూలపేట ప్రాంతం తయారీ, ఆర్అండ్‌డీ, లాజిస్టిక్స్ సౌక ర్యాలను నెలకొల్పడానికి, పెట్రోకెమికల్స్, గ్రీన్ ఎనర్జీలో నూతన ఆవిష్కరణలకు అసమానమైన అవకాశాలు కలిగి ఉందని లోకేశ్ చెప్పారు. హెచ్ పీసీఎల్-మిత్తల్ సంయుక్త భాగస్వామ్య



సంస్థ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ ఆధ్వర్యంలో రూ.3,500 కోట్లతో భారత్‌లో ఏర్పాటు చేయాలని భావిస్తున్న 2 GW సామర్థ్యం గల సోలార్ సెల్ తయారీ ప్లాంట్‌ను రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని కోరారు. 2 వేలమందికి ఉపాధి అవకాశాలు లభించే ఈ ప్రాజెక్టు ఏర్పాటుకు ఏపీ ప్రభుత్వం తరపున అన్నివిధాలా సహాయ, సహకారాలు అందిస్తామని తెలిపారు.

**ఆర్సెలార్ స్టీల్‌ప్లాంట్‌కు నిరంతరాయంగా పునరుత్పాదక విద్యుత్: లక్ష్మీమిత్తల్**

అనంతరం లక్ష్మీమిత్తల్ మాట్లాడుతూ ఆర్సెలార్ మిత్తల్, జపాన్‌కు చెందిన నిప్పాన్ స్టీల్ జేవీ సంయుక్తంగా 17.8 మిలియన్ టన్నుల కెపాసిటీతో గ్రీన్ ఫీల్డ్ స్టీల్ ప్రాజెక్ట్ ఏర్పాటు ప్రక్రియను ఏపీలో ప్రారంభించామని గుర్తుచేశారు. అనకాపల్లి సమీపంలో 2 దశల్లో రూ.1.4 లక్షల కోట్ల పెట్టుబడితో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. హైడ్రో పంప్ స్టోరేజ్ ప్రాజెక్ట్‌ను ఉపయోగించి 975 మెగావాట్ల సౌర, పవన విద్యుత్ సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడానికి ఆర్సెలార్ మిత్తల్ భారత్‌లో గ్రీన్‌కో గ్రూప్‌తో భాగస్వామ్యం ఉన్నట్లు వివరించారు. ఈ ప్రాజెక్టు అనకాపల్లిలో ఏర్పాటు చేసే స్టీల్ ప్లాంట్‌కు నిరంతరాయ పునరుత్పాదక విద్యుత్‌ను సరఫరా చేస్తుందన్నారు. దీనివల్ల ఏటా కార్బన్ ఉద్గారాలను 1.5 మిలియన్ టన్నులు తగ్గించే అవకాశం ఉంటుందని వెల్లడించారు.

**అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టుల్లో ఒకటిగా నిలుస్తుంది: 'ఎక్స్'లో చంద్రబాబు పోస్ట్**

అనకాపల్లిలో ఏర్పాటయ్యే ఆర్సెలార్ మిత్తల్, నిప్పాన్ స్టీల్ ప్లాంట్ అతిపెద్ద ప్రాజెక్టు అని సీఎం చంద్రబాబు అన్నారు. అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టుల్లో ఒకటిగా అది నిలుస్తుందని చెప్పారు. లక్ష్మీ మిత్తల్‌తో భేటీ అనంతరం ఎక్స్‌లో ఆయన పోస్ట్ చేశారు. లక్ష్మీమిత్తల్, సీఈవో ఆదిత్య మిత్తల్‌తో జరిగిన సమావేశంలో పాల్గొన్నట్లు చెప్పారు. 17.8 మిలియన్ టన్నుల సామర్థ్యంతో గ్రీన్‌ఫీల్డ్ స్టీల్‌ప్లాంట్‌కు వారు అంగీకారం తెలిపారన్నారు.

**నెట్‌వర్కింగ్ డిన్నర్‌కు హాజరైన ఏపీ ప్రతినిధుల బృందం..** దావోస్ కాంగ్రెస్ సెంటర్ ప్లీనరీ హాల్ లాబీలో నెట్ వర్కింగ్ డిన్నర్ జరిగింది. దీనికి ఏపీ ప్రతినిధుల బృందం హాజరైంది. సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, రాష్ట్రమంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్ పాల్గొన్నారు. వివిధ దేశాలకు చెందిన పలువురు పారిశ్రామిక వేత్తలు హాజరయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై నెట్‌వర్కింగ్ డిన్నర్‌లో పారిశ్రామిక వేత్తలతో మంత్రులు, అధికారులు చర్చించారు

## దావోస్‌లో ఘనంగా...
# గ్రాండ్ ఇండియా పెవిలియన్

**పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి బృందం**

**తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యం: మంత్రి శ్రీధర్‌బాబు**

**విమానాశ్రయంలో తారసపడిన ఏపీ, తెలంగాణ ముఖ్యమంత్రులు**

**దావోస్‌లో ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సదస్సులో గ్రాండ్ ఇండియా పెవిలియన్ ఘనంగా ప్రారంభమైంది.**

**హైదరాబాద్:** దావోస్‌లో ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సదస్సులో గ్రాండ్ ఇండియా పెవిలియన్ ఘనంగా ప్రారంభమైంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు కేంద్ర మంత్రులు



జయంత్ చౌధరి, చిరాగ్ పాస్వాన్, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, అధికారులతో సహా ఇతర ప్రముఖులు ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. అంతకుముందు సోమవారం ఉదయం రేవంత్‌రెడ్డి సారథ్యంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధుల బృందం తొలుత స్విట్జర్లాండ్‌లోని జ్యూరిక్ విమానాశ్రయానికి చేరుకుని అక్కడి నుంచి దావోస్‌కు పయనమైంది. జ్యూరిక్ విమానాశ్రయంలో దిగిన సీఎం రేవంత్ బృందానికి ప్రవాస తెలంగాణవాసులు ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రికి, మంత్రి శ్రీధర్‌బాబుకు పుష్పగుచ్ఛాలు అందజేశారు. అదే సమయంలో వీరికి ఏపీ సీఎం చంద్రబాబునాయుడు బృందం ఎదురైంది. ఈ సందర్భంగా విమానాశ్రయంలో ఇరురాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు శ్రీధర్‌బాబు, లోకేశ్, కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు తదితరులు కాసేపు ముచ్చటించుకున్నారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని బృందం ప్రతినిధులు జ్యూరిక్ నుంచి దావోస్‌కు రైలులో వెళ్లారు. అంతర్జాతీయ పెట్టుబడుల గమ్యస్థానంగా తెలంగాణను ప్రపంచానికి పరిచయం చేసే పక్కా ప్రణాళికతో దావోస్ పర్యటనపై రాష్ట్ర ప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించారు. అందులో భాగంగానే అక్కడ 21, 22, 23 తేదీల్లో జరిగే సదస్సులో పాల్గొంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం పారిశ్రామికవేత్తలతో సమావేశమవుతారు. భారీ పెట్టుబడుల లక్ష్యంగా దాదాపు 15 ప్రపంచ దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో చర్చలు జరుపుతారు. తెలుగు జాతి అంతర్జాతీయంగా వెలుగొందాలని చంద్రబాబు ఆకాంక్షించారు. 'రెండు రాష్ట్రాలు.. ఒకటే స్ఫూర్తి' అని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలవటం ఆనందంగా ఉందని ఆయన ట్వీట్ చేశారు. జ్యూరిక్ విమానాశ్రయంలో చంద్రబాబును కలవడం సంతోషకరమని, తెలుగు రాష్ట్రాల భవిష్యత్తుపై చర్చించామని రేవంత్‌రెడ్డి చేసిన ట్వీట్‌కి స్పందనగా చంద్రబాబు రీట్వీట్ చేశారు.

**జ్యూరిక్ విమానాశ్రయంలో ఏపీ సీఎం చంద్రబాబునాయుడు, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిలతో మంత్రి శ్రీధర్‌బాబు, ఏపీ మంత్రి లోకేశ్, కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు స్వల్ప సమయమైనా గౌరవప్రదమైన చర్చ**


**చంద్రబాబుతో సమావేశంపై 'ఎక్స్'లో రేవంత్**

"ఈ రోజు జ్యూరిక్ విమానాశ్రయంలోని వెయిటింగ్ లాంజ్‌లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును యాదృచ్ఛికంగా కలిశా. మా సమావేశంలో తెలుగు రాష్ట్రాల భవిష్యత్తుపై చర్చించుకున్నాం. స్వల్ప సమయమే మాట్లాడుకున్నా... చర్చ గౌరవప్రదంగా జరిగింది" అని సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుకుంటున్న ఫొటోను తన పోస్ట్‌కు జత చేశారు.

# లబ్ధిదారు పైసా పెట్టక్కర్లేదు..!

**అమరావతి:** వెనుకబడిన తరగతులు, ఆర్థికంగా బలహీనవర్గాల్లో పేదరికాన్ని రూపుమాపేలా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆయా వర్గాల్లోని పేదలకు స్వయం ఉపాధి రాయితీ రుణా ల మంజూరు ప్రక్రియను మరింత సుల భతరం, వేగవంతం చేసింది. 2024-25 ఏడాదికిగానూ రాయితీ రుణాలు అందించేందుకు బీసీలకు రూ. 896 కోట్లు, ఈడబ్ల్యూఎస్ వర్గాలకు రూ. 384 కోట్లు బడ్జెట్‌లో కేటాయించింది. జిల్లాల వారీగా ఆయా వర్గాల జనాభాను బట్టి ఈ నిధుల వ్యయానికి లక్ష్యాన్ని నిర్దే శించింది. పథకం అమలుకు మార్గదర్శకాలు పంపిన ఉన్నతాధికారులు.. వారం రోజుల్లో అర్హుల నుంచి దరఖాస్తుల స్వీకరణకు సిద్ధంగా ఉండాలని ఆదేశాలిచ్చారు. మొత్తంగా ఈ ఏడాది స్వయం ఉపాధి రాయితీ రుణ పథకం కింద 1.30 లక్షల మంది బీసీలు, 59 వేల మంది ఈడబ్ల్యూఎస్ వర్గాలకు లబ్ధి చేకూరనుంది. గతంలో రాయితీ రుణాల మంజూరు పథకంలో ఎంపికైన వారు 'లబ్ధిదారు వాటా' కింద కొంత మొత్తం పెట్టుబడిగా పెట్టాల్సి వచ్చేది. ఆపై కొంత సొమ్మును ప్రభుత్వం రాయితీపై ఇచ్చేది. మరికొంత బ్యాంకు రుణంగా ఇప్పించేది. తాజా మార్గదర్శకాల్లో లబ్ధిదారు వాటాను తొలగించింది. యూనిట్ వ్యవస్థాపక వ్యయంలో ప్రభుత్వ రాయితీ పోనూ, మిగతా మొత్తాన్ని బ్యాంకు నుంచి రుణంగా అందించనుంది. గత అనుభవాల దృష్ట్యా ఈ దఫా పథకం పక్కాగా అమలయ్యేలా యూనిట్లకు జియోట్యాగింగ్ చేయించనుంది. పూర్తిస్థాయిలో గ్రౌండింగ్ అయ్యిందీ, లేనిదీ పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయిలో తనిఖీ బృందాలను నియమించనుంది.

**దరఖాస్తుల స్వీకరణకు ప్రత్యేక వెబ్‌పోర్టల్...** స్వయం ఉపాధి రాయితీ రుణ పథకాలకు అర్హుల నుంచి దరఖాస్తుల స్వీకరణకు ప్రభుత్వం ఆన్‌లైన్ బెనిఫిషియరీ మానిటరింగ్ అండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఓబీఎంఎంఎస్) అనే వెబ్ పోర్టల్‌ను రూపొందించింది. దీనిద్వారా గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తులు స్వీకరిస్తారు.



ఆన్‌లైన్‌లో సొంతంగానూ దరఖాస్తు చేసుకోవచ్చు. లబ్ధిదారుల ఎంపిక బాధ్యతను ఎంపీడీవో/ మునిసిపల్ కమిషనర్లకు అప్పగించింది. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ఇందుకు సహకరిస్తారు. దరఖాస్తుల పరిశీలనలో ఎవరైనా అనర్హులుగా తేలితే, వారి స్థానంలో మరొకరికి అవకాశం కల్పించేలా నిర్దేశిత లక్ష్యం కంటే అదనంగా అర్హులను ఎంపిక చేయనున్నారు. ఎంపికైన వారు డాక్యుమెంటేషన్ కోసం బ్యాంకర్ల చుట్టూ తిరగకుండా మొత్తం ప్రక్రియ ఎంపీడీవో/ మునిసిపల్ కమిషనర్ కార్యాలయంలోనే పూర్తి చేయనున్నారు.

**రాయితీ సొమ్ము బ్యాంకులకు జమ...** ఎంపికైన లబ్ధిదారుల రాయితీ మొత్తాన్ని ప్రభుత్వం సంబంధిత బ్యాంకులకు జమ చేయనుంది. యూనిట్ ఏర్పాటుకు సంబంధించిన డాక్యుమెంట్లను లబ్ధిదారులు బ్యాంకుకు సమర్పించిన వెంటనే వారు కొనుగోలు చేసిన దుకాణానికి రాయితీ, బ్యాంకు రుణం మొత్తం జమ చేయనున్నారు. యూనిట్లు మంజూరైన తర్వాత నియోజకవర్గ స్థాయిలో మేళాలు నిర్వహించి, అందజేస్తారు. లబ్ధిదారులు సకాలంలో బ్యాంకు రుణ వాయిదాల చెల్లింపును పర్యవేక్షించే బాధ్యతను గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందిలో ఒకరికి అప్పగించనున్నారు.

**అర్హతకు ప్రమాణాలివే..** దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారు

**వయసు:** 21 నుంచి 60 ఏళ్ల మధ్య

**రుణ పథకాలకు వర్తించే యూనిట్లు...** 1. మినీ డెయిరీ యూనిట్స్ 2. గొర్రెలు, మేకల పెంపకం 3. మేదర, కుమ్మరి/ శాలివాహన కుటుంబాలకు ఆర్థిక సాయం 4. వడ్రంగి పనివారికి చేయూత 5. జనరిక్ దుకాణాలు

**శిక్షణ కార్యక్రమాలు..** 1. ఫ్యాషన్ డిజైనింగ్/ టైలరింగ్ 2. ఈవెంట్ మేనేజ్‌మెంట్ 3. ఆతిథ్య రంగం

## భువనేశ్వరి, బ్రాహ్మణి సంపాదిస్తుంటే..
# నేను, లోకేష్ రాజకీయాలు చేస్తున్నాం..

**(మొదటిపేజి తరువాయి)** వారిని ఉద్దేశించి ప్రసంగించారు.

**మనవాళ్లకే అవకాశాలెక్కువ...** 'రాజకీయాల్లోకి వచ్చేందుకు యువతను ఎక్కువగా ప్రోత్సహించా. ఏ దేశమైనా యువత వల్లే అభివృద్ధి చెందుతుంది. యూరప్ లోని 12 దేశాల నుంచి ఈ సమావేశానికి మీరంతా వచ్చారు. గతంలో నేను ఇక్కడి ఎయిర్ పోర్టుకు వస్తే ఎవరూ ఉండేవారు కాదు. ఒకప్పుడు యూరప్‌లో తెలుగువారు ఉండేవారు కాదు. మన వాళ్లు చాలా తెలివైన వాళు‰ ఎక్కడ అవకాశాలు అంటే అక్కడికి వెళ్తారు. ఊహించని అవకాశాలు భారతీయులకు వస్తాయి.. అందులో తెలుగువారు అగ్రస్థానంలో ఉంటారు. యూరప్ మొత్తం వయసు సమస్యతో ఇబ్బంది పడుతోంది. ప్రపంచంలో మన వాళ్లకు ఎక్కువ అవకాశాలు వస్తున్నాయి. ప్రపంచంలో ఎన్నిదేశాలు ఉన్నాయో అన్ని చోట్ల భారతీయులు, తెలుగువారి ఆనవాళ్లు తప్పకుండా ఉంటున్నాయి.' అని సీఎం చంద్రబాబు అన్నారు.

**నా కోసం మీరు చేసిన పోరాటం మర్చిపోలేను...** 'ఇన్ని దేశాల్లో తెలుగువారు ఉంటారని నా జీవితంలో ఊహించలేదు. అవకాశాలు అందిపుచ్చుకుని విదేశాలకు వచ్చారు. నన్ను జైలుకు పంపిన సమమంలో మీరు పోరాడిన తీరు నేను చూశాను‰ ఇన్ని దేశాల్లో తెలుగువారు ఉన్నారా అనిపించింది. 53 రోజుల పాటు నా కోసం మీరు ఉద్యమం చేశారు. రాజకీయాల్లో ఉండటానికి అర్హత లేని వ్యక్తి అధికారంలో ఉంటే ఏమైందో గత ఐదేళ్లు చూశాం. రాష్ట్రాన్ని గట్టెక్కించడానికి టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి పోటీ చేశాయి. ఎన్నికల సమయంలో ప్రపంచంలో ఎక్కడున్నా వచ్చి ఓట్లు వేసి మమ్మల్ని గెలిపించారు. ఇది నా జీవితంలో మర్చిపోలేను. పౌరులను తయారు చేయడంలో గతంలో చాలా మంది నాయకులు బాధ్యత తీసుకున్నారు. సింగపూర్ ఒక మత్స్య గ్రామం‰ అలాంటి దేశాన్ని పబ్లిక్ పాలసీలతో అడ్వాన్స్ దేశంగా పాలకులు మార్చారు. ఏపీ అంటే వ్యవసాయం అని మాత్రమే అనుకున్నారు. 1991లో ఆర్థిక సంస్కరణలు వచ్చాయి. 1993లో ఇంటర్నెట్ రెవల్యూషన్ వచ్చింది. 1995లో నేను ముఖ్యమంత్రి అయ్యాను. ఆ సమయంలో ఎవరూ చేయని సాహసం చేశాను. రెండవ తరంలో సంస్కరణలు ప్రారంభించి ఐటీకి ప్రాధాన్యం ఇచ్చా. ఎవరికీ తెలియని సమయంలో ఐటీ గురించి మాట్లాడాను. పిల్లల్ని చదవిస్తే కోట్లు సంపాదిస్తారని చెప్పాను. హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడం వల్ల తెలంగాణ ప్రజల తలసరి ఆదాయం దేశంలో అందరికంటే ఎక్కువ ఉంది. దీనికి కారణం నాడు నేను వేసిన పునాది.

**ఉద్యోగాలిచ్చే స్థాయికి తెలుగుజాతి ఎదగాలి...** 'మనవాళ్లు ఉద్యోగాలు చేయడం కాదు.. ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని ఎప్పుడూ చెప్పేవాణ్ని. రెండవ తరంలో ఎంట్రప్రెన్యూర్‌కు ఆనాడు పునాది వేశానని గర్వంగా చెప్తున్నా. ఆడపిల్లలను చదివించాలని, వివక్ష చూపించొద్దని చెప్పా. కాలేజీ సీట్లలో, ఉద్యోగాల్లో 33 శాతం ఆడబిడ్డలకు రిజర్వేషన్లు పెట్టాను. ఏ ఐటీ కంపెనీకి వెళ్లినా ఇప్పుడు అమ్మాయిలు ఎక్కువగా కనబడుతున్నారు. ఇప్పుడు అన్ని దేశాల్లో జనాభా సమస్య వచ్చింది. జపాన్ లాంటి దేశం ఇండియా నుంచి మ్యాన్ పవర్ కావాలని మొదటిసారి అడుగుతోంది. సరైన సమయంలో నిర్ణయం తీసుకోకపోతే సంపద సృష్టించినా, టెక్నాలజీ ఉన్నా ఎవరు అనుభవిస్తారు.? 2047 నాటికి భారత్ ఆర్థికంగా ప్రపంచంలో మొదటి, రెండవ స్థానాల్లో ఉంటాం. 2 కోట్ల మంది తెలుగువాళ్లు ప్రపంచ దేశాలకు వెళ్తే దున్నేస్తారు. మీరు ఇక్కడే ఉండండి మరింత విస్తరించండి. అభివృద్ధి చేయాలంటే దగ్గరే ఉండాల్సిన పనిలేదు ఫోన్ ద్వారా కూడా అవుతుంది. తెలుగువారు ప్రపంచమంతా ఉండాలి . కర్మభూమిని పట్టించుకోవాలి జన్మభూమికి అవకాశాలు కల్పించాలి. ఈ రెండింటినీ సమాంతరంగా తీసుకెళ్లాలి.' అని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

**సుస్థిర ప్రభుత్వంతో అభివృద్ధి...** 'నాడు బిల్ గేట్స్‌ను నేను కలవాలంటే కుదరదని చెప్పారు. ఐదు నిమిషాలు సమయం కావాలని వెళ్లాను. కానీ నేను చెప్పింది వింటూ నలభై నిమిషాల సమయం ఇచ్చారు. నేను ఏమి చేయాలని బిల్‌గేట్స్ అడిగారు మైక్రోసాఫ్ట్ హైదరాబాద్‌లో పెట్టాలని కోరాను. మైక్రోసాఫ్ట్ హైదరాబాద్‌కు రావడంతో మన తెలుగు బిడ్డ సత్యానాదెళ్ల సీఈఓ అయ్యారు. ప్రతి ఎన్నికల్లో గెలిస్తే రాష్ట్రాన్ని ఎక్కడికో తీసుకెళ్లొచ్చు. కేంద్రంలో మోదీ 3వ సారి పీఎం అయ్యారు. గుజరాత్‌లో బీజేపీ 5వ సారి గెలిచింది. 2004లో కూడా మనం గెలిచి ఉంటే తెలుగు జాతి ఊహకు కూడా అందనంత స్థాయిలో ఉండేది. కానీ అదృష్టం ఏంటంటే నా తర్వాత వచ్చిన పాలకులు హైటెక్ సిటీ కూల్చలేదు. కానీ ఏపీలో మొన్న వచ్చిన పాలకులతో అమరావతి, పోలవరం అన్నీ పోయాయి. మీ శక్తి పెరిగితే మన తెలుగు సంస్కృతి నిలబడుతుంది. మీరు, మీ పిల్లలు తెలుగులోనూ మాట్లాడాలి. అవకాశాలను వెతికిపట్టి ఏపీని వర్క్ ఫ్రం హోమ్ హబ్ గా చేయాలన్నది నా కోరిక. మహిళలు ఇంటి పనులు చూసుకుంటూనే ఐదారు గంటలు పని చేస్తే డబ్బులు సంపాదించవచ్చు. ఏఐని అందరూ అడాప్ట్ చేసుకోవాలి. విద్యుత్ రంగంలో ఊహించని పరిణామాలు రాబోతున్నాయి. గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా ఏపీ తయారవుతుంది. మీరు ఏపీ అభివృద్ధిలో భాగం కావాలి. నేను ఒక్క ఏపీ అభివృద్ధి గురించి మాత్రమే మాట్లాడటం లేదు‰ తెలుగుజాతి అభ్యున్నతి గురించి మాట్లాడుతున్నా. దేశానికి ఏదో చేయాలన్న సంకల్పంతో మోదీ పని చేస్తున్నారు. వికసిత్ భారత్ 2047తో కేంద్రం ముందుకెళ్తే‰ స్వర్ణాంధ్ర విజన్ 2047తో మనం ముందుకెళ్తున్నాం. మీకున్న నాలెడ్జ్‌తో నాకు సలహాలు ఇస్తే స్వీకరిస్తా. మీరు చూపించే ప్రేమ నా జీవితంలో మర్చిపోలేను. మీ ఆదరణకు నేను ఎంత చేసిన తక్కువే.' అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

## ట్రంప్ అమెరికా అధ్యక్షుడైతే భారత స్టాక్ మార్కెట్‌కు వణుకెందుకు?

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే పొరుగు దేశాలపై వాణిజ్య సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించడంతో ఈరోజు భారత స్టాక్ మార్కెట్ పతనమైంది. సెన్సెక్స్ 1200 పాయింట్లు పడిపోయింది. నిఫ్టీ 23000 పాయింట్ల దగ్గర ముగిసింది. నిఫ్టీ బ్యాంక్ కూడా దాదాపు 800 పాయింట్లు పడిపోయింది. రిలయన్స్ ఇండస్ట్రీస్, జొమాటో షేర్లలో భారీగా అమ్మకాలు జరిగాయి. అమెరికా అధ్యక్షుడు



డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే పొరుగు దేశాలపై వాణిజ్య సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించడంతో ఈరోజు భారత స్టాక్ మార్కెట్ పతనమైంది. సెన్సెక్స్ 1200 పాయింట్లు పడిపోయింది. నిఫ్టీ 23000 పాయింట్ల దగ్గర ముగిసింది. నిఫ్టీ బ్యాంక్ కూడా దాదాపు 800 పాయింట్లు పడిపోయింది. రిలయన్స్ ఇండస్ట్రీస్, జొమాటో షేర్లలో భారీగా అమ్మకాలు జరిగాయి. టారిఫ్ పెంపుపై ట్రంప్ ప్రకటన: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ చార్జీలను పెంచడంతో భారతీయ స్టాక్ మార్కెట్ కూడా భయపడిపోయింది. పాలసీ మార్పులకు సంబంధించిన ఆందోళనల కారణంగా పెట్టుబడిదారులు జాగ్రత్తగా ఉన్నారు. ట్రంప్ పరిపాలన ఫిబ్రవరి 1 నుండి మెక్సికో, కెనడాపై 25% సుంకాలను విధించడాన్ని పరిశీలిస్తోంది. టారిఫ్ పెంపుపై ట్రంప్ ప్రకటన: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ చార్జీలను పెంచడంతో భారతీయ స్టాక్ మార్కెట్ కూడా భయపడిపోయింది. పాలసీ మార్పులకు సంబంధించిన ఆందోళనల కారణంగా పెట్టుబడిదారులు జాగ్రత్తగా ఉన్నారు. ట్రంప్ పరిపాలన ఫిబ్రవరి 1 నుండి మెక్సికో, కెనడాపై 25% సుంకాలను విధించడాన్ని పరిశీలిస్తోంది. జొమాటో, ఇతర దిగ్గజాల పతనం: రిలయన్స్, ఐసిఐసిఐ బ్యాంక్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ వంటి ఇతర మేజర్‌లు డిసెంబరు త్రైమాసికంలో 57% వార్షిక క్షీణతను నివేదించిన తర్వాత సెన్సెక్స్ పతనానికి జొమాటో మాత్రమే 170 పాయింట్లను అందించాయి. అలాగే ఎస్‌బీఐ సంయుక్తంగా మొత్తం సెన్సెక్స్ పతనానికి 311 పాయింట్లు అందించాయి. జొమాటో, ఇతర దిగ్గజాల పతనం: రిలయన్స్, ఐసిఐసిఐ బ్యాంక్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ వంటి ఇతర మేజర్‌లు డిసెంబరు త్రైమాసికంలో 57% వార్షిక క్షీణతను నివేదించిన తర్వాత సెన్సెక్స్ పతనానికి జొమాటో మాత్రమే 170 పాయింట్లను అందించాయి. అలాగే ఎస్‌బీఐ సంయుక్తంగా మొత్తం సెన్సెక్స్ పతనానికి 311 పాయింట్లు అందించాయి. ఆదాయాల్లో క్షీణత: డిసెంబర్ త్రైమాసికంలో కూడా చాలా కంపెనీల ఫలితాలు అంతగా కనిపించ లేదు. మెటల్, హెల్త్ కేర్ వంటి రంగాల్లో మంచి వృద్ధి ఉంది. కానీ మెటల్, రసాయన, వినియోగదారు, బ్యాంకు, ఇతర క్షీణత అవకాశం పెరుగుతోంది. డిక్సన్ టెక్నాలజీస్, అంబర్ ఎంటర్‌ప్రైజెస్‌తో కూడిన నిఫ్టీ కన్స్యూమర్ డ్యూరబుల్స్ ఇండెక్స్ 3.2% పడిపోయింది. మూడవ త్రైమాసిక ఫలితాల తర్వాత డిక్సన్ టెక్నాలజీస్ షేర్లు 13% కంటే ఎక్కువ పడిపోయాయి. జెఫరీస్ దీనికి 'అండర్ పెర్ఫార్మ్' రేటింగ్ ఇచ్చింది. ఆదాయాల్లో క్షీణత: డిసెంబర్ త్రైమాసికంలో కూడా చాలా కంపెనీల ఫలితాలు అంతగా కనిపించ లేదు. మెటల్, హెల్త్ కేర్ వంటి రంగాల్లో మంచి వృద్ధి ఉంది. కానీ మెటల్, రసాయన, వినియోగదారు, బ్యాంకు, ఇతర క్షీణత అవకాశం పెరుగుతోంది. డిక్సన్ టెక్నాలజీస్, అంబర్ ఎంటర్‌ప్రైజెస్‌తో కూడిన నిఫ్టీ కన్స్యూమర్ డ్యూరబుల్స్ ఇండెక్స్ 3.2% పడిపోయింది. మూడవ త్రైమాసిక ఫలితాల తర్వాత డిక్సన్ టెక్నాలజీస్ షేర్లు 13% కంటే ఎక్కువ పడిపోయాయి. జెఫరీస్ దీనికి 'అండర్ పెర్ఫార్మ్' రేటింగ్ ఇచ్చింది. అమ్మకాలు: విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల (ఎఫ్ఐఐ) నిరంతర విక్రయాల కారణంగా మార్కెట్‌పై ఒత్తిడి నెలకొంది. జనవరి 20, 2025 నాటికి, FII%లు రూ. 48,023 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. వారి విక్రయాల జోరు తగ్గుముఖం పట్టే సూచనలు కనిపించడం లేదు. అమ్మకాలు: విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల (ఎఫ్ఐఐ) నిరంతర విక్రయాల కారణంగా మార్కెట్‌పై ఒత్తిడి నెలకొంది. జనవరి 20, 2025 నాటికి, FIIలు రూ. 48,023 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. వారి విక్రయాల జోరు తగ్గుముఖం పట్టే సూచనలు కనిపించడం లేదు.

వైఎస్ఆర్ సీపీ మండల పార్టీ అధ్యక్షులు కనకపూడి భాస్కరరావుపై జరిగిన

# దాడిని ఖండించిన తన్నీరు నాగేశ్వరరావు

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 21 సూర్య న్యూస్** పెనుగంచిప్రోలు మండలం రెండు రోజుల క్రితం అనిగండ్లపాడు గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు కనకపుడి భాస్కరరావు ని



కొంతమంది వ్యక్తులు దాడికి ప్రయత్నించి దుర్భాషలాడిన విషయం తెలుసుకొని మంగళవారం వారి నివాసానికి వెళ్లి వారిని కలిసి వివరాలు తెలుసుకొని దాడిని ఖండించిన నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు ,అదే గ్రామానికి చెందిన మాజీ సొసైటీ అధ్యక్షులు పిడికిలి కోటేశ్వరరావు ని మరియు కందిమల్ల ప్రసాద్ మాజీ సొసైటి అధ్యక్షులు పిడికిటి కోటేశ్వరరావు ఇటీవలే కాలంలో అనారోగ్యంతో చికిత్స పొంది ఇంటికి వచ్చారని తెలుసుకుని వారి స్వగృహమునకు వెళ్ళి వారిని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి వేల్పుల రవి కూమార్, రాష్ట్ర ఎంపీపీల సంఘ అధ్యక్షులు మార్కపుడి గాంధీ, పట్టణ పార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్, దేవస్థాన చైర్మన్ డైరెక్టర్ పాలాది వెంకటరమణ, మండలం కో ఆప్షన్ నెంబర్ షేక్ జానియా, ఎస్సీ సెల్ నాయకులు కన్నమాల శామ్యూల్, ఉన్నం శ్రీనివాసరావు, వేగినాటి నరసింహారావు, దోసపాటి ప్రసాదు, కొత్తపల్లి పెంటయ్య, కిలార్ రవి, కొత్తపల్లి నరసింహారావు, బెజవాడ శీను, కంభపాటి బుజ్జి, మాగం పూర్ణయ్య, ఉండేమొదల సైదేశ్వర రావు, కోటా రవి, యానాది సురేష్, దోసపాటి ప్రవీణ్, కొమ్ముకూరి ఆదం, గ్రామ సోషల్ మీడియా కన్వీనర్ దాసరి మోహన్, దోసపాటి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు

**దుత్తలూరు జనవరి 21 సూర్య న్యూస్ :** వాహనం నడిపేటప్పుడు ఎంతో మంది సరైన అవగాహన లేక మరియు మితిమీరిన వేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం,





చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వడం ఇలాంటి మరెన్నో అవగాహన లోపాలతో రోడ్డు ప్రమాదాలకు గురై ఎన్నో కుటుంబాలు రోడ్డున పడి అలాగే మంచానికి పరిమితం అయ్యి వారి కుటుంబ జీవనశైలి భారమై ఏమి చేయాలో అర్థం కాక ఎటుతోచని స్థితిలో ఉన్న కుటుంబాలు మరెన్నో ఉన్నాయి. అయితే పోలీసులు ఎన్ని సార్లు వాహనాలు తనిఖీలు చేసి హెల్మెట్ ధరించండని , మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, అధిక వేగంతో వెళ్ళొద్దని హెచ్చరిక చేసినా వారి ప్రాణాలు మీదకు తెచ్చుకుంటున్నారు. ఈ సందర్భంగా దుత్తలూరు మండల ఎస్సై పి ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం మోడల్ స్కూల్ విద్యార్థుల సహకారంతో పెద్ద ఎత్తున వాక్ దాన్ మరియు మానవ హారం నిర్వహించి వేగం కన్నా ప్రాణం మిన్న హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి అంటూ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహించడం జరిగింది. అనంతరం ఎస్సై పి ఆదిలక్ష్మి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం, డ్రంక్ అండ్ డ్రైవ్ నివారించడం వలన మన ప్రాణాలు కాపాడుకోవచ్చని, తదుపరి కలిగే ప్రయోజనాలను గురించి వివరించారు.

రాష్ట్ర మాల మహానాడు జాతీయ అధ్యక్షులు

# రామాజీ ఇమ్మానియేల్ అరెస్ట్




**జమ్మలమడుగు జనవరి 21సూర్య న్యూస్** రాష్ట్ర మాల మహానాడు ఆధ్వర్యంలో రాష్ట్ర మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు రామోజీ ఇమ్మానుయేలు మంగళ వారం స్థానిక పోలీసులు అరెస్టు చేశారు. ఆనాటి నుండి ఈనాటి వరకు దళితులు బడుగు బలహీన వర్గాలైన కుల విపక్షతకు ఎదుర్కొంటున్నారని రాష్ట్ర మాల మహానాడు జాతీయ అధ్యక్షులు రామోజీ ఇమ్మానుయేల్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారుల తీరుపై విజయవాడలో డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేసేందుకు , అనంతరం ప్రెస్ మీట్ లో పాల్గొని దళితులు జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలకు తెలపాలని విజయవాడకు వెళుతున్న తరుణంలో రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు, నాయకులను అక్రమ అరెస్టులు చేస్తున్నారని తెలిపారు.

# కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం

నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలి కార్మిక చట్టాల అమలు చేయాలి

**దేవరపల్లి జనవరి21 సూర్య న్యూస్** దేవరపల్లిలో మంగళవారం నాడు కడియాలమ్మ గుడి వద్ద ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి సిహెచ్ రమేష్ అధ్యక్షతన కార్మిక సంఘాల రౌండ్



టేబుల్ సమావేశం జరిగింది ఈ సమా వేశంలో నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గం తమ రక్తం చిందించి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లు గా చేయడం వలన కార్మికులు శ్రమ దోపిడికి గురవుతున్నారు పెట్టుబడిదారులకు కార్పొరేట్ సంస్థలకు దేశాన్ని దేశ సంపదను దోచిపెడుతూ దానిలో భాగంగా కార్మికుల శ్రమను కూడా దోపిడీకి గురయ్యే విధంగా హక్కులు హననం చేస్తూ లేబర్ కోడ్ లు తీసుకువచ్చిందని ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచిందని అదేవిధంగా15వేల రూపాయల వేతనం తీసుకునేవారు కార్మికుల పరిధిలోకి రారని కనీస వేతన చట్టాన్ని నిర్వీర్యం చేశారని పిఎఫ్ ఈఎస్ఐ లాంటి సౌకర్యాలు అందకుండా చేశారని 30 మంది లోపు కార్మికులు పనిచేస్తే వాళ్లు కార్మిక చట్ట పరిధిలోకి రారని యజమానుల దయా దాక్షిన్యాలపై ఆధారపడే విధంగా చట్టాలు రూపొందించారని 1919 ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ (ఐ. ఎల్. ఓ )నిబంధనలకు వ్యతిరేకంగా పార్లమెంటరీ వ్యవహారాల స్టాండింగ్ కమిటీ అభిప్రాయాలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించి కార్మిక చట్టాలు రద్దుచేసి లేబర్ కోడ్లను తీసుకురావడాన్ని సమావేశం తీవ్రంగా ఖండించింది లేబర్ కోడ్లను రద్దుచేసి యధావిధిగా కార్మిక చట్టాలు అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని సమావేశం డిమాండ్ చేసింది లేనిపక్షంలో కార్మిక వర్గం ఐక్య పోరాటాలకు సిద్ధమవుతుందని సమావేశం తీర్మానించింది.ఈ సమావేశంలో సిఐటియు నాయకులు కే రత్నాజీ ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షుడు పి నాగేశ్వరావు, ఏ ఐ టి యు సి నాయకులు ఆచంట సత్యనారాయణ, ప్రగతిశీల కార్మిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు మస్తాన్, జిల్లా కమిటీ సభ్యులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

జి కే ఎల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు...

# ఆల్ ఇన్ వన్ పుస్తకాలు పంపిణి

**మహబూబాబాద్ జనవరి 21 సూర్య న్యూస్:** బయ్యారం మండలంలోని బయ్యారం (బాలికల) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు గుగులోతు కౌసల్య లక్ష్మణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్ఫూర్తి ఎడ్యుకేషనల్ %ఌ%రూరల్ డెవలప్మెంట్ సొసైటీ చొరవతో "ఆల్ ఇన్ వన్" పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూక్యా లక్ష్మణ్ నాయక్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ నెల్లికుదురు మండలం రత్తిరాం తండా నివాసి అయిన గుగులోత్ జగన్ తన తల్లిదండ్రులు గుగులోత్ కౌసల్య లక్ష్మణ్ పేర్ల మీద జి కె ఎల్ ఫౌండేషన్ స్థాపించి అమెరికాలో ఉండి ఇక్కడ విద్యార్థుల కోసం ఆలోచించి సహకారం అందించడం చాలా గొప్ప విషయమని అభినందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి పి. దేవేంద్రాచారీ హాజరై విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ దాతలు ఇచ్చిన స్టడీ మెటీరియల్ ను ఉపయోగించుకొని పరీక్షలకు బాగా సన్నద్ధం అయ్యి 100 శాతం ఫలితాలు సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకోవాలని సూచించారు. పరీక్షలకు రెండు నెలలు




సమయం మాత్రమే ఉన్నందున ప్రణాళిక బద్ధంగా ఇష్టంగా చదవాలని కోరారు ఈ కార్యక్రమ%శీ%లో స్ఫూర్తి ఎడ్యుకేషనల్%ఌ%రూరల్ డెవలప్ మెంట్ అధ్యక్షులు రామసహాయం శ్రీధర్ రెడ్డి లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సహకారం అందించాలనే సంకల్పంతో ఈ ఫౌండేషన్ లు స్థాపించడం జరిగిందని ఈ సహకారాన్ని వినియోగించుకొని మంచి ఫలితాలు సాధించి భౌవిష్యత్ లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు రాబోయే రోజుల్లో మా రెండు సొసైటీల కలిసి ఎక్కువ మంది విద్యార్థులకు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో జి కె ఎల్ ఎఫ్ ప్రతినిధులు భూక్య సంధ్య,చెదుపాక యాకయ్య,స్ఫూర్తి ఎడ్యుకేషన్ సభ్యులు ఉపేందర్ రెడ్డి.వెంకట్ రెడ్డి.పాఠశాల ఉపాధ్యాయులు, గాయత్రి.వనజ.విజయలక్ష్మి, పల్లవి,సరిత, నాగలక్ష్మి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన

# ఎమ్మెల్యే కోరం కనకయ్య

**మహబూబాబాద్ జనవరి 21 సూర్య న్యూస్:** ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాలతో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, భూక్యా ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో



రెండు లక్షల 49 వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం మంగళవారం మండ లంలో జరిగింది.ఈ కార్యక్ర మంలో చెక్కులు అందుకున్న వారు బయ్యారం మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన తొట్టి సోమలక్ష్మి,కొత్తపేట గ్రామ పంచాయతీ ఎన్టీఆర్ కాలనీ చెందిన పెండ్యాల సామ్రాజ్యం 60 వేల రూపాయలు ,బీసీ కాలనీ చెందిన ముత్త శెట్టి తిరుపతయ్య 60 వేల రూపాయలు, రామలయం సెంటర్ చందిన భారతమ్మ 50 వేల రూపాయలు, అల్లిగూడెం గ్రామానికి చెందిన పాయం సమ్మక్క 22 వేల రూపాయలు,కుటుంబ నరసింహారావు 26,వేల 500 వందలు, మాడే సీతారాములు 23,వేలు రూపాయలు, డి.ధర్మ కొత్త తండా 18 వేల రూపాయలు చెక్కులు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ మెరుపుల శీను,వెంకటపతి బొమ్మకంటి రాంబాబు,బోడ సాయిక్రిష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## 22 న పగిడిరాయి కు మాజీ ఎమ్మెల్యే శ్రీ దేవమ్మ రాక


**తుగ్గలి జనవరి 21 సూర్య న్యూస్** మండలం పరిధిలోని పగిడిరాయి గ్రామానికి 22వ తేదీ బుధవారం మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ వస్తున్నట్లు వైఎస్ఆర్సిపి నాయకులు తెలిపారు. పగిడిరాయి గ్రామం లో జరుగుతున్న గ్రామ దేవత దేవర ఉత్సవాలకు మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ వస్తున్నట్లు తెలిపారు.



మండల తహసీల్దార్ పై ప్రజా సమస్యల పరిష్కార వేదికలో

## జిల్లా కలెక్టర్ కి వినతి పత్రము ఇచ్చిన సమాచార హక్కు సంఘం

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 21 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు తహసీల్దార్ పై ప్రజా సమస్యల పరిష్కార వేదికలో, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కి. వినతి పత్రం అందజేసిన, సమాచార హక్కు సంఘం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కనకపుడి వెంకటేశ్వం రావు, ఈ సందర్భంగా మాట్లాడు తూ మండలంలోని రైతులు పట్టాదారు పాస్ పుస్తకాలకు అర్జీలు పెట్టుకుంటే నెలల తరబడి ఎమ్మార్వో లాగిన్ లో నిక్షిప్తమై



ఉంటున్నాయి. అదేమనే రైతులు అడిగగా ఒక ప్రైవేటు వ్యక్తిని పెట్టుకుని డబ్బులు వసూలు చేస్తున్నారని రైతులు ఆవేదన చెందుతున్నారు.మరియు ఈ బీసీ సర్టిఫికెట్స్ నెల తరబడి పెండింగ్ లో ఉన్నాయి రైతులను, సర్టిఫికెట్ల కోసం. పట్టాదారు పాస్ పుస్తకాల కోసం వచ్చి వెళ్తే వారికి, పంతులు లేని సమాధానం చెబుతూ, రోజులు తరబడి, ఆఫీసుల చుట్టూ తిప్పుకుంటున్నారని , డబ్బులు చెల్లిన చెల్లించినది, ఫైలు కదలదంటున్నారు. అదేమని అడగ్గా వీటికి కారణాలు ఎమ్మార్వో నియమించుకున్నటువంటి ప్రైవేటు ఉద్యోగికి పైకము చెల్లించితే చాలు పట్టాదారు పాస్ పుస్తకాలైన ఈ బీసీ సర్టిఫికెట్ అయినా పంపిస్తారు రైతు సమస్యలను పరిశీలించి తాసిల్దార్ పై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

మిరపలో తెగులు నివారణకు

# శాస్త్రవేత్తల సూచనలు

**జగ్గయ్యపేట జనవరి21 సూర్య న్యూస్** గరికపాడు డాక్టర్. కే. ఎల్. రావు కృషి విజ్ఞాన కేంద్రం, వ్యవసాయ పరిశోధన స్థానం, మరియు ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రామచంద్రుని పేటలో శాస్త్రవేత్తలు మిర్చి తోటలను పరిశీలించారు.ఈ సందర్శనలో



వ్యవసాయ పరిశోధనా స్థానం,గరికపాడు శాస్త్రవేత్త డాక్టర్ బి వెంకటేశ్వర్లు,కెవికె శాస్త్రవేత్తలు డాక్టర్ ఎన్ రాజశేఖర్ (సస్యరక్షణ విభాగం), డాక్టర్ పి ఎన్ శివప్రసాద్ (సేద్య విభాగము), డాక్టర్ ఐ వెంకట్ రెడ్డి (విస్తరణ విభాగం),జగ్గయ్యపేట ఉద్యాన అధికారి టి వర్ధిని పాల్గొన్నారు. ఈ సందర్శనలో మిరప పంటలోని వడలు తెగులు ఉధృతిని గమనించారు.వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ బి వెంకటేశ్వర్లు ఈ తెగులు ప్రత్యేకంగా పూత సమయంలో గమనించడం జరుగుతుందని తెలిపారు. విత్తన శుద్ధి మరియు నేలలో సవరణ మాత్రమే ఈ తెగులను నియంత్రణకు అవకాశం ఉంది.తెగులు రాక ముందే రైతు సోదరులు ,శాస్త్రవేత్తలు మరియు అధికారులు సూచన మేరకే మిర్చి సాగులో తగు మెలకువలను పాటించాలని అన్నారు. ఒకసారి తెగులు గమనించిన తర్వాత సమర్ధవంతంగా నివారించే రసాయన మందులు లేవని అన్నారు.నీటి తడులు ఎక్కువగా ఇవ్వటం వల్ల దీని వ్యాప్తి అధికంగా ఉంటుంది అని తెలిపారు.ఈ తెగులు నివారణకు నీటి తడులు అవసరమైన మేరకు ఇచ్చుకోవాలి, పంట మార్పిడి తప్పనిసరిగా చేసుకోవాలని, వేసవి లో లోతుగా దుక్కులు చేసుకోవాలని తెలిపారు. జీవ శిలీంద్ర నాసిని అయినటువంటి ట్రైకోడెర్మా విరిడి రెండు కేజీల చొప్పున 100 కేజీల పశువుల పేడలో కలిపి ఆఖరి దుక్కుల్లో వేసుకోవాలని తెలిపారు.బ్లూ కాపర్ మందును లీటరు నీటికి 3 గ్రాముల చొప్పున కలుపుకొని వేరు మండలం తడిచే విధంగా పోయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామీణ వ్యవసాయ అధికారి బి అపర్ణ మరియు రైతులు పాల్గొన్నారు.

సిద్దేశ్వర జాతర కోసం ముమ్మరంగా

# పారిశుద్ధ్య పనులు

**హొళగుంద జనవరి 21 సూర్య న్యూస్** హొళగుంద గ్రామ ప్రజలకు మరియు కొలిచిన వారికి కొంగుబంగారంగా నిలిచిన శ్రీ సిద్దేశ్వర స్వామి రథోత్సవ వేడుకలు రానున్న ఫిబ్రవరి నెలలో జరుగుతున్న నేపథ్యంలో గ్రామపంచాయ తీ సర్పంచ్ చలవాది రంగమ్మ మరియు ఆమె తనయుడు చలువాది పంపా పతి, పంచాయతీ సెక్రటరీ రాజశేఖర్ గౌడ్ లు శ్రీ సిద్దేశ్వర ఆలయ వంశపా రంపర్య ధర్మకర్త రాజా



పంపన్న గౌడ్, మరియు శివన్న గౌడ్, రాజా సిద్దార్థ గౌడ్ లు, పంచాయతీ పారిశుధ్య కార్మికులతో కలిసి సిద్దేశ్వర స్వామి దేవాలయం మరియు తేరుబజార్లో, జెసిబి తో జంగల్ కటింగ్ మరియు గుంతలను పూడ్చారు. అనంతరం దేవాలయ పరిసర ప్రాంతంలోనూ తేరుబజార్లోను ఉన్న కాలనీవాసులు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, స్వతహాగా పారిశుద్ధ్య పనులను చేపట్టాలన్నారు. అంతేకాకుండా రథోత్సవ వేడుకలు పూర్తయ్యే వరకు ఈ బీసీ కాలనీవాసులు ఏ ఒక్కరూ కూడా తేరుబజార్లోనూ మరియు ఆలయ ప్రాంగణం వద్ద చెత్తాచెదారాన్ని పాడేయరాదని సూచించారు. చెత్త చదరాన్ని తమ ఇంటి వద్ద కు వచ్చే చెత్త బండ్లలో మాత్రమే చెత్తను పారవేయాలని కాలనీవాసులకు సూచించారు.

# అంగన్వాడీ సహాయకుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం

ఐసీడీఎస్ సీడీపీఓ బి.శ్రీనివాసరావు

**పార్వతీపురం జనవరి 21 సూర్య న్యూస్ :** జిల్లాలో గల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో గల పార్వతీపురం మండలం, చుక్కవానివలస అంగన్వాడీ కేంద్రంలోని సహాయకురాలు పోస్టు నియామకానికి దరఖాస్తులను కోరుతున్నట్లు శిశు సంక్షేమ పథక సంచాలకులు బి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.ఐసిడిఎస్ ప్రాజెక్టు, పార్వతీపురం ఒక యూనిట్ గా పరిగణించి, షెడ్యూల్ ట్రైబల్ హేబిటేషన్ గ్రామాలను అనుసరించి పోస్టు భర్తీ అవుతున్నట్లు తెలిపారు. స్థానిక స్థిర నివాసం ఉండి, షెడ్యూల్ ట్రైబల్ కులానికి చెంది10వ తరగతి ఉత్తీర్ణత పొంది 2024 జూలై 1వ తేదీ నాటికి 21-35 మధ్య వయసు గల వివాహిత మహిళా అభ్యర్థినులు ఈ పోస్టుకు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. 10వ తరగతి పాసైన అభ్యర్థులు లేనియెడల అంతకంటే తక్కువ విద్యార్హత కలిగిన



వారిని పరిగణలోకి తీసుకోబడునని, నిర్దేశించిన పారామీటర్స్ ఆధారంగా భర్తీ ఉంటుందని అన్నారు. కావున ఆసక్తి గలవారు తమ దరఖాస్తులను ఈ నెల 20 నుంచి 27వ తేదీ సాయంత్రం 5.00గం.ల లోగా ఐసిడిఎస్ ప్రాజెక్టు, పార్వతీపురం వారి కార్యాలయములో అందజేయాలని కోరారు. ఇంటర్వ్యూ తేదీ మరియు స్థలం తదుపరి తెలియజేస్తామని, ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు నియామకం జరుగుతుందని, అన్నారు. నిబంధనల ప్రకారం వచ్చిన దరఖాస్తులను ఇంటర్వ్యూ నకు పిలవడం జరుగుతుందని పేర్కొన్నారు. పోస్టు భర్తీ చేయుట,నిలుపుదల లేదా రద్దుచేయుటకు నియామక కమిటీ చైర్మన్ వారికి పూర్తి అధికారం ఉందని ఆయన ఆ ప్రకటనలో వివరించారు.

సూర్య

బుధవారం 22 జనవరి, 2025

# టిడిపి ఆలూరు ఇన్చార్జి గా వీరభద్ర గౌడే

మండల సీనియర్ నేతలు బడిగింజల రంగన్న

**దేవనకొండ జనవరి 21 సూర్య న్యూస్:** టిడిపి ఆలూరు ఇన్చార్జిగా వీరభద్ర గౌడే అని టిడిపి మండల సీనియర్ నేతలు బడిగింజల రంగన్న, ఆకుల వీరేష్, సుభాన్



అన్నారు.స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి వీర భద్ర గౌడే ఇందులో ఎటువంటి అనుమానాలకు తావు లేదు అని ఎవరో కొందరు గిట్టని వాళ్ళు ఇంచార్జి ఆయన కాదు అధికార ప్రకటన రాలేదు అని అంటున్నారే మరి స్వర్గీయ నందమూరి తారక రామారావు పార్టీ స్థాపించినప్పటి నుంచి ఇప్పటి వరకు ఓడినవారే ఇంచార్జి గా బాధ్యతలు తీసుకోని కొనసాగుతూ నే వస్తున్నారు. అని పేర్కొన్నారు. ఇంచార్జి కాదు అని అనుకుంటూ ప్రచారం చేస్తున్నవారు. గతంలో 2014 ఎలక్షన్స్ లో ఇంచార్జి వీరభద్ర గౌడ్ కింద ఉన్నవారే ఆయన సారద్యం క్రిందే పని చేసిన వారే 2019. ఎలక్షన్స్ లో కోట్ల సుజాతమ్మ ఓడినా ఇంచార్జి గా కొనసాగారు. అని అప్పుడు కూడా కార్యకర్తలు వారి సారద్యం లో పనిచేశారు. 2024లో కూడా వీరభద్ర గౌడ్ కి నియోజకవర్గ టిడిపి అభ్యర్థిగా టికెట్ కేటాయించారు. కానీ నియోజవర్గంలోని గ్రూపు తగాదాల వల్ల స్వల్ప మెజార్టీతో ఓటమి చెందారు. అప్పటినుంచి కొంతమంది ఇన్చార్జి నువ్వా నేనా అంటూ నియోజవర్గంలోనే టిడిపి క్యాడర్ ను మభ్య పెట్టారు. అని అప్పటినుండి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఎవరైతే ఓటమి చెందారు. వారే ఇన్చార్జిగా కొనసాగుతారని అందరికీ తెలిసిందే కానీ కొంతమంది నాయకులు స్వార్థం కోసం కష్టపడిన కార్యకర్తలను అయోమయంలో మభ్యపెట్టి పనిచేయడం సరైనది కాదని, మండలంలోని పార్టీ కార్యాలయాలలో ప్రచారం చేయడం మంచిది కాదని వారు అన్నారు. కలిసి ఉంటే టిడిపి క్యాడర్ బలపడుతుందని అంతేకానీ కార్యకర్తల మధ్యన చిచ్చులు పెట్టి ప్రభుత్వ అధికారులను ఇబ్బందులకు గురి చేస్తూ వాళ్ళ రాజకీయ సౌలభ్యం కోసం పని చేసిన నాయకులు కార్యకర్తలకు నష్టపోవడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలమకూరు సర్పంచ్ భాస్కర్, వెంకటస్వామి గౌడ్, నీలకంఠ గౌడ్, మస్తాన్, రాజా సాహెబ్, ఐ టీడీపీ రామంజి, బూతు ఇంచార్జ్ ఎర్రగోటి బాలు, టీవీ రామంజి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ అధ్యక్షులుని ఘనంగా... సన్మానించిన నేతాజీ వాకర్స్ టీమ్


**మణుగూరు జనవరి 21 సూర్య న్యూస్:** నూతనంగా ఎన్నికైన మణుగూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్, అందరికి సుపరిచితుడు, స్నేహశీలి, మృదు స్వభావితుడైన



పిండిగ వెంకట్ ను నేతాజీ వాకర్స్ టీమ్ (మణుగూరు ఏరియా స్టోర్ గ్రౌండ్) నేతాజీ సుభాష్ చంద్రబోస్ గ్రౌండ్లో మంగళవారం ఉదయం ఘనంగా సన్మానించారు. ముందుగా నేతాజీ వాకర్స్ టీమ్ తో ముద్రించిన మెమోంటో, పూల బుక్కె అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పిండిగ వెంకట్ మాట్లాడుతూ... నేతాజీ గ్రౌండ్ ను అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు వివిధ సమస్యలు స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధించిన అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు నా వంతు కృషి చేస్తానని తెలిపారు. అందుకు నేతాజీ వాకర్స్ టీమ్ వారు ఆయనను అభినందించి నూతనంగా ఏర్పడిన మణుగూరు ప్రెస్ క్లబ్ కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్. విజయ్ భాస్కరరెడ్డి, సామా శ్రీనివాసరెడ్డి, తాళ్లపల్లి యాదగిరి గౌడ్, రావులపల్లి రామమూర్తి, వడ్డాణం రమేష్, జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, దొబ్బల శేషగిరిరావు, శ్యామల రామిరెడ్డి, కటకం సతీష్, శంకర్ రెడ్డి, దేశబోయిన తిరుపతిరావు, ప్రసాద్, కనుకు రమేష్, భద్రు, బాంబే వెంకటేశ్వరరావు, గోల్డ్ షాప్ శంకర్, కురిమెల్ల శ్రీనివాసరావు, వాగబోయిన నాగేశ్వరరావు, కొండి శ్యామ్ కుమార్, రామిరెడ్డి, వినీల్, వంగా సంతోష్, ఆర్ సుమన్, ఏ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# వలసలు-ఉపాధి పై 23న ఆదోనిలో సదస్సు

**దేవనకొండ జనవరి 21 సూర్య న్యూస్:** పశ్చిమ ప్రాంతంలో బతుకుతెరువుకై నిత్యం వలసలు జరుగుతున్న వలసల నివారణ కై నిర్దిష్టమైన చర్యలు చేపట్టడం లేదని ఇది



పూర్తిగా ప్రభుత్వము మరియు అధికారులు వైఫల్యం ఈ నేపథ్యంలోనే వలసలు ఉపాధి అనే అంశంపై ఈ నెల 23వ తేదీన ఆదోని లో సదస్సు నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీర శేఖర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో వలసలు-నివారణ ఉపాధి కి సంబంధించి సదస్సు కరపత్రాలను వ్యవసాయ కార్మిక సంఘం మరియు ప్రజా సంఘాల కార్యకర్తలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఈ సదస్సు కు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి వెంకటేశ్వర్లు జిల్లా నీటి యాజమాన్య సంస్థ పీడీ మరియు సిబ్బంది అధికారులు హాజరవుతారని , జిల్లా పశ్చిమ ప్రాంతంలో వలసలు నిత్య కృతమయ్యాయని కేవలం వ్యవసాయ సీజన్ నాలుగు నెలలు మాత్రమే వ్యవసాయ పనులు ఉంటాయని తదనంతరం సుదూర ప్రాంతాలకు పొట్ట చేత పట్టుకొని గ్రామాలకు గ్రామాలు ఖాళీచేసి వలసలు వెళ్లే పరిస్థితి గ్రామీణ ప్రాంతాల్లో నెలకొందని ప్రభుత్వం నిర్దిష్టంగా వలసల నివారణకు చర్యలు చేపట్టడంలో విఫలమైందని పేర్కొన్నారు వలసలు వెళ్లిన చోట అనేక ప్రమాదాల గురై మరణిస్తున్నారని అదేవిధంగా తీవ్రమైన అసౌకర్యాల మధ్య గుడారాలు వేసుకుని జీవనం సాగిస్తున్నారని వలస వెళ్లిన కుటుంబాల పిల్లల భవిష్యత్తు చదువుకు దూరమై దయనీయంగా ఉంటుందని సీజనల్ హాస్టల్ ఏర్పాటు విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధి లేదని విమర్శించారు వలసల నివారణ కై ప్రభుత్వం నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలని మరియు ఉపాధి పని దినాలు పూర్తయిన వారికి అదనంగా మరో వంద రోజుల పని సరైన వేతనం పని ప్రదేశంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు కావున వలసలపై జరుగు సదస్సు ను మండల ప్రజానీకం జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యూసుఫ్ భాష, అశోక్ నాగేష్ ,నాగన్న, బండ్లయ్య, నరసయ్య రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు చొరవతో విశాఖ ఉక్కుకు ఊపిరి

## 11,440 కోట్ల రూపాయల కేంద్ర సాయంతో విశాఖ ఉక్కు కర్మాగారానికి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి

### జగన్ సర్కార్ హయాంలో విశాఖ ఉక్కుపై నీలి నీడలు....నేటికీ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కే: ఎమ్మెల్యే సత్యానందరావు

**కొత్తపేట జనవరి 21సూర్య న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి చొరవతో విశాఖ ఉక్కు ఊపిరి పోసుకుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేట మండలం వాడపాలెం కార్యాలయం వద్ద జరిగిన పాత్రికేయ సమావేశంలో సత్యానందరావు మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారంపై చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించి కేంద్ర ప్రభుత్వం సంప్రదింపులు జరిపి ప్రధాన మంత్రి మోదీని ఒప్పించి 11,440 కోట్ల రూపాయలు సాయాన్ని అందించారని తెలిపారు. దీంతో యావత్తు ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరూ హర్షాతిరేకాలు వ్యక్తం చేసారని చెప్పారు. గత జగన్ ప్రభుత్వం విశాఖ ఉక్కుపై నీలి నీడలు కమ్మిందని తద్వారా కర్మాగాన్ని నాశనం చేసి భూములను దోచుకునేందుకు కుట్ర చేశారని విమర్శించారు. ఈ విషయంలో తెలుగుదేశం పార్టీ అధినాయకత్వం జోక్యంతో ఉత్తరాంధ్రా నాయకులు పోరాటం చేశారని అలాగే చంద్రబాబు అధికారంలోకి రాగానే విశాఖ ఉక్కు కర్మాగార్ని కాపాడుకుంటామని ప్రకటించడంతో గత ప్రభుత్వం వెనక్కి



తగ్గిందని చెప్పారు. ఏటా 7.3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యం ఉన్న ఉక్కు కర్మాగారాన్ని వైసీపీ తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం విశాఖ ఉక్కు కర్మాగారాన్ని నాశనం చేసిందన్నారు. 1994 లో నష్టాల పేరుతో బి ఐ ఎఫ్ ఆర్ ప్రమాదం ఏర్పడితే కర్మాగారాన్ని అమ్మేయాలని చూస్తే చంద్రబాబునాయుడు, యర్రంనాయుడు పోరాటంతో అప్పటి ప్రభుత్వం వెనక్కి తగ్గిందని గుర్తుచేశారు. అనంతరం 1998 లో తెలుగుదేశం పార్టీ ఎంపీలు అప్పటి ప్రధాని వాజపేయ్ కోరడంతో నష్టాల నుండి బయటకు తీసొచ్చారని అన్నారు. ఉక్కు కర్మాగారానికి రికార్డు స్థాయిలో లాభాలు వచ్చేలా తెలుగుదేశం ప్రభుత్వం కృషి చేసిందని 2002 లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని గుర్తు చేశారు. విశాఖ ఉక్కును కాపాడింది ఆనాడు చంద్రబాబునాయుడు అని నేడు మరలా నాడు కూడా మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషితో లాభాల బాటలో నడిపిస్తారని చెప్పారు. ఆనాటి ఉద్యమమే కాదని నేటికీ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కే అని ఎమ్మెల్యే సత్యానందరావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిద్ధంశెట్టి సత్యనారాయణ, గుబ్బల వెంకటరమణ, కముజు శ్రీను, చిలకలపూడి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# పాడి రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

పశు పోషకాల పోస్టర్లను ఆవిష్కరించిన నాయకులు

**మహానంది జనవరి 21సూర్య న్యూస్:** పాడి రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని టీడీపీ నేతలు మహేశ్వర్ రెడ్డి, శశికళ కొండారెడ్డి, రవి స్వామి, నాగేశ్వరరావు



పేర్కొన్నారు. మంగళవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని పశు వైద్య కేంద్రంలో, పాడి రైతుల ఉచిత పశు ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం పశు పోషకాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పశు వైద్యులు డాక్టర్ శివానంద్ మాట్లాడుతూ గ్రామాల్లో జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం - సౌజ న్యంతో రాష్ట్ర ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తారన్నారు. పశు సంపదను వద్ది చేసుకునేందుకు, పశువుల ఆరోగ్య పరిరక్షణ, ఆరోగ్యాన్ని కాపాడు కునేందుకు ఉచితంగా గ్రామాల్లో ప్రభుత్వం ద్వారా నిర్వహించే శిభి రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పశువులకు, గొర్రెలు, మేకలు, సమస్య వచ్చిన, మా దృష్టికి తీసుకురావాలని, వెంటనే పరిష్కరిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపీ డాక్టర్ గోవిందరాజులు మృతి

నివాళులర్పించిన ఆర్ఎంపి మండల కమిటీ సభ్యులు

**పామిడి జనవరి 21 సూర్య న్యూస్** మండలంలో ఎంతోమంది పేద ప్రజలకు సేవ చేస్తూ ఎంతోమంది మధ్యతరగతి అండగా ఉంటూ అందరిని దగ్గర డబ్బులు ఉన్నాయా లేవా



అని చూడకుండా వైద్యం చేస్తూ ఉన్నటువంటి ఆర్ఎంపీ డాక్టర్ గోవిందరాజులు మంగళవారం గుండెపోటుతో మరణించారు విషయం తెలుసుకున్న టువంటి పామిడి మండల ఆర్ఎంపీ డాక్టర్ మండల అధ్యక్షుడు నాగ మల్లారెడ్డి మరియు కమిటీ సభ్యులు దిబ్బంతి వ్యక్తం చేసారు అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ 25 సంవత్సరాల నుండి వైద్య వృత్తిలో ఉంటూ అందరికంటే వయసులో పెద్దాయనగా ఉన్న అందరి డాక్టర్లతో చిన్న పసివాడిలా కలుపుకొని పోయి ఏదైనా సమస్య వస్తే మనమందరం కలిసికట్టుగా ఉండాలని నినాదంతోనే ముందుకు పోయిన వ్యక్తి ఇక లేడంటే జీర్ణించుకోలేకపోతున్నామని ఆర్.ఎం.పి డాక్టర్లు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆర్ఎంపీ డాక్టర్లు రాము, మజీద్ ,మల్లికార్జున, మస్తానయ్య,, లక్ష్మీ నాథ్ ,సిద్దు ,దాదావలి ,మల్లికార్జున ,భాష, మరియు వైద్య సిబ్బంది నివాళులర్పించారు.

# ప్రియుడు మోసగించాడని యువతి ధర్నా

తనను పెళ్లి చేసుకునేంతవరకు వెళ్ళేది లేదంటూ భీష్మించిన వైనం



**బుట్టాయిగూడెం జనవరి 21 సూర్య న్యూస్** ప్రేమిస్తున్నానని నమ్మించి, పెళ్లి చేసుకుంటానని వెంట తిరిగి, కాదు పొమ్మనడంతో తట్టుకోలేని ఆ యువతి తన ప్రియుడి ఇంటి ముందు ధర్నాకు దిగింది. బాధితురాలు తెలిపిన ప్రకారంబుట్టాయిగూడెం మండలం అరుంధతి కాలనీకి చెందిన మర్రి ప్రణీత, అదే గ్రామానికి చెందిన ఉందుర్తి నవీన్ కుమార్ లు గత రెండు సంవత్సరాలుగా ప్రేమించుకు న్నారు. మైనార్టీ తీరేంతవరకు ప్రేమ వ్యవహారం సాగించి, తనకు 18 సంవత్సరాలు నిండిన తర్వాత పెళ్లి చేసుకుంటానని నమ్మించి గత ఏడాది ఇంట్లో నుంచి తీసుకువెళ్లి విజయవాడలోని ఒక ప్రైవేటు రూమ్ లో ఉంచినట్లు తెలిపింది. అనంతరం బుట్టాయిగూడెం పోలీస్ స్టేషన్ లో బాధితురాలి తల్లి ఫిర్యాదు చేయడంతో స్థానిక పోలీస్ స్టేషన్ నుండి తన ప్రియుడు నవీన్ ను, ఆమెను అతని ఇంటికి తీసుకెళ్లినట్లు బాధితురాలు తెలిపింది. కొన్ని నెలలు ప్రియుడు ఉందుర్తి నవీన్ ఆమెతో సహజం చేసి పెళ్లి చేసుకోమని అడగగా తన కుటుంబీకులు ఒప్పుకోవడం లేదని నీవు నీ ఇంటికి వెళ్ళిపోతే మంచిదని ఆమెను హెచ్చరించి నడిరోడ్డు పైన విడిచి పెట్టేసాడని ఆమె విలపించింది. నువ్వంటే చచ్చేంత ఇష్టం అని, నువ్వు లేకపోతే బ్రతకలేను అంటూ మాయమాటలతో నమ్మించి, పెళ్లి చేసుకుంటానంటూ తన వెనక తిరిగి ఇప్పుడు వాళ్ల కుటుంబ పెద్దలు ఒప్పుకోవడం లేదని పెళ్లికి నిరాకరించినట్లు ఆమె గగ్గోలు పెట్టింది. తీరా పెళ్లి చేసుకోవాలని ఆమె నిలదీయడంతో ఆమెపై దుర్భాషలాడి, తన వెంట వచ్చిన ఆమె తల్లి,పిన్ని పైన నవీన్ దాడి చేసి బయటకు నెట్టేసారని ఆమె వివరించింది. ఆమెను వదిలించుకునేందుకు కుట్ర చేస్తూ తనను మానసికంగా వేధిస్తున్నారని ఆమె వాపోయింది. దీంతో తాను మోసపోయానని తెలుసుకుని నవీన్ ఇంటి ముందు ధర్నాకు దిగింది. తనను పెళ్లి చేసుకునేంత వరకు ఇక్కడి నుంచి వెళ్లేది లేదంటూ భీష్మించి అన్నపానాదులు మాని నవీన్ ఇంటి ముందు కూర్చుంది. తనను పెళ్లి చేసుకునే అంతవరకు ఆందోళనను కొనసాగిస్తానని ప్రణీత భీష్మ శబదం చేస్తోంది.

# గ్రామ ప్రజలను ఆప్యాయంగా పలకరించిన నైరుతి రెడ్డి కత్రిమల చెన్నకేశవరెడ్డి

**పామిడి జనవరి 21 సూర్య న్యూస్** మండల పరిధిలో కటికందపల్లి గ్రామంలో ఊరిదేవర జరుగుతుంది దేవర పూజా కార్యక్రమానికి రావాలని గత కొద్ది రోజుల కిందట మాజీ ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డిని ఆహ్వానించారు అందులో భాగంగానే మంగళవారం



జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ కత్రిమల చెన్నకేశవరెడ్డి కట్టకిందపల్లి గ్రామం ప్రజలు చిరునవ్వులతో స్వాగతం పలికారు నైరుతి రెడ్డి చెన్నకేశవరెడ్డి ఇంటింటికి తిరుగుతూ ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలు అడుగు తెలుసుకొని నుంచి మీకు ఏ సమస్య వచ్చినా ఇప్పుడు అందుబాటులో ఉంటామన్నారు పామిడి మండల ప్రజలు ఎల్లప్పుడూ మీకోసం చెన్నకేశవరెడ్డి అందుబాటులో ఉంటారన్నారు ఆ గ్రామ ప్రజలు పిలిచిన వెంటనే వచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో దేవేంద్ర,నాగ శివ, రెక్కల చంద్రశేఖర్ రెడ్డి,పుల్లయ్య,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డిఎస్పి ని మర్యాదపూర్వకంగా కలిసిన రజక సంఘం నాయకులు

**నంద్యాల టౌన్ జనవరి 21సూర్య న్యూస్** నంద్యాల డివిజన్ పరిధిలో రజకుల పై దాడులు,అక్రమ కేసులు పెట్టడం, భూములు కబ్జాల పై దృష్టి పెట్టీ న్యాయం చేయాలని డిఎస్పీ మంద జావళి ఆల్ఫోన్స్ కు విన్నవించారు. స్థానికనంద్యాలడిఎస్పీకార్యాలయంలోమంగళవారం నాడు ఏపీ రజక ఎస్సీ సాధన చైతన్య సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ నాయకులు నంద్యాల డిఎస్పీ మంద జావళి ఆల్ఫన్స్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి అభినందించారు. అనంతరం ఏపి రజక ఎస్సీ సాధన చైతన్య సమితి రాష్ట్ర నాయకులు నందవరం శ్రీనివాసులు రజక, సి. హెచ్ సురేష్ లు విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో రజకులపై జరుగుతున్న అఘాయిత్యాలు దాడులు భూకబ్జాలు దౌర్జన్యాలు ఎక్కువ అయ్యాయి అని తెలిపారు. నంద్యాల జిల్లా పరిధిలోని కొలిమిగుండ్ల మండలంలో పెట్టి కోట గ్రామం లో రజకులకు నడవడానికి రాస్తా లేకుండా భూమిని కబ్జా చేసి రజకులపై దాడికి పాల్పడిన సంఘటన ఒకటైతే అవుకు మండలంలో ఇద్దరు రజక మహిళలపై అమానుషంగా దాడి చేసి తిరిగి రజకులపైనే అక్రమంగా కేసులు పెట్టడం దుర్మార్గమైన చర్య గా భావిస్తున్నామని తెలిపారు. నంద్యాల జిల్లాలో అగ్రవర్ణాల కు పోలీస్ అధికార యంత్రాంగం కూడా వత్తాసు పలుకుతూ రజకులపై అక్రమ కేసులు నమోదు చేయడం చాలా విడ్డూరంగా ఉందని తెలిపారు. ఎందుకు రాజకీయంగా స్థానిక ఎమ్మెల్యేలను అడ్డుగా పెట్టుకుని వారి పేరు చెప్పుకొని గ్రామాలలో రజకులపై దాడులు చేస్తూ రౌడీయిజాన్ని ప్రదర్శిస్తున్నప్పటికీ పోలీసు అధికారులు చోద్యం చూస్తుండడమే కాకుండా తిరిగి రజకుల పైన బెదిరింపులకు పాల్పడుతూ వాళ్ళు చెప్పిన తినకపోతే కేసు కట్టి లోపల వేస్తాం అంటూ బెదిరింపులకు పాల్పడంలో పోలీసు అధికారులకు ఎంతవరకు సమంజసం అని




తెలిపారు. అంతేకాకుండా రాష్ట్రంలో చిత్తూరు తూర్పుగోదావరి కృష్ణ కర్నూలు నంద్యాల కడప జిల్లాలో చాలా దారుణంగా రజకులపై అక్రమ కేసులు బనాయిస్తూ బెదిరింపులకు పాల్పడటం చాలా విద్యూరంగా ఉందని అన్నారు గతంలో వైసీపీలో ఉన్నటువంటి నాయకులు టిడిపి అధికారులకు వచ్చిన తర్వాత మేము టిడిపి నాయకులు చెప్పుకుంటూ రాజకీయ నాయకులుగా చలామనవుతున్నారని, గత సార్వత్రిక ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీ అధినేత అయినటువంటి ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వైఎస్ఆర్సిపి నాయకులు ప్రజల జోలికి వస్తే తాటతీస్తాం అని చెప్పి ఈనాడు టిడిపి అధికారంలో పుట్టిన తర్వాత వైసిపి నాయకులందరినీ ఎక్కడికి ఎక్కడ స్థానిక నాయకుల ద్వారా టిడిపి పార్టీలో చేర్చుకోవడం హాస్యాస్పదంగా ఉందని ఆనాడు వైయస్సార్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రజకులకు ఎన్ని కష్టాలు ఉన్నాయో ఇప్పుడు టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ రజకులకు కష్టాలు కేసులు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మరి ఇలాంటి సంఘటనలు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు,రాష్ట్ర ఐటి,ఉన్నత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు కు గుర్తుకు రావడం లేదా అని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రజకులు నూటికి 90 శాతం తెలుగుదేశం పార్టీకి అండగా ఉండి అది అధికారాన్ని తెచ్చి పెట్టారని, టిడిపి అధికారులకు వచ్చిన తర్వాత రజకుల సంక్షేమం అభివృద్ధి ఏమాత్రం పట్టించుకోకుండా ఉండటమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా రజకులపై అక్రమ కేసులు పెట్టడం జరుగుతున్నప్పటికీ, స్థానిక ఎమ్మెల్యేలు గానీ మంత్రులు గాని చివరకు ముఖ్యమంత్రిగాని పట్టించుకోకపోవడం చాలా దారుణంగా ఉందని అన్నారు. ఈ విషయాలను దృష్టిలో పెట్టుకొని ఏపీ రజక ఎస్సీ సాధన చైతన్య సమితి ఆధ్వర్యంలో పాదయాత్ర కార్యక్రమం చేపట్టి తర్వాత ప్రతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాలు రిలే నిరాహార దీక్షలు ర్యాలీలు చేపడతామని తెలిపారు. నంద్యాల సబ్ డివిజన్ పోలీస్ అధికారినిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన మంద జావలి ఆల్ఫోన్స్ ను ఏపీ రజక ఎస్సీ సాధన చైతన్య సమితి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి రజకుల సమస్యల గురించి వివరించడం జరిగింది. ఎందుకు డిఎస్పి మంద జావలి ఆల్ ఫోన్స్ స్పందించి నంద్యాల సబ్ డివిజన్లో రజకుల పై జరుగుతున్నటువంటి ఎటువంటి సమస్యలైనా నా దృష్టికి తీసుకురావాలని, వాటిని రాజకీయాలకు అతీతంగా పూర్తిస్థాయిలో రజకులకు న్యాయం చేస్తానని అన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### చిలమత్తూరు మండలంను...

## కరువు మండలంగా ప్రగటించాలి

**చిలమత్తూరు జనవరి 21సూర్య న్యూస్ :** మండల పరిధిలోని 12 పంచాయితీలలో దాదాపుగా రైతులు అతివృష్టి,అనావృష్టి వల్ల రైతులు చాలా ఇబ్బందులు పడి తాము



పండించిన పంటలు చాలా నష్టపోయారు కంది మొక్కజొన్న వేరుసెనగ టమోటా మిర్చి మొక్కజొన్న అనేక పంటలు పెట్టి నష్టపోయినారు.రైతులు చాలా ఇబ్బందులకు గురవు తున్నారు రైతుల మీద దయవుంచి ఏవో రైతు సమస్యలు జిల్లా అధికారుల దృష్టికి తీసుకుపోయి కరువు మండలం గా ప్రకటించాలని రైతులకు ఇన్పుట్ సబ్సిడీ ఇన్సూరెన్స్ ప్రతి రైతుకు 20వేల రూపాయలు ఇచ్చి ఎన్టీఆర్ భరోసా ఇచ్చి రైతాంగానే ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కోరుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఏపీ రైతు సంఘం సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లం మహదేవ్ సత్యసాయి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య జిల్లా రైతు సంఘం సహాయ కార్యదర్శి గోవిందరెడ్డి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చలపతి గంగప్ప రంగప్ప రహీం తుల్లా వెంకటేష్ అప్ప రైతులు పాల్గొనడం జరిగింది.

### పోలంపల్లి ఆనకట్టను పరిశీలించిన

## ఎమ్మెల్యే తాతయ్య

**జగ్గయ్యపేట జనవరి21 సూర్య న్యూస్ :** పోచంపల్లి ఆనకట్టకు మరమ్మత్తుల విషయమై ఇంజనీరింగ్ అధికారులు,కూటమి నాయకులు,ఆనకట్ట సాగునీటి సంఘాల



అధ్యక్షులు,రైతు ప్రతినిధులతో కలిసి స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మంగళ వారం ఆనకట్టను సందర్శించారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ బ్రిటిష్ వారు నిర్మించిన పోలంపల్లి ఆనకట్ట దశాబ్ద కాలంగా ఎటువంటి మరమ్మత్తులకు నోచుకోక రైతులకు సాగునీటి ఇబ్బంది వస్తున్నందు వలన సమస్య విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాద్ (చిన్ని)సహకారంతో, నీటిపారుదల శాఖ మాత్యులు నిమ్మల రామానాయుడు, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లగా సంబంధిత ఇంజనీరింగ్ శాఖల అధికారులందరినీ పరిశీలన నిమిత్తం వచ్చినట్లుగా తెలిపారు.అధికారులు అందరూ కూడా రైతుల యొక్క సమస్య ను ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వానికి రైతులకు మధ్య వారదలుగా పనిచేయాలని కోరారు.ఈ ఆనకట్ట బ్రిటిష్ కాలంలో నిర్మితమై దాదాపుగా 20 వేల ఎకరాలు సాగు అవుతూ వేలాది మంది రైతులకు, రైతు కూలీలకు ఉపాధిగా ఉన్న ఆనకట్ట, 2004లో ఆనాటి ప్రభుత్వం శాసనసభ్యుల అనాలోచిత నిర్ణయంతో కొత్త ప్రాజెక్టు నిర్మాణం నిబంధనలకు విరుద్ధంగా నిర్మించడం వలన తెలంగాణ ప్రాంతంలో ఉన్న వ్యవసాయ భూములు కోతకు గురై పంట పొలాలు కొట్టుకపోవటం వలన ఆనకట్టను మరమ్మత్తులు చేయుటకు నష్టపోయిన రైతులు అభ్యంతరం తెలుపుతున్నారని అన్నారు.నష్టపోయిన రైతుల భూములను ప్రభుత్వం కొనుగోలు చేసి మరల రైతులకు నష్టం జరగకుండా ఆనకట్టను మరమ్మత్తులు పూర్తిచేసే విధంగా అంచనాలు తయారు చేయాలని అధికారులకు తాతయ్య సూచించారు.ప్రాజెక్టు మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయించి రైతులకు ఏ విధమైన నీటి ఎద్దడి లేకుండా చేస్తానని హామీ ఇచ్చారు.

## శిఖరేశ్వరం వద్ద 5 జీపులు సీజ్: సీఐ.జీ.ప్రసాదరావు

**శ్రీశైలం జనవరి 21 సూర్య న్యూస్** రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా రోడ్డు సేఫ్టీపై వాహన చోదకలకు అవగాహన కల్పిస్తున్నామని శ్రీశైలం సీఐ జీ.ప్రసాదరావు




తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం రోజున చేపట్టిన వాహనాల తనిఖీలలో శిఖరేశ్వరం వద్ద 5 జీపులను సీజ్ చేశామని పేర్కొన్నారు. అటవీ శాఖ వారు ఇష్టకామేశ్వరి దర్శనానికి పంపే 5 జీప్స్ కు సరైన పత్రాలు అనగా ఆర్సీ, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, ఫిట్నెస్ పత్రాలు లేకుండా పరిమితికి మించి వెళుతున్న వాహనాలను శ్రీశైలం సీఐ జి.ప్రసాదరావు వాటిని భక్తుల భద్రత దృష్ట్యా సీజ్ చేశామని పేర్కొన్నారు. అటవీ శాఖ వారు ఇష్టకామేశ్వరి అమ్మవారి పేరు చెప్పి అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు భక్తులు ఆరోపిస్తున్నారని తెలిపారు.

### మాపై ఆరోపణలు వద్దు నిజం ఉంటే

## నిర్భయంగా నిరూపించండి

**కొడవలూరు జనవరి 21 సూర్య న్యూస్** : కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెం మండిపాటి ప్రవీణ్ కుమార్ రెడ్డి నివాసంలో విలేకరుల సమావేశం నిన్నటి రోజున వైసిపి



నాయకులు మాపై లేనిపోని అబండాలు వేయడం జరిగిందని, వైసీపీ ప్రభుత్వంలో మాత్రమే నార్త్ రాజుపాలెంలో రౌడీయిజం ,అన్యాయాలు అక్రమాలు జరిగాయని, వాటికి సంబంధించిన అన్ని పత్రాలతోసహా నేడు మీడియా ముందుకు రావడం జరిగిందని మాజీ గ్రంధాలయ ఛైర్మెన్ మండిపాటి ప్రవీణ్ కుమార్ రెడ్డి అన్నారు . కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెంలోని అయన నివాసంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు . కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెంలో మాజీ గ్రంధాలయ ఛైర్మెన్ మండిపాటి ప్రవీణ్ కుమార్ రెడ్డి నివాసంలో అయన టిడిపి నాయకులతో కలసి మీడియా సమావేశం నిర్వహించారు . ఈ సమావేశంలో మాజీ గ్రంధాలయ ఛైర్మెన్ మండిపాటి ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ , గత ఐదు సంవత్సరాలలో ప్రభుత్వ స్థలాలు ఎక్కడ ఉన్నా వాటిని ఆక్రమించుకోవడం వైసీపీ నాయకుడు వీరి చలపతి రావుకి మాత్రమే చేసారని అన్నారు, టిడిపి నాయకులు ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకున్నారు అని అనడం తగదు అని ,మీ దగ్గర మేము స్థలాలు ఆక్రమించుకున్నట్టు ఆధారాలు ఉంటే మీడియా ముందు చర్చకు రావాలని సవాల్ విసిరారు కారకటి మల్లికార్జున మాట్లాడుతూ , నార్త్ రాజుపాలెం కాలవ కట్ట ప్రక్కన ఉన్న పి డబ్ల్యు స్థలం ఆక్రమించుకుని ముందుగా పార్టీ కార్యాలయం కట్టుకుని ,కొంతకాలం తరువాత ఒక పెద్ద రూమ్ కట్టుకుని ఆ రూమ్ ని బ్రాందీషాపుకు లీజుకి ఇచ్చి ప్రభుత్వ ధనాన్ని దోచుకున్న నాయకుడు, నేడు నేను ఏ మచ్చలేని తెల్లకాగితం లాంటివాడినని చెప్పుకోవడం దారుణంగా ఉందని ,అయన చెరిత్ర ఇలా చెప్పుకుమ్డటూ పోతే ఎన్నో దారుణాలు ఉన్నాయని ఆయన ఇప్పుడు టిడిపి నాయకులపై బురదజల్లే ప్రయత్నం చేయడం దయ్యాలు వెదలు వల్లించడమేనని అన్నారు .ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు , యోగానంద రెడ్డి , పాటూరు రమేష్, ఎంపీటీసీ గరికపాటి రాజా, నీటి సంఘాల అధ్యక్షులు కేతు వెంకటరమణారెడ్డి, మండల నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్యాస్ పంపిణీదారులు, డెలివరీ బాయ్స్ అదనపు చార్జీ వసూలు చేస్తే లైసెన్స్ రద్దు చేస్తాం

**వినియోగదారుల నుంచి రసీదులో ముద్రించిన సొమ్మును మాత్రమే వసూలు చేయాలి...!**

**క్షేత్రస్థాయి తనిఖీలతో నిరంతర పర్యవేక్షణ...అదనపు సొమ్ము వసూలు చేస్తే టోల్ ఫ్రీ 1967 కు ఫిర్యాదు చేయొచ్చు...జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ**

**కృష్ణా బ్యూరో జనవరి 21సూర్య న్యూస్ :** దీపం 2 పథకం అమలులో భాగంగా వినియోగదారులకు డెలివరీ బాయ్స్ ఎల్పీజీ సిలిండర్లు డెలివరీ చేసే సమయంలో అదనపు సొమ్ము వసూలు చేస్తున్నట్లుగా ప్రభుత్వం దృష్టికి వచ్చిందని, అట్లు వసూలు చేసిన పక్షంలో సంబంధిత గ్యాస్ డెలివరీ బాయ్స్ పంపిణీదారుల పై చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అటువంటి గ్యాస్ పంపిణీ ఏజన్సీలను బ్లాక్ లిస్టులో పెట్టి వారి లైసెన్సులను రద్దు చెయ్యడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ హెచ్చరిస్తూ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. దీపం-2 పథకము ద్వారా అర్హులైన ప్రతి వినియోగదారునకు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను అందించడం జరుగుచున్నదని తెలిపారు. ఈ పథకంలో అమలులో భాగంగా ఎల్పిజి డెలివరీ బాయ్స్ వినియోగదారుల ఇంటి వద్ద సిలిండర్ లు సరఫరా చేయు సమయములో వినియోగదారుల నుండి నిర్ణీత మొత్తం కంటే అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి కార్యాలయానికి ఫిర్యాదులు అందుతున్నాయని పౌరసరఫరాల కమీషనర్ వారు తెలియజేశారన్నారు. ఈ విషయమై జిల్లాలోని వివిధ గ్యాస్ పంపిణీదారులు మరియు సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించడం



జరిగిందని, ఎట్టి పరిస్థితులలోనూ గ్యాస్ వినియోగదారుల రశీదులో ముద్రించి ఉన్న ధరను మించి, గ్యాస్ వినియోగదారుల నుంచి అదనపు సొమ్ము వసూలు చేయరాదని స్పష్టం చేసినట్లు తెలిపారు. అలాగే, పౌర సరఫరాల సిబ్బందిని మరియు ఆయిల్ మార్కెటింగ్ కంపెనీ సిల్స్ అధికారులను క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించి, గ్యాస్ పంపిణీదారులు మరియు డెలివరీ బాయ్స్ గ్యాస్ వినియోగదారుల నుంచి అదనపు సొమ్ము వసూలు చేయకుండా నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన చర్యలు తీసుకొనవలసినదిగా ఆదేశించడం జరిగినదన్నారు.అలాగే, గ్యాస్ వినియోగదారులు, వారికిచ్చిన రశీదులో ముద్రించి ఉన్న ధర కంటే అదనంగా డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదని, ఆ విధముగా కాకుండా లబ్దిదారుల నుండి గ్యాస్ ఏజన్సీలు అదనంగా డబ్బులు వసూలు చేసినట్లయితే, వినియోగదారుడు సంబంధిత ఆయిల్ మార్కెటింగ్ కంపెనీ సేల్స్ అధికారికి, మండల తహశీల్దార్/ పౌర సరఫరాల ఉప తహశీల్దార్ లేదా జిల్లా పౌర సరఫరాల అధికారి వారికి ఫిర్యాదు చేయవలసినదిగాను లేదా టోల్ ఫ్రీ నెం.1967 ద్వారా ఇంటిగ్రేటెడ్ కాల్ సెంటర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. కావున, వినియోగదారులకు ఎల్పిజి సిలిండర్లను ఎటువంటి ఆటంకం లేకుండా పంపిణీ చేయాలని, ఈ పథకములో ఎటువంటి అవకతవకలు జరిగి నా బాధ్యులైన ఎల్పిజి డిస్ట్రిబ్యూటర్స్ మరియు డెలివరీ బాయ్స్ పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

### రూ.కోటి పది లక్షలతో...

## పులిగడ్డ ఆక్విడెక్టు అభివృద్ధి

**ఆర్ఎఫ్ఆర్ వద్ద మూడు నూతన గేట్ల ఏర్పాటు పూర్తి**

**పరిశీలించిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్**

**కృష్ణా బ్యూరో జనవరి 21సూర్య న్యూస్ :** దివిసీమ జీవనాడి పులిగడ్డ ఆక్విడెక్టును రూ.కోటి పది లక్షలతో అభివృద్ధి. చేయనున్నట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు.



మంగళవారం అవనిగడ్డ మండలం పులిగడ్డలో ఆర్ఎఫ్ఆర్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన మూడు నూతన గేట్లను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్లడ్ డామేజ్ రిలీఫ్ ఫండ్ (ఎఫ్.డీ.ఆర్) నిధులు రూ.18,80,000లతో ఎల్ఎఫ్ఆర్, ఆర్ఎఫ్ఆర్, సర్ ప్లస్ ఎస్కేప్ ల వద్ద మొత్తం పదకొండు నూతన గేట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్టేట్ డిజాస్టర్ మిటిగేషన్ ఫండ్స్ (ఎస్.డీ.ఎం.ఎఫ్) నిధులు రూ.కోటి పది లక్షలతో పులిగడ్డ ఆక్విడెక్టును సమగ్రంగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈఈ పులిగడ్డ వెంకటేశ్వరరావు, ఏఈ పొన్నూరు రవితేజ, నాయకులు మండలి శేషు, మండలి సుధీర్ పాల్గొన్నారు.

### ఆలూరు తెదేపా ఇన్చార్జిగా వీరభద్ర గౌడనే

## కొనసాగించాలి

**హెబ్బటం వన్నూరప్ప**

**ఆలూరు జనవరి 21 సూర్య న్యూస్:** తెలుగుదేశం పార్టీ ఆలూరు ఇన్చార్జిగా వీరభద్ర గౌడే అని తెదేపా మండల నాయకులు మాల మహానాడు జిల్లా కార్యదర్శి హెబ్బటం వన్నూరప్ప అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆలూరు ఇంచార్జి వీరభద్ర గౌడ్ నే ఇందులో ఎటువంటి అనుమానాలకు తావు లేదని ఎవరో కొందరు గిట్టని వాళ్ళు ఇంచార్జి ఆయన కాదు అధికార ప్రకటన రాలేదని అంటున్నారాని ఏ పార్టీ స్థాపించిన ఎమ్మెల్యే ఎన్నికల్లో ఓడినవారే ఇంచార్జి గా బాధ్యతలు తీసుకోని కొనసాగే సంప్రదాయము ను కొనసాగిస్తున్నారని. వీర భద్ర గౌడ్ ఇంచార్జి కాదు అని అసత్య




ప్రచారం చేస్తున్నవారు. గతంలో 2014 ఎన్నికల్లో ఇంచార్జి వీరభద్ర గౌడ్ కింద ఉన్నవారే ఆయన సారద్యం కింద పని చేసిన వారే 2019.ఎన్నికల్లో కోట్ల సుజాతమ్మ ఓడినా ఇంచార్జి గా కొనసాగారన్నారు. 2024 సంవత్సరములో వీరభద్ర గౌడ్ కి నియోజకవర్గ టిడిపి అభ్యర్థిగా టికెట్ కేటాయించారు. కానీ నియోజవర్గంలో గ్రూపు తగాదాల వల్ల స్వల్ప మెజార్టీతో ఓటమి చెందారు. అప్పటినుంచి కొంతమంది ఇన్చార్జి నువ్వా నేనా అంటూ నియోజవర్గంలో టిడిపి కార్యకర్తలను మభ్య పెడుతున్నారని. ఏ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఎవరైతే ఓటమి చెందుతారో వారినే నియోజకవర్గం ఇన్చార్జిగా కొనసాగుతారని అందరికీ తెలిసిన సత్యమేనని కానీ కొంతమంది నాయకులు తమ స్వార్థం కోసం కష్టపడిన కార్యకర్తలు అయోమయంలో ఉన్నారని నియోజకవర్గంలోని పార్టీ కార్యాలయాలలో ప్రచారం చేయడం మంచి పద్ధతి కాదని అన్నారు. కాబ్బటి నాయకులు కలిసి ఉంటే టిడిపి కార్యకర్తలు పార్టీ బలపడుతుందని అంతేకానీ కార్యకర్తల మధ్యన చిచ్చులు పెట్టి ప్రభుత్వ అధికారులను ఇబ్బందులకు గురి చేస్తూ వాళ్ళ రాజకీయ సౌలభ్యం కోసం పార్టీ కోసం పని చేసిన నాయకులు కార్యకర్తలు నష్టపోతారన్నారు.

### పేదల ఆరోగ్యానికి

## కూటమి ప్రభుత్వం పెద్దపీట

**ఆపదలో ఉన్నవారికి అండగా కూటమి ప్రభుత్వం మారెడ్డి లతా రెడ్డి**


**పులివెందుల జనవరి 21 సూర్య న్యూస్:** లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి సతీమణి మారెడ్డి లతా రెడ్డి పేదల



ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు మారెడ్డి లతా రెడ్డి పేర్కొన్నారు. పులివెందుల తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన బాధిత లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి వచ్చిన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా సీఎం చంద్రబాబు చికిత్స కోసం ఆసుపత్రులకు డబ్బు ఖర్చుచేసిన వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా చేయూతనివ్వడం హర్షించదగ్గ విషయమన్నారు. అధికారంలోకి వచ్చి ఏడూ నెలల్లోనే అనేక సంక్షేమ పథకాలను తీసుకురావడం చంద్రబాబుకే సాధ్యమైందని మారెడ్డి లతా రెడ్డి తెలిపారు కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### బిజెపి నూతన జిల్లా అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు

**ధర్మవరం జనవరి 21 సూర్య న్యూస్** పుట్టపర్తి లో జరిగిన సమావేశంలో గోరంట్లకు చెందిన జి.ఎం.శేఖర్ ను రెండవసారి బిజెపి జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకోవడం పట్ల జిల్లా



వ్యాప్తంగా ఉన్న మండల అధ్యక్షులు బిజెపి నాయకులు పూర్తి మద్దతు పలికి ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు అంబటి సతీష్.జింక చంద్రశేఖర్. సాకే ఓబులేసు నూతన జిల్లా అధ్యక్షులకు పూల బొకే. అందజేసి శుభాకాంక్షలు తెలియజేశా రు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నాగభూషణం.మల్లికార్జున.కొండమీద రాయుడు. తాడిమర్రి పోతలయ్య.మంజునాథ్. ప్రదీప్. మహేష్. నాగరత్నమ్మ. రాధమ్మ. శారదమ్మ, మహాలక్ష్మి.మంజుల తదితరులు పాల్గొన్నారు.

### ముప్పై లక్షల రూపాయల విలువ గల

## రెండు వందల పద్దెమిని కేజీల గంజాయి స్వాధీనం

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 21 సూర్య న్యూస్ :** జగ్గయ్యపేట నియోజకవర్గం చిల్లకల్లు టోల్ ప్లాజా వద్ద అధిక మొత్తంలో గంజాయిని వత్సవాయి పోలీసు సిబ్బంది స్వాధీనం



చేసుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో గంజాయిని సమూలంగా నిర్మూలిం చాలని, గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో ఈగల్ ఫోర్స్ ను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ నేపథ్యంలో నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు,ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా అనేది లేకుండా చేయడానికి పటిష్టమైన నిఘాతో పలు చెక్ పోస్టులు ఏర్పాటు చేసి నిరంతరం వాహన తనిఖీలు చేయడం జరుగుతుంది.ఈ క్రమంలో రూరల్ డి.సి.పి కె ఎం.మహేశ్వర రాజు సూచనలతో నందిగామ ఏ.సి.పి. ఎ.బి.జి. తిలక్ పర్యవేక్షణ లో జగ్గయ్యపేట ఇన్స్పెక్టర్ పి. వెంకటేశ్వర్లు,వత్సవాయి ఎస్. ఐ. గారు వారి సిబ్బంది కలిసి చిల్లకల్లు టోల్ ప్లాజా సమీపంలో వాహన తనిఖీలను నిర్వహిస్తున్న సమయంలో అక్రమంగా గంజాయి తరలిస్తున్న రెండు కార్లను,నలుగురు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని విచారించగా వారి వద్ద నుండి ముప్పై లక్షల రూపాయల విలువ గల సుమారు 218 కేజీల గంజాయిని,రెండు కార్లను స్వాధీనం చేసుకొని నిందితులను అరెస్ట్ చేయడం జరిగింది.వారి వివరాలు అనకాపల్లి జిల్లా, రోలుగుంట మండలం, బెన్న భూపాలపట్నం గ్రామానికి చెందిన బియ్యాల నాగేశ్వరరావు (33సం),అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం, బెన్న భూపాలపట్నం గ్రామానికి చెందిన అనుమాల ప్రసాద్ (55సం ),అనకాపల్లి జిల్లా రావికమతం మండలం మరుపాక గ్రామానికి చెందిన తలారి రమణ (29సం ),నర్సీపట్నం మండలం, పాత టైపు రెడ్డి పాలెం గ్రామానికి చెందిన టైపు రెడ్డి ఎల్లయ్య (31సం) లను అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్ని జగ్గయ్యపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ పి వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసి,పూర్తి స్థాయిలో విచారణని చేపట్టారు.

## రాతిదూలం పోటీలకు విరాళం అందజేసిన నాగులగుడ్డం వెంకటరమణ

**పామిడి జనవరి 21 సూర్య న్యూస్ :** పట్టణంలో కొండూరు రోడ్డు అంకాల్లమ్మ కుంటేమ్మ దేవస్థానము నందు రాతి దూలం లాగుడు పోటీలు ప్రతి సంవత్సరం మాదిరిగనె ఈసంవత్సరం కూడ పోటీలు నిర్వహించారు. అందులో రెండో బహుమతి 15000/- రూ విరాళం వెంకటరమణ అందజేశారు. వైసిపి నాయకులు నాగులగుడం దాసరి వెంకటరమణ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సంవత్సరము అంకాలమ్మ కుంటెమ్మ జాతర సందర్భంగా రాతి దూలం లాగుడు పోటీలకు తన వంతు సహాయంగా 15000/- రూ విరాళం అందజేస్తున్నామని తెలిపారు. అలానే అమ్మవారి దయతో ఇప్పటికి మూడు సంవత్సరాల నుంచి ఇస్తున్నట్లు తెలిపారు. రాబోయే సంవత్సరం కూడా రెండవ బహుమతి గానీ మొదటి బహుమతి గానీ రాతి దూలం లాగుడు పోటీలకు విరాళాలు అందజేస్తామని అన్నారు. రెండో బహుమతి గుడి కమిటీ మెంబర్ల ఆధ్వర్యంలో అందజేశారు. అనంతరం గుడి కమిటీ సభ్యులు గ్రామస్తులు రాతి దూలం



లాగుడు పశు యాజమాన్యులు నాగులగుడ్డం వెంకట రమణ కు ఘనంగా సన్మానం చేశారు. అలానే రెండవ బహుమతి అందజేసే అవకాశం ఇచ్చినందుకు గుడి పెద్దలకు గ్రామస్తులకు రాతి దూలం లాగుడు పశు యాజమాన్లకు



ప్రజలకు వైసీపీ నాయకుడు నాగులగుడం వెంకటరమణ కృతజ్ఞతలు తెలిపారు.

సూర్య
బుధవారం 22 జనవరి, 2025

# నేటికీ అందని వరి పంట నష్టపరిహారం

**మహానంది జనవరి 21 సూర్య న్యూస్ :** గత ఏడాది అక్టోబర్ చివరి మాసంలో తుఫాను, పెనుగాలుల కారణంగా దెబ్బతిన్న వరి పంటకు నేటికీ కూడా పంట నష్ట పరిహారం



అందలేదని రైతులు పేర్కొంటున్నారు. మహానంది, బండి ఆత్మకూరు మండలాల్లో అధికంగా వరి సాగు చేస్తారు. ఖరీఫ్ సీజన్లో అకాల వర్షాలు తుఫాన్ ల వల్ల దెబ్బతిన్న పంటల వివరాలను వ్యవసాయ శాఖ నమోదు చేసిందని పంట నష్ట పరిహారానికి సంబంధించిన నిధులు మాత్రం ప్రభుత్వం నేటి వరకు కూడా విడుదల చేయలేదని సంక్రాంతి పండగ నాటికైనా పరిహారం అందక పోతుందా అని ఆశగా ఎదురు చూశామని నిరాశే ఎదురైందని రైతులు ఆరోపిస్తున్నారు. వరి కాక ఇతర పంటలు కూడా దెబ్బతిన్నాయని రైతులు పేర్కొన్నారు. సాధారణ రైతులతో పాటు కౌలు రైతులు కూడా నష్టపోయారని తెలిపారు ప్రస్తుతం రబీ సీజన్ లో వేసిన వరి కూడా తెగుళ్ల కారణంగా దెబ్బతింటున్నాయని రైతులు వాపోతున్నారు. ఖరీఫ్ సీజన్లో వరి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఒకవైపు సరియైన ధర లేకపోవడంతో పాటు మరోవైపు ప్రకృతి వైపరీత్యాల వల్ల ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది అన్నారు. పేరుకు మాత్రమే రైతే రాజు కనీసం మండల స్థాయిలో జరిగే సర్వసభ్య సమావేశంలో ప్రజా ప్రతినిధులు కూడా ఇలాంటి అంశాలు చర్చకు తీసుకు రాకపోవడం విడ్డూరంగా ఉందని రైతుల నుండి విమర్శలు వెలువెత్తుతున్నాయి.

## కూటమి ప్రభుత్వం సమష్టి కృషితో

# విశాఖ ఉక్కుకు ఊపిరి

**విశాఖ స్టీల్ కు 11వేల 440 కోట్ల కేంద్ర ఆర్థిక సహాయం**

**విశాఖ ఉక్కు పూర్వ వైభవం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లతోనే సాధ్యం**

**ఆర్థిక ప్యాకేజి ప్రకటించిన ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రి కుమారస్వామి కు ధన్యవాదాలు - ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**

**కోవూరు జనవరి 21 సూర్య న్యూస్ :** ఆర్థిక సంక్షోభంలో ఉన్న విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ను 11వేల 440 కోట్ల ఆర్థిక సహాయం సాధించి ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు



నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ధన్యావాదాలు తెలియజేశారు. కార్మికుల కష్టాలను అర్థం చేసుకుని తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్న విశాఖ ఉక్కు పునరుద్ధరణకు చంద్రబాబు చేసిన కృషిని ఆమె కొనియాడారు. ఈ సందర్భంగా ఆర్థిక ప్యాకేజి ప్రకటించిన ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రి కుమారస్వామి కు ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గత ప్రభుత్వ నిర్వాకంతో విశాఖ ఉక్కు పరిశ్రమ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొందని, నేడు కూటమి ప్రభుత్వం సమష్టి కృషితో విశాఖ ఉక్కు పరిరక్షణ సాధ్యమైందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంటు పూర్తి సామర్థ్యంతో పని చేస్తే రాష్ట వ్యాప్తంగా యువతకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ యాజమాన్యం మరియు కార్మికుల సమిష్టి కృషితో నష్టాల బారిన పడ్డ స్టీల్ ప్లాంటును లాభాల దిశగా నడిపించాలని ఆకాంక్షించారు. స్టీల్‌ప్లాంట్ ఇబ్బందుల్లో ఉన్న ప్రతిసారీ ఆదుకుంది తెలుగుదేశం ప్రభుత్వమేన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే విశాఖ స్టీల్ కు ఈ దుర్గతి పట్టిందని ఆమె ఆవేదన. గత ఎన్నికల సందర్భంగా విశాఖ ఉక్కుకు పూర్వ వైభవం తెస్తానని హామీ యిచ్చిన 11వేల 440 కోట్ల ఆర్థిక ప్యాకేజి సాధించి మాట నిలబెట్టుకున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడు ని ఆమె కొనియాడారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం కానుందన్న ప్రచారాలను వమ్ము చేస్తూ భారీ ఆర్థిక ప్యాకేజి ప్రకటించిన ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర ఉక్కుశాఖ మంత్రి కుమారస్వామి గార్లకు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ధన్యవాదాలు తెలియజే శారు. విశాఖ ఉక్కు పరిరక్షణకై నిరంతరం కేంద్రంతో సంప్రదింపులు జరుపుతూ ఆర్థిక ప్యాకేజి సాధించడంలో కీలక పాత్ర పోషించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కి ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అభినందనలు తెలిపారు.

# సత్యసాయి జిల్లా బిజెపి అధ్యక్షులుగా జిఎం శేఖర్

**గోరంట్ల జనవరి 21 సూర్య న్యూస్ :** భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులుగా గోరంట్ల పట్టణానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు జిఎం శేఖర్ ను బీజేపీ పార్టీ అధిష్టానం



శ్రమను గుర్తించి రెండవ సారి అవకాశం కల్పించింది, ఎన్నికైన రాష్ట్ర పార్టీ ఇన్చార్జిగా బిజెపి జాతీయ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు ఆర్టీసీ రీజినల్ చైర్మన్ సురేష్ రెడ్డి అదేవిధంగా రీజనింగ్ అధికారిగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి రమేష్ నాయుడు వారు రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు గోరంట్ల మోహన్ శేఖర్ ని రెండవసారి ఎన్నిక కావడం జరిగిందన్నారు, వారికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు దగ్గుపాటి పురందేశ్వరికి, రాష్ట్ర విద్య వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వై సత్య కుమార్ యాదవ్ కి రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ కి మరియు జిల్లా నాయకులకు, మండల నాయకులకు, కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు,ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్ఓ ఏఆర్వోలు మేదుకుర్తి హరి, రొద్దం ఉత్తం రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తలుపుల గంగాధర్, రమేష్ రెడ్డి, నేషనల్ కౌన్సిల్ నెంబర్ అంబటి సతీష్, జిల్లా నాయకులు రమణమూర్తి, బొట్టు శ్రీనివాసులు,మండల అధ్యక్షులు బోయ లక్ష్మీ నారాయణ,నరేష్ కుమార్, వడల చంద్ర శేఖర్ రెడ్డి,జగన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మైదుగోళం గ్రామంలో

# పొలం బడి కార్యక్రమం

**హిందూపురం జనవరి 21సూర్య న్యూస్** నియోజకవర్గం పరిధిలోని లేపాక్షి మండలము మైదుగోళం గ్రామం నందు పొలంబడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అదేవిదంగా



కంచి సముద్రం పంచాయతీ మద్దిపీ గ్రామంలో నిర్వహించడం జరిగింది. వివిధ పంటల ఎరువుల యాజమాన్యం, ఆశించు పురుగు తెగుళ్ళ గురించి తెలియజేశారు. ముఖ్యంగా రాగి పంట సాగుపై అవగాహన కల్పించడం జరిగింది. అలాగే రాగి పంటకు కనీస మద్దతు ధర 4290 రూపాయలు క్వింటాళ కు ప్రభుత్వము కొనుగోలు చేయును. రబీలో రాగి పంట వేసిన రైతులు తప్పక ఈ పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి శ్రీలత తెలియచేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉద్యానవనంశాఖ అధికారి మహేష్ మామిడి తోటల పెంపకం గురించి మరియు యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు వివరించడం జరిగింది. అలాగే ఉద్యాన వనం శాఖలో అమలవుతున్న పథకాల గురించి రైతులకు తెలియజేశారు. పట్టు పరిశ్రమ శాఖ సహదేవులు శాఖలో అమలవుతున్న పథకాల గురించి రైతులకు వివరించారు. రైతులు మరియు రైతు శిక్షణ కేంద్రం సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# చివరి ఆయకట్టు వరకు సాగునీటిని అందిస్తాం - ఇరిగేషన్ డిఈ.షఫి

**రైతుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తాం - డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ మిక్కిలినేని ప్రసాద్**

**హొళగుంద జనవరి 21సూర్య న్యూస్:**

మండలంలోని ఎల్ఎల్సి దిగువ కాలువ కింద ఉన్న రైతులకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఇందుకు తమవంతుగా కృషి చేస్తున్నామని ఇరిగేషన్ శాఖ డీఈ షఫీ, డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ మిక్కిలినేని వెంకట శివప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం వారు హాలహర్వి మండలం ఎల్ ఎల్ సి కాలువ మీదుగా పలు డిస్ట్రిబ్యూటరీ కాలువలను పరీక్షిస్తూ మండలంలోని డిస్ట్రిబ్యూటరీ కాలువ 55,56,57 మీదుగా కర్నాటక హనవాళు డిస్ట్రిబ్యూటరీ వరకు ఎల్ ఎల్ సి చిన్న కాలువలను పరీక్షించారు. ఈ పరిశీలనలో ఆలూరు తెదేపా ఇన్చార్జి వీరభద్ర గౌడ్ తనయుడు యువ నాయకుడు గిరి మల్లికార్జున గౌడ , బోర్డు ఎస్డివొ హుస్సేన్ భాష ,జేఈ మస్తాన్ ,ఏ ఈ.ఈశ్వర్ లతోపాటు హాలహర్వి మండల తెదేపా నాయకులు, హొళగుంద మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ రాజా పంపన్న గౌడ్,పలు డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ లు బి.ఉస్మాన్, తెదేపా నాయకులు బాబి, ఊళ్లూరు కాడప్ప,రైస్ మిల్ మురళిదరాచారి, మిక్కిలినేని రమేష్, మిక్కిలినేని శ్రీనివాసులు, కొడాలి వేణుబాబు, అబ్దుల్ సుభాన్, సిబిఎన్ ఆర్మీ మోయిన్, తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం వారు డిస్ట్రిబ్యూటరీల వారీగా డీపీలను





పరిశీలించారు. ఈ పరిశీలనలో రైతులు ముఖ్యంగా కంట్రోల్ పాయింట్స్ లను ఏర్పాటు చేయాలని, పిల్ల కాలువల మరమ్మతులు చేపట్టి ఆయకట్టు రైతులకు పూర్తిగా సాగునీరు అందించేందుకు కృషి చేయాలని రైతులు కోరారు. అనంతరం ఎల్.ఎల్.సి ఇరిగేషన్ శాఖ అధికారులు మాట్లాడుతూ హాలహర్వి మండలం ఎల్లెల్సి కాలువ నుండి ముఖ్యంగా హొళగుంద ,హనవాళు ఎల్లెల్సీ కాలువపై డిస్ట్రిబ్యూటర్లను పరిశీలించగా ముఖ్యంగా డిస్ట్రిబ్యూటర్ల మరమ్మత్తు కంట్రోల్ పాయింట్లను ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వానికి నివేదికలు పంపుతామని, అంతేకాకుండా వాటి ఎస్టిమేషన్లను సైతం నివేదికలు వేసి పంపిస్తామని,చివరి ఆయకట్టు వరకు నిరందించేందుకు తమవంతుగా కృషి చేస్తామని అన్నారు.మండలానికి సాగునీరు అందించాలని, సాగునీటి కాలువల్లో అడ్డంకులను తొలగిస్తామ న్నారు. ఎండాకాలం సాగునీటి కాలువల్లో ముళ్లపొదలు పెరగడం, రాళ్లు పడడం లాంటివి జరిగాయని వాటిని సైతం తొలగిస్తామని అన్నారు. ఈ సమావేశంలో ఆయకట్టు రైతులు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ, చైర్మన్లు, మెంబర్లు, తెదేపా నాయకులు లద్దే ఆదెప్ప, కాశీ విశ్వనాథ్, విజయ్, ఆలూరు హొన్నూర్ వలి,ఎండి.హళ్లి వీరనాగప్ప, ముద్దట మాగి తిమ్మారెడ్డి, నాగర్కన్వి నాగిరెడ్డి, హున్నూరు పంపన్న,మురారి గోవిందరెడ్డి, కల్లప్ప, మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఆలూరులో మెగా జాబ్ మేళా

**- నిర్వాహకులు దుర్గాప్రసాద్**

**ఆలూరు (రూరల్) జనవరి 21 సూర్య న్యూస్:** ఆలూరు నియోజకవర్గంలో రాబోయే ఫిబ్రవరి నెల 20వ తేదీన పట్టణంలో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు జాబ్ మేళా నిర్వాహకుడు బహుజన టైమ్స్ ఎండి దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు, ఆలూరు తెదేపా ఇన్చార్జి వీరభద్ర గౌడ్ మరియు ఐఏఎస్ ఐపిఎస్ అధికారుల సహకారంతో వెనుక ఆలూరు నియోజకవర్గం లోని పలువు మండలాలలో ఉన్న గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు జాబ్ మేళా ను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాలో ముఖ్యంగా 60 కంపెనీల ప్రతినిధులు హాజరవుతున్నట్లు వారి నుండి నిరుద్యోగ అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలను వారి అర్హతను బట్టి టెక్ మహీంద్రా, జె ఎస్ డబ్ల్యు, టాటా స్టీల్, విప్రో, పేటీఎం, అపోలో ఫార్మసీ, జాయ్ అలుకాస్, ఐసిఐసిఐ, లాంటి పెద్ద పెద్ద కంపెనీలో కూడా ఈ జాబ్ మేళాలో పాల్గొంటాయని, నియోజకవర్గంలోని ఆరు మండలాల నిరుద్యోగ అభ్యర్థులు ఫిబ్రవరి 20 వ తేదీ ఉదయం 10 గంటలకల్లా నిర్వాహకులు తెలిపిన చిరునామా నందు వారి వారి అర్హత ప్రమాణాల ఒరిజినల్ సర్టిఫికెట్లతో జాబ్ మేళాలో పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# ఘన స్వాగతం పలికిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు

**అమ్మవారిని దర్శించుకున్న అనిల్ కుమార్ గౌడ్**

**పామిడి జనవరి 21 సూర్య న్యూస్** మండల పరిధిలో ఉన్నటువంటి కట్ట కింద పల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి ఊరు దేవర జరుగుతుంది కచ్చితంగా రావాలని కట్ట కిందపల్లి తెలుగుదేశం పార్టీ





కార్యకర్తలు జితేంద్ర గౌడ్ కుటుంబాన్ని ఆహ్వానించారు అందులో భాగంగానే మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేంద్ర గౌడ్ అన్న కుమారుడు అయినటువంటి అనిల్ కుమార్ గౌడ్ కట్ట కింద పల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ గంగాధర్ ధర్మరాజు ఈశ్వరయ్య కుటుంబా సభ్యులతో మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కుటుంబాల కలిసి అక్కడ ఉన్నటువంటి అమ్మవారిని దర్శించుకున్నారు ఆ గ్రామస్తులు అనిల్ కుమార్ గౌడ్ తో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మీరు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అందరికీ జరిగింది మరలా కూడా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చింది మనమందరం కలిసికట్టుగా ఉండి అభివృద్ధికి పాటు పడేలా చూడాలని అమ్మవారిని మొక్కుకున్నామని గ్రామ గ్రామస్తులు అనంతరం అనిల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఈ గ్రామస్తులు మమ్మల్ని గుర్తించి మరలా ఆహ్వానించినందుకు ధన్యవాదాలు త్వరలో మన నియోజకవర్గానికి కూడా మంచి రోజులు వస్తాయి మనమందరం కలిసిమెలిసి ఉండి నియోజకవర్గ అభివృద్ధి కోసం అందరూ పాటుపడేలా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ జింకల రామకృష్ణ, యుగంధర్ మాదవ దూదు,చిరంజీవి,రామాంజనేయులు, రవినాథ్ గౌడ్, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## గ్రామసభను పరిశీలించిన...

# ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

**చర్ల జనవరి 21సూర్య న్యూస్ :** మండల పరిదిలోని సి కత్తిగూడెం గ్రామపంచాయతీలో గ్రామసభను ఏర్పాటు చేశారు. ఈ గ్రామసభను భద్రాచలం నియోజక వర్గం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు. అనంతరం ప్రజల




సలహాలు, సూచనలతో తీసుకొని ఎలాంటి పొరపాట్లు జరగకుండా బాధ్యతతో లబ్ధిదారుల ఎంపిక చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి కాలువల

# ఆధునీకరణ వేగవంతం

**అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్**

**కృష్ణా బ్యూరో జనవరి 21సూర్య న్యూస్ :** నియోజకవర్గంలోని ప్రధాన సాగునీటి కాలువల ఆధునీకరణ వేగవంతం చేసినట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు.



మంగళవారం నాగాయలంక మండలం వక్కపట్లవారిపాలెంలో సెంట్రల్ ఛానల్ హెడ్ స్లూయిజ్ వద్ద ఫ్లడ్ డామేజ్ రిపేర్ ఫండ్స్ నిధులు రూ.7,95,000లతో నూతనంగా ఏర్పాటు చేసిన తొమ్మిది గేట్లను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేట్ డిజాస్టర్ మిటిగేషన్ ఫండ్స్ రూ.12,30,000 లతో మరో పదకొండు నూతన గేట్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాగాయలంక డీసీ చైర్మన్ బండ్రెడ్డి నాగ మల్లికార్జునరావు, సర్పంచ్ అంబటి శ్యాంప్రసాద్, ఇరిగేషన్ డీఈఈ పులిగడ్డ వెంకటేశ్వరరావు, ఏఈఈ పొన్నూరు రవితేజ, సాగునీటి సంఘాల అధ్యక్షులు నీలాంబరరావు, రవీంద్ర, జనసేన పార్టీ మండల నాయకులు బండ్రెడ్డి మల్లికార్జునరావు, బోనం పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు కృషితో విశాఖ ఉక్కు పరిశ్రమకు ఆర్థిక భరోసా

**నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**

**నంద్యాల టౌన్ జనవరి 21సూర్య న్యూస్** ఉత్తరాంధ్రకే గాక యావత్ ఆంధ్ర రాష్ట్రానికి మణిహారం విశాఖ కర్మాగారమని, వేలాది మంది తెలుగు వారు కలిసి పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ అని, విశాఖ ఉక్కు పరిశ్రమను పునరుజ్జీవింప జేయడానికి కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. మంగళవారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఓ ప్రకటనలో తెలుపుతూ నాపై ఉన్న కేసుల నుంచి నాకు విముక్తి కల్పించండని, కావాలంటే మా రాష్ట్రాన్ని తాకట్టుపెడతానని గత సీఎంగా జగన్మోహన్ రెడ్డి ఢిల్లీ వెళ్ళేవారని, నేడు అందుకు భిన్నంగా సీఎం చంద్రబాబు నాయుడు ఢిల్లీ వెళ్ళి వస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటనకు వెళ్ళి వచ్చిన ప్రతీసారి ఆంధ్రప్రదేశ్ కు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్తునే ఉందని, నేడు ఆర్థిక సంక్షోభంలో పూడుకుపోయిన విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడేందుకు రూ.11,440 కోట్లు ఆర్థిక ప్యాకేజీని ఇచ్చేందుకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఆమోద ముద్ర వేసిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేయాలి, ఉక్కు ఆస్తులను అమ్ముకోవాలని జగన్మోహన్ రెడ్డి ప్రయత్నిస్తే, విశాఖ ఉక్కును ఏ విధంగా పరిరక్షించాలని సీఎం చంద్రబాబు ఆహర్నిశలు శ్రమిస్తున్నారని ఆమె



అన్నారు. ఏటా 7.3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తికి సామర్థ్యమున్న విశాఖ స్టీల్ ప్లాంట్ గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అప్పుల్లో కూరుకుపోయిందని, కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉత్తరాంధ్ర అభివృద్ధితో పాటు విశాఖ ఉక్కు పరిశ్రమపై ఉమ్మడి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఈ సంక్షోభం నుంచి గట్టెక్కాలంటే రూ.18 వేల కోట్లైన అవసరమని విశాఖ పర్యటనకు వచ్చిన కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు, ఎంపీ భరత్ తదితరులు విన్నవించిన కొద్ది రోజులకే ఎమర్జెన్సీ అడ్వాన్స్ ఫండ్ కింద జీఎస్టీ చెల్లింపులకు రూ.500 కోట్లు, ముడి సరుకు సంబంధించి బ్యాంకు అప్పుల చెల్లింపులకు రూ.1,150 కోట్లు చొప్పున మొత్తం రూ.1,650 కోట్లను రెండు విడతల్లో కేంద్రం ఆర్థిక సాయం అందించిందనినేడు స్టీల్ ప్లాంట్ ను సంక్షోభం నుంచి ఆదుకునేందుకు చంద్రబాబు కృషికి ఫలితంగా రూ.11,440 కోట్లు సాయాన్ని కేంద్ర ప్రకటించడం అభినందనీయమని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. 1994లో నష్టాల పేరుతో బీఐఎస్ఆర్ ప్రమాదం ఏర్పడితే.. దాన్ని అధిగమించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుబడి పునర్వ్యవస్థీకరణ జరపకుండా.. ప్లాంట్లను అమ్మడానికి ప్రయత్నించిందని . అందుకు ఎర్రన్నాయుడు నేతృత్వంలో టీడీపీ ఎంపీలు పోరాటంతో కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తగ్గిందన్నారు. 1998లో నాటి ప్రధాని అటల్ బిహారి వాజిపేయ్ తో మాట్లాడి రూ.1,650 కోట్లు తీసుకువచ్చి విశాఖ ఉక్కును పరిరక్షించారని, కేంద్ర ప్రభుత్వమిచ్చిన రుణాన్ని ఈక్విటీగా మార్చాలని, రుణంపై వడ్డీని మాఫీ చేసి బీఐఎఫ్ఆర్కు వెళ్ళకుండా తప్పించాలని టీడీపీ ఎంపీలు కోరడంతో నాటి ఉక్కు శాఖ మంత్రి నవీన్ పట్నాయక్ రూ.1,333 కోట్ల రుణాన్ని ఈక్వీటీగా మార్చడంతో పాటు విశాఖ స్టీల్ ప్లాంట్ సమగ్రాభివృద్ధి కోసం కన్సల్టెంట్ను కూడా ఏర్పాటు చేశారని ఉక్కు కర్మాగారానికి రికార్డు స్థాయిలో లాభాలు వచ్చేలా తెలుగుదేశం ప్రభుత్వం కృషి చేయడం జరిగిందని, 2002లో అప్పటి కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా పేర్కొనడం జరిగిందని ఆమె వివరించారు. అప్పుడు నష్టాల్లో ఉన్నప్పుడు కాపాడింది... నేడు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో నుంచి స్టీల్ ప్లాంట్ను గట్టెక్కించింది సీఎం చంద్రబాబే నని, తప్పుడు కూతలతో వైసీపీ ఎంత దుష్ప్రచారం చేసినా వారి మాటలను వినే పరిస్థితుల్లో ప్రజలు లేరని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

# ఈనెల 23న మెగా రక్తదాన శిబిరం

**ఆలూరు (రూరల్) జనవరి 21 సూర్య న్యూస్:** మండల కేంద్రంలో ఈ నెల 23వ తేదీన తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్, జ్యోతి దంపతుల




ఆధ్వర్యంలో తెదేపా యువ నాయకుడు ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన సందర్భంగా గర్భిణీ స్త్రీలు మరియు తల సేమియా చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వైకుంఠం ప్రసాద్ జ్యోతి దంపతులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో వారు మాట్లాడుతూ రక్తమందక ఒక్క ప్రాణం కూడా పోరాదనే గొప్ప ఆశయంతో ఈ మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. రక్త దాతలు ప్రాణదాతలు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు నారా లోకేష్ అభిమానులు ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని శిబిరం విజయవంతం అయ్యేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

## అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టకు 1/2 కేజీ వెండి దాత




**మిర్యాలగూడ టౌన్ జనవరి 21 సూర్య న్యూస్** : మిర్యాలగూడ పట్టణం రామచంద్రగూడెం బైపాస్ హనుమాన్ జంక్షన్ వద్ద నిర్మాణంలో ఉన్న 54 అడుగుల శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ, దేవాలయానికి మిర్యాలగూడ పట్టణానికి చెందిన పడగంటి అశ్వన్ కుమార్ %ం/శీ% వెంకటేశ్వర్లు చారి అర కేజీ వెండిని మున్సిపల్ చైర్మన్ భార్గవ్ అన్న సమక్షంలో దేవాలయ కమిటీకి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాస్త్రి ,గొంగటి సైదిరెడ్డి, కోల నాగరాజు,బంటు వంశీ, పోగుల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎండిన మహా వృక్షం కూలడానికి సిద్ధం

**వాహనదారుల ఆందోళన..పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు..!**

**తూర్పుగోదావరి /కోరుకొండ జనవరి 21సూర్య న్యూస్:** బస్టాండ్ సమీపంలో రవిరాజా జిరాక్స్ సెంటర్ ఎదురుగా ఉన్నటువంటి భారీ వృక్షము ఎండిపోయింది. భారీ కొమ్మలతో



ఎండిపోయి ఉన్నటువంటి ఈ వృక్షం ఎప్పుడైనా సరే విరిగి వాహనదారులపై పడుతుందని ఆందోళన చెందుతున్నారు. నేషనల్ హైవే 516%వ% కోరుకొండ గోకవరం రహదారి పక్కన ఉన్నటువంటి ఈ వృక్షం ఎండిపోయి చాలా కాలం అయినప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంపై కోరుకొండ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన సెంటర్ ను ఆనుకుని ఉన్నటువంటి ఎండిపోయిన మహా వృక్షం సమీపంలో దుకాణాలు భవనాలు ఉన్నాయి వృక్షం కొమ్మలు విరిగిపడితే వీటికి ప్రమాదం సంభవిస్తుంది. ప్రజలు రాకపోకలు తో నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో వృక్షం కొమ్మలు విరిగి పడితే పెను ప్రమాదం సంభవించే అవకాశం ఉందని స్థానికులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఎండిపోయినటువంటి చెట్టు పెద్ద పెద్ద కొమ్మలు అప్పుడప్పుడు విరిగిపడుతూ వాహనదారులకు భయాందోళనకు గురిచేస్తున్నాయి. ఇప్పటివరకు ఎలాంటి ప్రమాదం జరగకపోయినప్పటికీ నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో కొమ్మలు విరిగిపోతాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఎండిపోయినటువంటి ఈ మహావృక్షం ను తొలగించి ప్రమాదాన్ని నివారించాలని పలువురు కోరుతున్నారు.

## ఫిబ్రవరి 1 నుంచి కుంభమేళాకు

# ఆర్టీసీ స్పెషల్ టూర్




**కొవ్వూరు జనవరి 21 సూర్య న్యూస్** : కొవ్వూరు లోని కొవ్వూరు డిపో నుంచి కొవ్వూరు నుంచి ఉత్తరప్రదేశ్లోని మహా కుంభమేళ దర్శన యాత్రకు ప్రయాణికుల కోసం ఆర్టీసీ స్పెషల్ టూర్‌ను అందు బాటులోకి తెచ్చింది. ఫిబ్రవరి 1వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు కొవ్వూరు బస్ కాంప్లెక్స్ నుంచి బస్సు బయలుదేరుతుందని డిపో మేనేజర్ సోమవారం తెలిపారు. ఏడు రోజులు పాటు యాత్ర కొనసాగుతుందని, ఒక్కో ప్రయాణీకుడికి టికెట్ ధర రూ.10 వేలుగా ఆర్టీసీ నిర్ణయించింది. వివరాలకు కొవ్వూరు బస్ డిపోలో సంప్రదించాలని సూచించారు.


## బాధిత కుటుంబానికి జక్కంపూడి రాజా పరామర్శ



**తాళ్ళపూడి జనవరి 21 సూర్య న్యూస్ :** తూ.గో జిల్లా ఏ.పి.టి.ఎఫ్ ఉపాధ్యాయ సంఘ అధ్యక్షులు దున్న దుర్గారావు మాతృ మూర్తి దున్నా వీరాయమ్మ ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో సోమవారం రాత్రి వై.సి.పి రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు మరియు మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు ఈసందర్భంగా జక్కంపూడితో పాటు వై.సి.పి నాయకులు తోట రామ కృష్ణ, నామా ప్రకాశం, సర్పంచ్ తీగిరిపల్లి వెంకట్రావు, వనిమిరెడ్డి శ్రీను, నల్లాకుల వేణు, ఉపాధ్యాయులు టి.ఆదిశేషు తడి తరులు హాజరయ్యారు

## తలుపులమ్మ తల్లి అమ్మవారిని దర్శించిన

## జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కో - ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి





**తూర్పుగోదావరి /కోరుకొండ జనవరి 21సూర్య న్యూస్:** కోరుకొండ గ్రామంలోని శ్రీశ్రీశ్రీ తలుపులమ్మ తల్లి అమ్మవారి ఆలయం వద్ద నిర్వహించిన భారీ అన్న సమారాధన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కో - ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించిన బత్తుల వెంకటలక్ష్మి అనంతరం భారీ అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు భారీగా పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ పై ప్రత్యేక శ్రద్ధ

## ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

**జగ్గయ్యపేట జనవరి21 సూర్య న్యూస్ :** పట్టణానికి చెందిన డంపింగ్ యార్డుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. స్థానిక డంపింగ్ యార్డ్ ను స్వచ్ఛఆంధ్ర ప్రతినిధులతో కలిసి మంగళవారం ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గమాట్లాడుతూ జగ్గయ్యపేట పట్నంలోని డంపింగ్ యార్డ్ మూలంగా ఇక్కడ పరిసర ప్రాంతాలన్ని చెత్తగా ఉండటంతోపాటు విలియంపేట మరియు పద్మావతి నగర్ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని,ఇక్కడి నుంచి ఫిర్యాదులు రావడంతో ఎంపీ కేసినేని చిన్ని, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రతో కలిసి చర్చించామని అన్నారు. వెంటనే ఎంపీ చొరవ తీసుకొని స్వచ్ఛ ఆంధ్ర చైర్మన్



పట్టాభితో మాట్లాడడం జరిగిందని,స్వచ్ఛ మిషన్ లో భాగంగా జగ్గయ్యపేట పట్టణంలోని డంపింగ్ యార్డ్ ను సుందరంగా మార్చేందుకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లోనే పైలెట్ ప్రాజెక్టుగా జగ్గయ్యపేటను ఎంచుకోవడం జరిగిందని అన్నారు. అందులో భాగంగా అక్షయ ఇన్నోవేటేక్ వారి ఆధ్వర్యంలో చెత్త నుంచి సంపద సృష్టించేలా, అలాగే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా, దుర్వాసన రాకుండా చర్యలు తీసుకుంటామని,డంపింగ్ యార్డు ను కూడా ప్రజలు సందర్శించేలా శుభ్రపరుస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, నకిరకంటి వెంకట్,ఇర్రి నరసింహారావు, పేరం సైదేశ్వర రావు, వేదులపూరి సైదా, దువ్వల రామకృష్ణ, మల్లెల కొండయ్య, జెట్టి సైదులు, తాళ్ల బసవయ్య, షేక్ మాబ్ మియా మరియు స్వచ్ఛ ఆంధ్ర ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ర్యాలీ జగన్మోహిని కేశవ స్వామికి భక్తులు విరాళం

**ఆత్రేయపురం జనవరి 21సూర్య న్యూస్ :** ర్యాలీ జగన్మోహిని కేశవ స్వామికి భక్తులు వివరాలు అందజేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం




ర్యాలీ గ్రామంలో అద్భుతమైన ఆలయం ఉంది. ఈ ఆలయంలో స్వయంభుగా ముందు పురుస్వరూపం వెనకాల స్త్రీ రూపం కలిగి శ్రీ జగన్మోహిని కేశవ స్వామి అవతారంతో వెలసి నిత్యం కాల మధ్య ప్రవహిస్తూ వచ్చిన భక్తులకు ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఈ స్వామి వారిని ఐదు బుధవారాలు ఐదు ప్రదక్షిణాలు చేస్తే కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల నమ్మితూ ఉంటారు. ఈ తరహాలోని శ్రీకాకుళం చెందిన వారణాశి అనిల్ కుమార్ వారి సతీమణి లావణ్య దంపతులు కలిసి ర జగన్మోహిని కేశవ గోపాల స్వామి వారిని దర్శించుకొని అన్నదాన పథకానికి రూ.5,116 లు విరాళంగా ఆలయ అధికారులకు అందజేశారు. దాతలకు ఈవో భాగవతల వెంకటరమణమూర్తి ఆశీర్వచనం చేయించి, శ్రీ స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించారు.

## కెప్టెన్ సి కె నాయుడు

# క్రికెట్ టోర్నమెంట్


**కృష్ణా బ్యూరో జనవరి 21సూర్య న్యూస్ :** భారతీయ జీవిత బీమా సంస్థ దక్షిణ మధ్య మండల నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ ఇన్సూరెన్స్ వర్కర్స్ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లాలోని



మాచవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి పండగ సందర్భంగా కెప్టెన్ సీకే నాయుడు క్రికెట్ టోర్నీ 2025 పేరుతో స్పోర్ట్స్ కోచింగ్ ఫౌండేషన్ హైదరాబాద్ కె సాయిబాబా గారి సహకారంతో ఎం అశోక్ కుమార్ , వ్యాయామ పని ఉపాధ్యాయులు సారథ్యంలో నిర్వహించటం జరిగినది. విజేతలకు %ఎజ్ఞ%. సికె నాయుడు మెమోటోస్, మరియు ఉన్నత పాఠశాలకు క్రికెట్ కిట్ మరియు బాల్స్ ఇవ్వడం జరిగిందని నేషనల్ ఆర్గనైజేషన్ ఇన్సూరెన్స్ వర్కర్స్ దక్షిణ మధ్య మండల కౌన్సిల్ నెంబర్అద్దంకి సాంబశివరావు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కే సురేష్ బాబు, జీవిత బీమా సంస్థ మచిలీపట్నం డివిజన్ ఇన్సూరెన్స్ వర్కర్స్ ఆర్గనైజేషన్ ఉపాధ్యక్షులు అచ్చాల నరసింహారావు, జీవిత బీమా సంస్థ ఏజెంట్ ప్రతినిధి శ్రీ రుద్రాల శ్రీనివాసరావు మరియు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నట్లు సాంబశివరావు తెలియజేశారు.

## శబరిమలై లో గౌరవ సత్కారం అందుకున్న మణుగూరు నివాసి

**మణుగూరు జనవరి 21 సూర్య న్యూస్:** అఖిల భారతీయ అయ్యప్పధర్మ ప్రచారసభ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా అన్నదానం కార్యక్రమంలో భాగంగా దూరప్రాంతాల



నుండి శబరిమల వచ్చే అయ్యప్ప భక్తులకు అన్నప్రసాదం (అన్నదానం) 15-11-2024 నుండి19-01-2025 వరకు 60 రోజుల పాటు సేవలు అందించిన మణుగూరు నివాసి సైదాబాబు నాయుడుకు ఎబిఏపీ అధ్యక్షులు అన్నదాన క్యాంపు ఆఫీసర్ సిరిసేటి రాజేష్ చేతుల మీదుగా మంగళవారం గౌరవ సత్కారం అందుకున్నారు. అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచారసభ సేవ కార్యక్రమంలో పాల్గొన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వాసులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కేంద్రం ప్రకటించిన కొబ్బరి మద్దతు ధర రైతుకు

# ఏమాత్రం సరిపోదు

**కొబ్బరి క్వింటాల్ కు రూ.15వేలు కనీస మద్దతు ధర ప్రకటించాలి**

**ఆంధ్రప్రదేశ్ కొబ్బరి రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ కె.శ్రీనివాస్ డిమాండ్**

**ఏలూరు బ్యూరోజనవరి 21 సూర్య న్యూస్** కేంద్ర ప్రభుత్వం కొబ్బరికి ప్రకటించిన కనీస మద్దతు ధర కొబ్బరి రైతుకు ఏమాత్రం సరిపోదని, క్వింటాల్ కొబ్బరికి రూ. 15వేలు కనీస మద్దతు ధర ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ కొబ్బరి రైతుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సంక్షోభంలో ఉన్న కొబ్బరి సాగు - కొబ్బరి రైతుకు కనీస మద్దతు ధర అంశంపై నిర్వహించిన కొబ్బరి రైతుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2024లో మిల్లింగ్ కొబ్బరికి



క్వింటాల్ కు కనీస మద్దతు ధర రూ. 11,160 ఉండగా 2025 కు రూ.422లు పెంచి రూ.11,582 గాను, 2024లో బంతి కొబ్బరి క్వింటాల్ కు రూ. 12 వేలు ఉంటే 2025కు రూ.100 లు పెంచి రూ.12,100 గా కేంద్ర ప్రభుత్వం కొబ్బరి కనీస మద్దతు ధరలు ప్రకటించిందన్నారు. కొబ్బరి సాగుకు పెరిగిన ఖర్చుల రీత్యా, తెగుళ్ల ఇతర కారణాల వలన తగ్గిన దిగుబడి రీత్యా ఈ మద్దతు ధర రైతుకు ఏమాత్రం సరిపోదని ఆవేదన వ్యక్తం చేశారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలో కొబ్బరి దిగుబడులు తగ్గిపోవడంతో ప్రస్తుతం ప్రైవేటు మార్కెట్ లో ఒక్కో కొబ్బరికాయకు రూ.13 నుండి రూ.16 లు ధర వస్తున్నా ఈ ధర నిలకడ కాదన్నారు. ఇప్పటికే కొబ్బరికాయలకు కనీస ధరలు రాక కొబ్బరి రైతులు నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ సిఫార్సులకు అనుగుణంగా కొబ్బరికి కనీసం మాత్రం ధర పెంచాల్సిన అవసరం ఉందన్నారు. కొబ్బరి ఆధారిత పరిశ్రమలు లేకపోవడంతో కొబ్బరి ధర ప్రైవేటు వ్యాపారుల ఇష్టారాజ్యంగా మారిపోయిందని విమర్శించారు. నాఫెడ్, ఆయిల్ ఫెడ్ కొనుగోలు సంస్థలు సక్రమంగా పనిచేయడం లేదని, కొబ్బరి ధర పడిపోయిన సందర్భాలలో రైతుల నుండి కొబ్బరిను సేకరించే చర్యలు చేపట్టడం లేదన్నారు. అంతర పంటల సాగు లేకపోతే కొబ్బరి తోటలు తొలగించడం తప్ప మరో మార్గం లేదన్నారు. కొబ్బరి అభివృద్ధి బోర్డు ద్వారా కొబ్బరి రైతులకు ప్రోత్సాహాలు అందించాలని, కొబ్బరి ఆధారిత పరిశ్రమలు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. కొబ్బరికి బీమా పథకం అమలు చేస్తున్నామని చెబుతున్నా రైతులకు ఏమాత్రం భీమా వర్తించడం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కొబ్బరి రైతుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బొల్లు రామకృష్ణ, గుదిబండి రమేష్ రెడ్డి పలువురు కొబ్బరి రైతులు పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించిన బంటుమిల్లి ఎంపీపీ

**పెడన జనవరి 21 సూర్య న్యూస్:** పశుపోషకులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని, తమ పశు ఉత్పాదకతను పెంపొందించుకోవాలని బంటుమిల్లి మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు వెలివెల చినబాబు అన్నారు. మంగళవారం బంటుమిల్లి మండలం చిన్న తమ్ముడి గ్రామంలో పశు వైద్య శిబిరాన్ని ఎంపీపీ వెలివెల చిన్నబాబు ప్రారంభించారు. పశుసంవర్ధక శాఖ సిబ్బంది పశువులకు పరీక్షలు నిర్వహించారు. పోషకాలు




విలువలుకలిగిన మెడిసిన్స్ అందజేశారు. పశువులకు సంబంధించి వ్యాధులు రాకుండా మందులు పంపిణీ చేశారు. ప్రతి రైతు బస్సు పాద కథలు పెంపొందించుకోవాలని ప్రభుత్వం ఇచ్చే రాయితీలను వినియోగించుకోవాలని సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ వైద్య సిబ్బంది, రైతు లు తదితరులు పాల్గొన్నారు.


## పులేరు లో మాజీ మంత్రి ఉష శ్రీ చరణ్ ఆధ్వర్యంలో

# వైయస్సార్సీపి పార్టీ సమీక్ష సమావేశం

## పంచాయతీ కమిటీలు ఏర్పాటు

**గోరంట్ల జనవరి 21 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని పులేరు పంచాయతీలో సత్యసాయి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షురాలు మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ ఆధ్వర్యంలో సోమవారం నాయకులు కార్యకర్తలుతో కలిసిసమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం పులేరు పంచాయతీ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పెనుకొండ నియోజకవర్గం ఇన్ చార్జ్ ఉషాశ్రీచరణ్ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతంకు జిల్లా వ్యాప్తంగా నూతన గ్రామ వార్డు స్థాయి కమీటీలు ఏర్పాటు చేయడం జరుగుతోందనిఇలా ఏర్పటు చేయుటకు ముఖ్య ఉద్దేశం గ్రామ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేస్తూ రానున్న ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించుకుని మళ్ళీ సీఎం గా మాజీ సీఎం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని చేసుకుందాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల పట్టణ మండల కన్వీనర్లు మేదర శంకర,





వీరనారాయణరెడ్డి, జడ్పిటిసి పాలే జై రామ్ నాయక్, పార్టీ సీనియర్ నాయకులు పోతుల రామకృష్ణారెడ్డి, గంపల రమణారెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు రఘురాం రెడ్డి, మాజీ సర్పంచ్ శివారెడ్డి, హరినాథ్ రెడ్డి, ఉమా శంకర్ రెడ్డి, అంగడి నారాయణరెడ్డి,కసిరెడ్డి భాస్కర్ రెడ్డి మరియు పూలేరు పంచాయతీ పార్టీ నూతన కమిటీ సభ్యులు ప్రతాప్ సింగ్, రామచంద్రారెడ్డి, మహబూబ్ జాన్,భాస్కర్ రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, నాగప్ప, బాలకృష్ణ, వెంకటేష్, ఉప సర్పంచ్ శ్రీనివాసులు, ఆంజనేయులు, రామాంజనేయులు, బెల్లం నారాయణ, వెంకటేష్,సునీల్, హర్షద్,మహేష్, కాసింసాబ్, బి వెంకటేష్, మురళీమోహన్,ఎస్ వెంకటేష్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సూర్య
బుధవారం 22 జనవరి, 2025

## మల్లెల మడుగులో ఉచిత కంటి...
# వైద్య శిబిరం విజయవంతం



**అశ్వాపురం జనవరి 21 సూర్య న్యూస్:** మండల పరిధిలోని మల్లెల మడుగు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యవస్థాపక ఉపాధ్యాయుడు స్వర్గీయ తిప్పారెడ్డి నారాయణరెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా మణుగూరు ఐ కేర్ అండ్ ఆప్టికల్స్ మరియు శ్రీరామచంద్ర మిషన్ ( ఆర్ట్ ఫుల్ నెస్ ) సహకారంతో మంగళవారం పాఠశాలలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైనది ఈ శిబిరాన్ని తిప్పారెడ్డి నారాయణరెడ్డి కుమారుడు విజయ భాస్కర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొండవీటి గోపి వరప్రసాద్ ప్రారంభించారు.

## తూర్పుగోదావరి ప్రజలు సైబర్ నేరగాళ్ల పట్ల
# అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా అంతటా సైబర్ నేరాలపై అవగాహనా సదస్సు**

**జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ రూపొందించిన "సైబర్ కమాండో**

**వాహనాన్ని జెండాను ఊపి ఆవిష్కరించిన ఏలూరు రేంజ్ ఐజి జి.వి.జి అశోక్ కుమార్**

**రాజమహేంద్రవరం (సిటీ) జనవరి 21సూర్య న్యూస్:** జిల్లాలో ప్రజలు సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలనే ఉద్దేశంతో జిల్లా అంతటా సైబర్ నేరాలపై అవగాహన కలిగించుటకు గాను జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ రూపొందించిన "సైబర్ కమాండో" వాహనాన్ని జెండాను ఊపి ఆవిష్కరించిన ఏలూరు రేంజ్ ఐజి జి.వి.జి అశోక్ కుమార్ ఈ సందర్భంగా ఐజి మాట్లాడుతూ తక్కువ ధరకే వస్తువులు అంటూ సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలను నమ్మవద్దని, అత్యాశతో వెనుకాముందు ఆలోచించకుండా లింక్ క్లిక్ చెయ్యవద్దని, మీ అత్యాశే సైబర్ నేరగాళ్ల పెట్టుబడి అవుతుందని, తక్కువ ధరకు వస్తువులు అంటే అది ఖచ్చితంగా మోసమే అని గ్రహించాలని సూచించారు. ఈ సైబర్ కమాండో వాహనం ద్వారా మరింతమందికి సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగించే అవకాశం ఉందని అన్నారు. సైబర్ నేరాల బారిన పడినట్లయితే వెంటనే 1930 నెంబర్ కి కాల్ చేయడం గానీ, www.cybercrime.gov.in వెబ్ సైట్ లో గాని ఫిర్యాదు చేయాలని సూచించారు.





# నేలటూరులో పశు ఆరోగ్య శిబిరం




**చాగల్లు జనవరి 21 సూర్య న్యూస్ :** మండలానికి సమీపన ఉన్న చాగల్లు మండలాలోని పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో చాగల్లు మండలలో ఉన్న నేలటూరు గ్రామంలో సోమవారం పశు ఆరోగ్యశిబిరం నిర్వహం చినట్లు పశు వైద్యాధికారి డాక్టర్ యు. ముఖేష్ తెలిపారు. శిబిరంలో 35 పశువులకు 40 దూడలకు, 105 కోళ్ళకు నట్టల నివారణ మందులు వేసినట్లు తెలిపారు పశువైద్య శిబిరంలో గ్రామ సర్పంచ్ యడ్లపల్లి ఉమా రజిని, తాళ్లూరి హరిచంద్ర ప్రసాద్, కొవ్వూరు సహాయ సంచాలకులు, డాక్టర్ వెంకట రెడ్డి పాల్గొన్నారు .

## 500 ఎకరాల అటవీ భూమి ఆక్రమణపై ఉపముఖ్యమంత్రి
# పవన్ కళ్యాణ్ కు పిర్యాదు

**నంద్యాల అటవీ సంరక్షణ అధికారి దృష్టికి**

**అటవీ భూముల అక్రమ దారులపై చర్యలు తీసుకుంటాం**

**నంద్యాల జనవరి 21 సూర్య న్యూస్** బండి ఆత్మకూరు మండలంలో 500 ఎకరాల అటవీ భూమిని కొందరుఆక్రమించుకొని పంటలు వేసుకుంటున్నారని నంద్యాల అటవీ సంరక్షణ



అధికారి బి.వి.ఏ.కృష్ణమూర్తి తో పాటు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు పిర్యాదు చేశామని కె.వి.రమణ గౌడ్,మాజీ ఎం.పి.పి.నాగ భూపాల్ రెడ్డి పేర్కొన్నారు.హైవే లోని ఫారెస్ట్ కంజర్వేటర్ కార్యాలయంలో అటవీ సంరక్షణ అధికారి కృష్ణమూర్తి తో కలిసి అటవీ భూములు ఆక్రమనపై వివరించారు.ఆయన దృష్టికి తీసుకొని వెళ్లారు.ఈ సందర్భంగా మీడియా తో మాట్లాడుతూ బండి ఆత్మకూరు మండల పరిధిలో తెలుగు గంగ కాల్వ సమీప గ్రామాలైన కృష్ణ నంది దేవాలయం,కడమల కాల్వ, మహానంది ప్రాంతంలో దాదాపు 500 ఎకరాల్లో కొందరు వ్యక్తులు అటవీ భూములు కబ్జా చేశారన్నారు.అటవీ భూముల్లో ఆక్రమ దారులు కొన్నేళ్లుగా 500 ఎకరాల అటవీ భూముల్లో అటవీ శాఖ కు తెలియకుండా గుట్టు చప్పుడు కాకుండా పంటలు పండిస్తున్నారని ఆరోపించారు.సర్వే నంబర్ 604,642 లలో కొన్నేళ్లుగా పంటలు పందించుకుంటూ ప్రభుత్వానికి చిల్లి గవ్వ చెల్లిచుకుంటున్నారని అన్నారు.గుట్టుగా సాగుతున్న తతంగాన్ని అటవీ సంరక్షణ అధికారికి పిర్యాదు చేశామని అన్నారు.అలాగే ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ కు పోస్ట్ ద్వారా పిర్యాదు చేసినట్టు తెలిపారు.ఈ సందర్భంగా అటవీ సంరక్షణ అధికారి కృష్ణమూర్తి మాట్లాడుతూ భాదితులు ఇచ్చిన ఫిర్యాదుకు అటవీ భూములు పరిశీలించి చర్యలు చేపడతామని అన్నారు.అటవీ భూములు అక్రమిస్తే మా దృష్టికి తీసుకొని రావాలని కోరారు.వారి వెంట సీనియర్ న్యాయవాది తాతిరెడ్డి తులసిరెడ్డి ఉన్నారు.

## ఆంధ్ర రాష్ట్ర గౌరవాన్ని, హక్కులను కాపాడేది...
# సీఎం చంద్రబాబే - వైకుంఠం శివ ప్రసాద్

**విశాఖ ఉక్కు కర్మాగారానికి పునర్వైభవం తీసుకురావడంలో చంద్రబాబు పాత్ర ఎంతో ఉంది**

**ఆలూరు (రూరల్) జనవరి 21 సూర్య న్యూస్:** ఆంధ్ర రాష్ట్ర గౌరవాన్ని హక్కులను కాపాడేది కేవలం కూటమి ముఖ్యమంత్రి చంద్రబాబునాని కర్నూలు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూఆంధ్ర రాష్ట్రానికే మణిహారమైన విశాఖ ఉక్కు కర్మాగారం పునరుజ్జీవానికి, కేంద్రప్రభుత్వం అందించిన ఆర్థిక ప్యాకేజీ వెనుక ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టుదల,కృషి ఎంతో ఉన్నాయని చెప్పడానికి గర్విస్తున్నామన్నారు.విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు అన్న నానుడిని శాశ్వతం చేస్తూ, ఆంధ్రులందరూ గర్వంతో ఛాతీ ఉప్పొంగేలా చేసిన ఘనత ప్రజా ప్రభుత్వమైన కూటమి ప్రభుత్వానికే దక్కుతుంది అనడం ఎంతమాత్రం అతిశయోక్తి కాదన్నారు.విశాఖ ఉక్కు కర్మాగారాన్ని తిరిగి నిలబెట్టిన చంద్రబాబు కార్యాచరణపై రాష్ట్రప్రజానీకం నుంచి ప్రశంశల వర్షం కురుస్తోందనీ, అయితే వైకాపా అధినేత జగన్ మాత్రం తనపై ఉన్న అవినీతి కేసుల్ని తొలగిస్తే, ఏకంగా రాష్ట్రాన్నే తాకట్టు పెట్టడానికి సిద్ధమయ్యారని, అలాంటి వ్యక్తితో సంబంధం లేకుండా రాష్ట్రమే తన కుటుంబం - రాష్ట్రాభివృద్ధే తన సంకల్పమంటూ అడుగులు వేస్తున్న చంద్రబాబు ఎక్కడ..? అని ఆంధ్రులతో పాటు ప్రపంచంలోని తెలుగుజాతి మొత్తం ముక్తకంఠంతో నినదిస్తోందనీ, కేసుల మాఫీ కోసం జగన్ రెడ్డి ఢిల్లీ పెద్దల చుట్టూ తిరిగితే, వైసీపీ ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసాన్ని,రాష్ట్ర వినాశనాన్ని సరిచేసేందుకు చంద్రబాబు కేంద్రప్రభుత్వాన్ని ఒప్పిస్తున్నారన్నారు. ఆంధ్రుల హక్కుని జగన్ రెడ్డి తనస్వార్థం కోసం అమ్మకానికి పెడితే, అదే హక్కుని కాపాడేందుకు చంద్రబాబు అహర్నిశలు శ్రమించారనేది ముమ్మాటికీ వాస్తవం కాదా అని అన్నారు.ఏటా 7.3 మిలియన్ టన్నుల ఉక్కుఉత్పత్తి సామర్థ్యమున్న విశాఖ స్టీల్ ప్లాంట్ గత పాలకుల నిర్లక్ష్యం, అత్యాశ కారణంగా మూతపడే స్థితికి చేరిందనీ,ప్లాంట్ పునర్వైభవానికి



చేయూత నివ్వాలని కార్మికులు రోడ్డెక్కి, ధర్నాలుచేసినా జగన్ సర్కార్ బేఖాతరుచేశారన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది మొదలు పోలవరం, అమరావతి నిర్మాణాలతో పాటు విశాఖ ఉక్కు కర్మాగారం పునరుజ్జీవంపై దృష్టిపెట్టిందనీ, చంద్రబాబు ఢిల్లీ వెళ్లిన ప్రతిసారీ ప్రధాని, కేంద్రమంత్రులకు విశాఖ ఉక్కును ఆదుకోవాలని చేసిన విజ్ఞప్తులు ఫలించాయన్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ గతంలో మాదిరి కార్యకలాపాలు కొనసాగించాలంటే కనీసం రూ.18వేల కోట్ల వరకు సాయం అవసరమని గతంలో రాష్ట్ర పర్యటనకు వచ్చిన కేంద్ర ఉక్కుశాఖమంత్రి కుమారస్వామికి టీడీపీ రాష్ట్రఅధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఎంపీ భరత్ లు విన్నవించారన్నారు. వారు కోరిన కొద్దిరోజులకే కేంద్రం ఎమర్జెన్సీ అడ్వాన్స్ ఫండ్ కింద, జీఎస్టీ చెల్లింపులకోసం రూ.500 కోట్లు, ముడిసరుకుకు సంబంధించి బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాల చెల్లింపునకు రూ.1150 కోట్లు, మొత్తంగా రూ.1650 కోట్లను రెండు విడతల్లో కేంద్రం అందించిందనీ,ఆ తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు మరలా కేంద్రంతో సంప్రదింపులు జరిపిన మీదట తాజాగా కేంద్రప్రభుత్వం ఒకేసారి రూ.11,440కోట్ల ఆర్థిక సాయం ప్రకటించడం నిజంగా అభినందనీయమన్నారు.1994 లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం బారినుంచి, 2019-24 మధ్యలో జగన్మోహన్ రెడ్డి నుంచి విశాఖ ఉక్కుని కాపాడిన ఘనుడు చంద్రబాబే అని అలాంటి నాయకున్ని ఎన్నుకోవడం రాష్ట్ర ప్రజల అదృష్టమని రాష్ట్రం అభివృద్ధికి మరిన్ని ఎన్నో సంక్షేమ పథకాలను సీఎం చంద్రబాబు తీసుకువస్తారని అందుకే ప్రతి ఒక్కరు ఆయన వెంట ఉండి ఆయనకు అండగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా మహిళా నాయకురాలు వైకుంఠం జ్యోతి, తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కంటి చూపే డ్రైవర్లకు ప్రాణదారం

**కడప జిల్లా రవాణా శాఖ ఉప కమిషనర్ ఏ.చంద్రశేఖర్ రెడ్డి**

**పులివెందుల జనవరి 21 సూర్య న్యూస్:** 36వ జాతీయ రవాణా భద్రత మహోత్సవాల సందర్భంగా మంగళవారం పులివెందుల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వి.వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం నందు పులివెందుల పట్టణంలోని ఆటో డ్రైవర్లకు, ఆర్టీసీ బస్సు, పాఠశాల, కళాశాల బస్సుల డ్రైవర్లకు కంటి చూపు డాక్టర్ బాలాంజనేయులు పర్యవేక్షణలో ఉచితం కంటిచూపు శిబిరాన్ని కడప జిల్లా రవాణా శాఖ ఉప కమిషనర్ ఏ.చంద్రశేఖర్ రెడ్డి ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు డ్రైవింగ్ చేస్తే డ్రైవర్ కు కంటి చూపే ప్రాణాలు కాపాడే ప్రధాన ఆధారమని డ్రైవర్ లక్ష్యం గమ్యస్థానం చేర్చడం అలా చేర్చాలి అంటే డ్రైవర్ కి కంటి చూపు పూర్తిస్థాయిలో ఉండాలని అలాంటి కంటి పరీక్షలు మా ఆధ్వర్యంలో నిర్వహించడం సంతోషకరమైన విషయమని అన్నారు. ప్రతి ఒక్క డ్రైవర్ నిరంతరము వారి కంటి చూపును పరీక్ష చేయించుకుని డాక్టర్ల సలహా మేరకు సూచనలు పాటిస్తూ డ్రైవింగ్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ వై.ప్రసాద్, ఆర్టీసీ యంఎఫ్ శ్రీకాంత్, కంటి పరీక్షల సిబ్బంది, స్కూల్ బస్సులు, ఆర్టీసీ బస్సులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



## అధిక రసాయనిక ఎరువుల వాడకం వల్ల భూమి నిస్సారం

**: జిల్లా వ్యవసాయ అధికారి**






**రైతులతో మాట్లాడుతున్న వ్యవసాయ అధికారులు**

**రుద్రవరం జనవరి 21 సూర్య న్యూస్** వ్యవసాయ రైతులు అధిక రసాయనిక ఎరువుల వాడకం వల్ల భూమి నిస్సారవంతమై సారవంతాన్ని కోల్పోతుందని జిల్లా వ్యవసాయ అధికారి ప్రభావతమ్మ , మండల అధికారి నాగేంద్రప్రసాద్ లు అన్నారు. మంగళవారం మండలంలోని కోటకొండ,ఎల్లావత్తుల గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు రసాయనిక ఎరువుల వినియోగం, వారికి సూచించిన పురుగుమందుల వాడకం గురించి తెలియజేయడం జరిగిందన్నారు. మినుము పంటలో పల్లాకు దిగులు నివారణకై పంటలో నాలుగు సాళ్ళు జొన్న పంటను సాగు చేసుకోవచ్చన్నారు. రైతులు యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారులు రాజు, పహిమాతబస్సుమ్, రైతు సేవ కేంద్రాల సిబ్బంది రేవతి,రేష్మ,శివకృష్ణ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు
# స్టడీ మెటీరియల్ అందజేత



**హిందూపురం జనవరి 21సూర్య న్యూస్** స్థానిక నియోజకవర్గం పరిధి లోని లేపాక్షి మండలం చోళసముద్రం ఉన్నత పాఠశాల లో మంగళవారం పదవ తరగతి విద్యార్థుల కుస్టడీ మెటీరియల్, ను చోళసముద్రం పూర్వ విద్యార్థి అశ్వర్థ నారాయణ అందచేశా రు. కల్లూరు గ్రామవాసి అయిన ఉపాధ్యాయుడు అశ్వర్థ నారాయణ స్టడీ మెటీరియల్ ను ఉచితంగా అందచేసి ఈ సందర్భంగా అయన మాట్లాడుతువిద్యార్థులు పదవతరగతి పరీక్షలలొ మంచిగా చదువుకొని, పాఠశాలకు,మి తల్లీ తండ్రుల కు మంచి పేరు ప్రతిష్ట లు తీసుకుని రావాలని ఆయన తెలియచేసారు.ప్రధానోపాధ్యాయులు జి.యన్.ప్రకాష్ ఆధ్వర్యంలో పాఠశాలలో జరిగిన కార్ర్యమంలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో తయారు చేసిన మెటీరియల్ ను అందరికీ అందచేసి వారికి చదువు ప్రాముఖ్యతను,సామాజికస్పృహ ప్రతిఒక్కరికీ వుండాలని తెలియచేసి ఉన్నత స్థాయికి ఎదగాలని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పవన్ కుమార్ రెడ్డి, శివారెడ్డి, మునవర్, రవికుమార్,ప్రసాద్, శ్రీరాములు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# సీతారాంపురంలో గ్రామసభ

**అశ్వాపురం జనవరి 21 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని సీతారాంపురం గ్రామపంచాయతీలో పంచాయతీ సెక్రెటరీ ఎం సంధ్య ఆధ్వర్యంలో గ్రామ సభ



నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్ గా అశ్వాపురం ఎంపీడీవో వరప్రసాద్ పాల్గొన్నారు. సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ ప్రజా పాలన పథకాలలో రెండు పథకాలు అమలయ్యాయి మిగతా పథకాలు గురించి వివరిస్తూ ఆహార భద్రత కార్డు, ఇందిరమ్మండ్లు లేని వారు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని కోరినారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చిరంజీవి పార్కును ప్రజల కోసం ఆహ్లాదకరంగా ఉండేలా పున నిర్మాణం

**రూ. కోటి 26 లక్షలతో పార్కు అభివృద్ధి... వచ్చే నెల రెండో వారంలో మెగా ఫ్యామిలి సభ్యులతో ప్రారంభం...శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్**

**రాజమహేంద్రవరం (సిటీ) జనవరి 21 సూర్య న్యూస్:-** స్థానిక కంబాల చెరువు వద్ద ఉన్న చిరంజీవి పార్కును ప్రజల కోసం ఆహ్లాదకరంగా ఉండేలా పున నిర్మాణం చేస్తున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. ఆ పార్కు పున నిర్మాణం పనులను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ జనసేన పార్టీ రాజమండ్రి సిటీ అధ్యక్షులు వై శ్రీను, జిల్లా కార్యదర్శి జామి సత్యనారాయణ తదితర కూటమి నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ మన్యం పులి అల్లూరి సీతారామరాజుతో పాటు ఆ ఉద్యమంలో ఆయనతో పాల్గొన్న 11 మంది మన్యం వీరుల విగ్రహాలను రూ. 50 లక్షలతో ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. దాంతో పాటు చుట్టూ బ్యూటిఫికేషన్ చేసేందుకు రూ. 70 లక్షలు వెచ్చించినట్టు తెలిపారు. మొత్తం కోటి 26 లక్షలతో పార్కును పున నిర్మాణం





చేయడం జరుగుతోందన్నారు. సమాజ సేవకురాలు మదర్ థెరిస్సా విగ్రహం ఉన్న ఇదే పార్కును గతంలో కేంద్ర మాజీ మంత్రి, మెగా స్టార్ చిరంజీవి ప్రారంభించారని, ప్రస్తుతం జరుగుతున్న పార్కు పనులు పూర్తయిన తరువాత ఫిబ్రవరి రెండవ వారంలో మెగా ఫ్యామిలికి చెందిన వారితో ప్రారంభించాలన్న ఆలోచనలో ఉన్నట్టు తెలిపారు. స్థానిక కూటమి నాయకులు, నగర పాలక సంస్థ అధికారులు ఆయన వెంట ఉన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## కూటమి ప్రభుత్వంలో రోడ్ల నిర్మాణానికి మహర్దశ

**విశాఖ స్టీల్ ప్లాంట్‌ను పరిరక్షించడానికి తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి కృషి చేస్తోంది**

**గన్నవరం జనవరి 21 సూర్య న్యూస్** కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి వైపు అడుగులు వేస్తుంది.



గన్నవరం నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో నడపడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావ్ పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ఆత్కూరు గ్రామంలో రూ.76 లక్షల మేర నిధులతో రెండు సీసీ రోడ్ల నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రోడ్ల నిర్మాణానికి మహర్దశ వచ్చిందని అన్నారు. గ్రామాలతో పాటు జాతీయరహదారులను కలుపుతూ అనుసంధానంగా రోడ్లను నిర్మిస్తున్నామని చెప్పారు.ఆంధ్రుల హక్కు గా ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్‌ను పరిరక్షించడానికి తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి కృషి చేస్తోందన్నారు. పోరాటాలు, ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ పునర్జీవింప చేయడానికి ఎన్డీఏ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తోందని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఢిల్లీ వెళ్ళిన ప్రతిసారి కేంద్రం ద్వారా మన రాష్ట్రానికి శుభవార్తను చెబుతూనే ఉన్నారన్నారు. ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన విశాఖ స్టీల్ ప్లాంట్‌ను పరిరక్షించేందుకు రూ.11.440 కోట్ల ఆర్థిక ప్యాకేజీకి మంజూరు చేస్తూ కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఆమోద ముద్ర వేయడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషి ఎంతో ఉందన్నారు. అమరావతి పోలవరం కు కేంద్రం నిధులు మంజూరు చేయటం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు . గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కేసుల నుండి విముక్తి చేయాలనీ రాష్ట్రాన్ని తాకట్టు పెడితే ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు అందుకు భిన్నంగా రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా హస్తిన పర్యటన చేస్తున్నారని వెల్లడించారు. రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యం గా మైనస్ డిగ్రీల చలిలో యువకుడి లా దావోస్ పర్యటిస్తున్నారని చెప్పారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే విశాఖ స్టీల్ ప్లాంట్ అప్పుల్లో కూరుకుపోయిందని వ్యాఖ్యానించారు. స్టీల్‌ప్లాంట్ ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషి ఫలితంగానే రూ.11,440 కోట్లను కేంద్రం ప్రకటించిందని తెలిపారు. నేడు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్న ప్లాంట్‌ను గట్టెక్కించేది కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడేనని ఎమ్మెల్యే యార్లగడ్డ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ళ సూర్యనారాయణ ప్రసాద్ (సూర్యం), రాష్ట్ర తెలుగుమహిళా ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కళ్యాణి, గ్రామ టిడిపి అధ్యక్షులు అట్లూరి రామ్ కిరణ్, ఉంగుటూరు మండల టిడిపి అధ్యక్షులు ఆరుమళ్ళ కృష్ణారెడ్డి, గ్రామ ప్రముఖులు అడుసుమిల్లి రంగధామరావు, అడుసుమిల్లి రామబ్రహ్మం, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మేడేపల్లి రమ, బాపులపాడు మండల టిడిపి కార్యదర్శి పుట్టా సురేష్,స్థానిక టిడిపి నాయకులు లంకా నాని, వడ్డమూడి సుబ్బారావు, తాతినేని సృజన్ బాబు, నాగరాజు, కొండేటి వెంకటేశ్వరరావు, కుందేటి చంద్రశేఖర్, మాదాల శ్రీనివాసరావు, నక్కా ప్రసాద్, మండాది రవీంద్ర, కడగల శ్రీనివాసరావు, కారం విజయ్, బొప్పన భాస్కరరావు, యలమర్తి నిఖిల్, సొంగా జయరాజు, షేక్ బాజీ షరీఫ్, కలపాక ఆశీర్వాదం, గంటా శ్రీను, సింగనపల్లి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## వాహన యజమానులు ,డ్రైవర్లకు ప్రజలకు రోడ్డు రహదారి భద్రత పట్ల అవగాహన

**రాజమహేంద్రవరం (సిటీ) జనవరి 21సూర్య న్యూస్:** జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం 2025 లో భాగంగా జిల్లా రవాణా అధికారి ఆర్. సురేష్ వారి సూచనల



మేరకు రాజమహేంద్రవరం గోదావరి గట్టున గల పి.వి.నరసింహారావు పార్కు ఎదురుగా రవాణా మరియు రవాణేతర వాహన యజమానులు డ్రైవర్లకు మరియు ప్రజలకు రోడ్డు రహదారి భద్రత పట్ల అవగాహన కల్పించి వివిధ రకముల ఆటోలు మరియు వివిధ రకముల వాహనములపై రోడ్డు భద్రతను సూచించు పోస్టర్లు అతికించినారు.ఈ కార్యక్రమములో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు సి. హెచ్. సంపత్ కుమార్, ఎమ్. రవికుమార్, జి. రాంనారాయన్, సహాయ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు కె. చైతన్య సుమ , పి. వి. వి. సాయి కుమార్, వాహనదారులు హాజరయ్యారు.

## జాతీయ రహదారుల భూసేకరణను పూర్తి చేయండి

**నంద్యాల జనవరి 21 సూర్య న్యూస్** రాష్ట్రంలోని వివిధ జాతీయ రహదారుల ప్రాజెక్టుల నిర్మాణం, విస్తరణకు అవసరమైన భూసేకరణను పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన



కార్యదర్శి కె. విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లు మరియు %జిఇ% లతో పాటు రెవెన్యూ, అటవీ, %ం=ఉడి%, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ.. జాతీయ రహదారుల వంటి ప్రాధాన్య రహదారుల నిర్మాణం, విస్తరణకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి సంబంధిత నిర్మాణ సంస్థలకు సకాలంలో అందించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్లు, జేసీలను ఆదేశించారు. అనంతరం జిల్లాల వారీగా కలెక్టర్లు, జేసీలతో జాతీయ రహదారులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, అటవీ అనుమతులపై సీఎస్ విజయానంద్ సమీక్షించారు. భూసేకరణకు సంబంధించి నిబంధనల ప్రకారం రైతులకు పరిహారం అందించాలని, భూసేకరణ ప్రక్రియను సకాలంలో పూర్తి చేసి ఆయా నిర్మాణ సంస్థలకు ఇవ్వాలని స్పష్టం చేశారు. రెవెన్యూ, అటవీ, టీఆర్అండ్‌బీ, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా, రోడ్ ట్రాన్స్‌పోర్ట్ అండ్ హైవేస్ మినిస్ట్రీ ఆఫ్ అధికారులు సమన్వయంతో పనిచేసి సకాలంలో పలు సమస్యలను పరిష్కరించాలని విజయానంద్ సూచించారు.

# అభివృద్దే లక్ష్యంగా అధికారులు పని చేయండి

**ప్రభుత్వ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రి సవితమ్మ**

**గోరంట్ల జనవరి 21 సూర్య న్యూస్** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా కొనసాగుతున్న కూటమి ప్రభుత్వంలో ప్రజల అంచనాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ అన్నారు.ప్రభుత్వ పథకాలపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని గోరంట్ల పట్టణంలో కే ఎన్ బి కన్వెన్షన్ హాల్ నందు గోరంట్ల మండలం ప్రభుత్వ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ ఈసందర్భంగా అన్ని శాఖల అధికారులతో రివ్యూ నిర్వహిస్తూ ముఖ్యంగా ప్రజలకు త్రాగునీరు, రైతులకు సాగునీరు ,విద్యుత్ అంత రాయం లేకుండా చూడాలి అని అధికారులను ఆదేశించారు. మండలం కు సంబంధించి ఎటువంటి సమస్యలు ఉండకూడదని డ్రైనేజ్ కాలువలు ,వాటర్ ట్యాంకులు ,ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులో ఉండాలని తెలియచేసారు.ప్రజల సమస్యల కోసమే అధికారులు ఉన్నారు.అధికారులే సమస్య గా మారితే ఉపేక్షించేది లేదని మంత్రి తెలిపారు. వైద్యాధికారులు మరియు సిబ్బంది ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని వారికి మెరుగైన వైద్య సేవలను అందించాలని ఎక్కడ కూడా అలసత్వం లేకుండా చురుకుగా ఉంటూ సీజనల్ గా వచ్చే



వ్యాధుల బారిన పడకుండా చూడాలని ఆదేశించారు.గ్రామాల్లో మంచి నీరు,విద్యుత్, శానిటేషన్ విషయాలలో అధికారులు ప్రజా ప్రతినిధులు నిత్యం పర్యవేక్షించాలి. ప్రతి లబ్దిదారునికి రేషన్ అందాలి ,రేషన్ ఇవ్వలేదు అనే ఒక్క ఫిర్యాదు కూడా రాకూడదు.ముఖ్యంగా గోరంట్ల మండలం లో వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని తాగునీటి సమస్య లేకుండా చూడాలని ఇప్పటికే ప్రణాళికలు వేయాలని అధికారులను ఆదేశించారు.సమస్యలతో కార్యాలయంకు వచ్చే ప్రజలను కార్యాలయం చుట్టూ తిప్పుకోకుండా ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించాలని తెలిపారు.సచివాలయ ఉద్యోగులు విధుల పట్ల ప్రజల



సమస్యల పట్ల అలసత్వం వహిస్తే సహించేది లేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు తహసిల్దార్ మారుతి ప్రసాద్, సీఐ బోయ శేఖర్, ఎంపీడీవో నరేంద్ర కుమార్, ఎంఈఓ గోపాల్ మరియు గ్రామ సచివాలయ అధికారులు ,నాయకులు టిడిపి మండల కన్వీనర్ సోమశేఖర్, పట్టణ కన్వీనర్ కట్టల రఘునాథ్ రెడ్డి, సీనియర్ నాయకులు బాలకృష్ణ చౌదరి, మాజీ సర్పంచ్ నరేష్,ఉత్తమ రెడ్డి, వేణుగోపాల్ రాయల్, కురుమల జయరాం,పచ్చ అశోక్, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ కొరకు ప్రచారం



**అశ్వాపురం జనవరి 21 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఏం శేషబాబు ఆధ్వర్యంలో కళాశాల అధ్యాపకు సిబ్బంది మంగళవారం కళాశాల అడ్మిషన్ కొరకై మిట్టగూడెం, అశ్వాపురం జడ్.పి.ఎస్ స్కూలు ను సందర్శించి తమ కళాశాలలో ఉన్న వసతుల గురించి వివరించారు. అనంతరం హెచ్ఎం యోగిత వేణిని సన్మానించారు.

## ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని బిజెపి యువ నాయకుడు అర్వణ నరసప్పకే కేటాయించాలి

**ఆస్పరి జనవరి 17 సూర్య న్యూస్:** ఆలూరు నియోజకవర్గం లోని ఆలూరు మార్కెట్ యార్డు చైర్మన్ పదవిని ఎస్సీ రిజర్వేషన్ చేసినందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి బిజెపి పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలుపుతూ గత కొన్ని సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీకి



ఎనలేని సేవలు అందిస్తూ నియోజకవర్గంలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన అర్వణ నరసప్పకె ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ యార్డ్ కేటాయించాలని కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యమైన బిజెపి ఆస్పత్రి మండల నాయకులు, మండల ప్రధాన కార్యదర్శి చక్రాల శ్రీనివాసులు, మండల ఉపాధ్యక్షులు పప్పు లక్ష్మన్న, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు రాముడు తదితరులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం వారు మీడియాతో మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలోని ఆస్పరి మండలంలో భారతీయ జనతా పార్టీ ద్వారా రైతులకు సంబంధించి ప్రతి సమస్యను అర్వణ నరసప్ప తమ వంతుగా కృషి చేస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేశారని అన్నారు. అంతేకాకుండా తరఫున నరసప్ప ఆలూరు నియోజకవర్గంలోని ఆస్పరి మండలంలో బిజెపి పార్టీలో సాధారణ కార్యకర్త స్థాయి నుండి నిస్వార్థపు సేవలందిస్తూ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పలు పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారన్నారు. అంతేకాకుండా కూటమి ప్రభుత్వంలో బిజెపి పార్టీ తరఫున చురుకుగా పనిచేయటమే కాక భారతీయ జనతా పార్టీ విజయానికి ధనవంతంగా పనిచేస్తూ ప్రధాన అజెండాగా భావిస్తూ పార్టీ కోసమే నిరంతరం కృషిచేసిన వ్యక్తిగా నిలిచారని అలాంటి వ్యక్తిని కూటమి ప్రభుత్వంలో ఆయనకు ఆలూరు మార్కెట్ యార్డు చైర్మన్ పదవిని తప్పకుండా ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు

## నంద్యాలను స్వచ్ఛ జిల్లాగా తీర్చిదిద్దండి

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల జనవరి 21సూర్య న్యూస్** జిల్లాలో పారిశుద్ధ్య కార్యక్రమాలు మొక్కుబడి రీతిలో కాకుండా ముమ్మరంగా చేపట్టి నంద్యాల జిల్లాను స్వచ్ఛ జిల్లాగా తీర్చిదిద్దేందుకు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పంచాయతీరాజ్, ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం




కలెక్టరేట్‌లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి చెత్త సంపద తయారీ కేంద్రాలు, సామాహిక మరుగుదొడ్ల కాంప్లెక్సులు తదితర పారిశుద్ధ కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లా పంచాయతీ అధికారి జమీవుల్ల, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా నంద్యాల జిల్లాను స్వచ్ఛ జిల్లాగా చూపించేందుకు నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి స్థాయిలో సాధించాలని పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాలలో ఇంటింటి నుండి సేకరించిన చెత్తను తడి, పొడి చెత్తగా విభజించి చెత్త నుండి సంపద వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. చెత్త సంపద తయారీ కేంద్రాలు వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందుకు సంబంధించి పంచాయతీరాజ్ (గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు పూర్తిస్థాయి శ్రద్ధ పెట్టి సంపూర్ణ పారిశుధ్యంపై దృష్టి సారించాలన్నారు. కొత్తపల్లి, సిరివెళ్ల, పాములపాడు, బండి ఆత్మకూరు మండలాలలో క్లోరినేషన్, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులు శుభ్ర పరచడం తదితర పారామీటర్లలో వెనుకబడి ఉన్నారని పనితీరు మెరుగుపరచుకొని ప్రగతి చూపించకపోతే ఉపేక్షించేది లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి అధిక ప్రాధాన్యతనిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ విజన్ ను దృష్టిలో ఉంచుకుని ఈఓఆర్డీలు శ్రద్ధతో పారిశుద్ధ్య కార్యక్రమాలను ముమ్మరం చేయాలన్నారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టకుండా అంకెల గారడీతో మభ్యపెడితే ఊరుకునేది లేదన్నారు. జిల్లాలో 417 సామూహిక మరుగుదొడ్ల నిర్మాణానికి గాను 192 పూర్తి అయ్యాయని, ఇంకా ప్రారంభించని 167, వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న సామూహిక మరుగుదొడ్ల నిర్మాణాలను త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలన్నారు. పూర్తి అయిన సామూహిక మరుగుదొడ్లను తాను స్వయంగా తనిఖీ చేస్తానని కలెక్టర్ తెలిపారు. అలాగే మంజూరైన సోకు పిట్ల నిర్మాణాలకు కూడా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 6000 రూపాయల యూనిట్ కాస్ట్ తో వ్యక్తిగత సోక్ పిట్ల నిర్మాణాల ప్రతిపాదనల మేరకు మంజూరు చేస్తామన్నారు.

# రాష్ట్ర అభివృద్ధికి వెన్ను దన్నుగా నిలుస్తున్న బీజేపీ

**రాష్ట్ర అభివృద్ధికి 3 లక్షల కోట్ల నిధులు...నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులుగా అభిరుచి మధు**

**నంద్యాల జనవరి 21 సూర్య న్యూస్** కూటమి ప్రభుత్వం అభివృద్ధికి బిజెపి పార్టీ వెన్ను దన్నుగా నిలుస్తుందని నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు పేర్కొన్నారు.నంద్యాల కూటమి ప్రభుత్వం అభివృద్ధి పయనంలో నడవడానికి బిజెపి ఎంతో దోహద పడుతుందని అన్నారు.ఆరు నెలల్లో కూటమి ప్రభుత్వానికి 3 లక్షల కోట్ల నిధులు కేటాయించారని అన్నారు. మండలాల్లో బిజెపి వ్యవస్థ లేకపోవడాన్ని గుర్తించి బలోపేతం చేశానని అన్నారు.అన్ని మండలాల్లో తిరిగి లక్ష పైన ప్రాథమిక సభ్యత్వాలు చేయించి 1250 బూతు కమిటీలు








బిజెపి కార్యాలయంలో మంగళవారం ఉదయం బిజెపి పార్టీ పెద్దలు నంద్యాలకు చేరుకున్నారు.పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఇటీవల జరిగిన జిల్లా అధ్యక్ష ఎన్నికల ఫలితాలను వెల్లడించారు.జిల్లా బిజెపి ఎన్నికల్లో పలువురు పోటీ పడ్డారు.నాటి నుంచి నేటి వరకు అధ్యక్ష పదవి ఎవరికి వరిస్తుందో అని ఉత్కంఠంగా ఎదురుచూశారు. బిజెపి పెద్దల సమక్షంలో హర్షధ్వానాల మధ్య జిల్లా అధ్యక్షులుగా అభిరుచి మధుపేరును ప్రకటించారు. అభిమానులు కేరింతలు, ఈలలు,చప్పట్లు,వాయిద్యాలు,భానా సంచ శబ్దాలతోమారుమోగింది.అనంతరం ర్యాలీగా విఘ్నేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరైపూలమాలలు,బొకే లు, శాలువాలు కప్పి ఆనందం పంచుకున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ అయిదు ఏళ్ల నష్టాన్ని మరచిపోయే విధంగా నిధులు అందిస్తున్నారని పేర్కొన్నారు.రైల్వే జోన్,పోలవరం ప్రాజెక్టు,రాజధాని,జాతీయ రహదారులు,రైల్వే జంక్షన్లు కు నిధులు అందించడంతో అభివృద్ధి దూసుకుపోతోందని అన్నారు.విశాఖ ఉక్కు,ఆంధ్రుల హక్కు అనే నినాదం పోకుండా 12 వేల కోట్ల నిధులు ఇచ్చి ఆదుకున్నారని అన్నారు.రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా అధ్యక్షుల ఎన్నికలు జరిగాయని అన్నారు.రాష్ట్ర పార్టీ నాయకులు గుర్తించి నంద్యాల జిల్లా అధ్యక్షులుగా ఎన్నికచేశారని బిజెపి పెద్దలు అందరికీ పేరు,పేరున కృతజ్ఞతలు తెలిపారు.నంద్యాల లో ఆయుధు ఏళ్ల క్రితం బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గా ఉండి 7 నెలల వ్యవధిలో బిజెపి పార్టీకి చేసిన సేవలను గుర్తించి జిల్లా కో ఆర్డినేటర్ పదవి ఇచ్చారని అన్నారు.జిల్లా వ్యాప్తంగా 37 మండలాల్లో 35 ఏర్పాటు చేసి దాదాపు 36 మండలాల్లో 33 మండలాల కు అధ్యక్షులతో పాటు కమిటీలు వేయటం జరిగిందని అన్నారు.పని తీరును రాష్ట్ర పార్టీ మెచ్చుకొని ,రాష్ట్రంలో జరిగిన సభ్యత్వ నమోదులో నంద్యాల జిల్లా అయిదవ స్థానంలో,రాష్ట్ర స్థాయిలో నిలబడటం వల్ల ఈ పదవి లభించిందని పేర్కొన్నారు.బాధ్యత పెరిగి,జిల్లా అధ్యక్ష బాధ్యతలు ఇద్దారన్నారు.రాష్ట్ర పార్టీ నా మీద పెట్టిన ఈ బాధ్యతను దైవంగా భావించి ఎక్కువ సమయం కేటాయిస్తానని అన్నారు.జిల్లా నుంచి అసెంబ్లీ,పార్లమెంట్ కానీ రాబోయే ఎన్నికల్లో రాష్ట్ర పార్టీ తీసుకున్న నిర్ణయాల్లో భాగంగా కూటమి ఒప్పందాలు పాటిస్తుత్తవని సరిగా ఇక్కడినుంచి కొన్ని సీట్లు కోరతామని అన్నారు.అలాగే గ్రామ సర్పంచ్,మున్సిపల్ కౌన్సిల్ ఎన్నికల్లో మా సీట్లు సాధించుకొని గెలిచి తీరుతామని అన్నారు.బిజెపి ప్రముఖులు పాల్గొన్నారు.

సూర్య

బుధవారం 22 జనవరి, 2025

## అనంతపురం జిల్లాలో రజిక వెల్ఫేర్ డెవలప్మెంట్
# ఫెడరేషన్ చైర్మన్ సి.సావిత్రి పర్యటన

**అనంతపురం :** అనంతపురం జిల్లాలో రజిక వెల్ఫేర్ డెవలప్మెంట్ ఫెడరేషన్ చైర్మన్ సి.సావిత్రి పర్యటన లో భాగంగా మంగళవారం మధ్యాహ్నం అనంతపురం ఆర్ అండ్ బి అతిథి గృహం



లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రజిక వెల్ఫేర్ డెవలప్మెంట్ ఫెడరేషన్ చైర్మన్ సి.సావిత్రి మాట్లాడుతూ...ఈరోజు అనంతపురం జిల్లాలోని గుత్తి, గుంతకల్, తాడిపత్రి, అనంతపురం టౌన్ తదితర ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించడం జరిగిందని,ఈ సందర్భంగా చాలా సమస్యలు నా దృష్టికి వచ్చాయని తెలిపారు. రజిక లకు ఆర్థిక సహాయం కావాలని, ఎందుకంటే దాదాపు గా పది సంవత్సరాల కిందట ధోబి ఘాట్లు నిర్మించడం జరిగిందని, అవి ఇప్పుడు దాదాపు శిథిలావస్థలో ఉన్నాయని, అప్పటినుండి ఏలాంటి మరమత్తులు చేయలేదని, వృత్తిపరంగా చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారన్నారు.ఈ సమస్యలన్నింటిని పరిష్కరిం చడం కొరకు వారికి ఆర్థికంగా సహాయం అందించడం ఎంతో అవసరమని అన్నారు.ఈ సమ స్యను ప్రభుత్వ దృష్టి తీసుకెళు ్ళటకు ఒక వారధి కావాలని దీనికి రజక కులానికి సంబంధించిన ఒక స్త్రీ లేదా పురుషుడు సమస్యలో ఉన్నారంటే ఆ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళుటకు చాలా ఇబ్బందిగా ఉన్నదని గతంలో ఇలాంటి సమస్యకు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేందుకు ఒక వెల్ఫేర్ కమిటీ ఉండేదని, ఇప్పుడు పని చేయడం లేదన్నారు. జీవో నెంబర్ 6 ప్రకారం వెల్ఫేర్ కమిటీ లో జిల్లాలోని రజక కులానికి చెందిన నలుగురు సభ్యులను నియమిస్తారని, అందులో ఒక మహిళ ఖచ్చితంగా ఉండేవారని , ఇలా ఒక రెవెన్యూ డివిజన్ కు ఒకడు ఉండే విధంగా జిల్లా కలెక్టర్ గారు చైర్మన్ ఉండే విధంగా ప్రతిపాదనలు ఉన్నాయని తెలిపారు. అప్పుడు రజకుల సమస్యలను ఆ కమిటీ మీటింగ్ లో చర్చించి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు. జీవో నెంబర్ 6 ప్రకారం త్వరలో రెండు జిల్లాలలో కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తద్వారా సమస్యలను పరిష్కరించేందుకు వీలవుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ గారిని కలిసి జిల్లాలో,రాష్ట్రం లో జీవో నెంబర్ 27 అమల్లోకి తీసుకురావాలని వినతి పత్రం అందిస్తున్నామని తెలిపారు. జీవో నెంబర్ 27, సంవత్సరం1996 లో వచ్చిందని, ఈ జీవోలో ప్రభుత్వానికి సంబంధించిన ప్రభుత్వ ఆసుపత్రులు, ఎస్సీ, ఎస్టీ, బిసి హాస్టల్స్ లో బట్టలు ఉతికే కార్యక్రమాన్ని కేవలం రజకులకు మాత్రమే ఇవ్వాలనే ప్రతిపాదన జీవో నెంబర్ 27 లో ఉందని తెలిపారు. మున్సిపాలిటీ, పంచాయతీ స్థలాలలో నిర్మించబడిన షాపు రూములలో రాజకులకు లాండ్రీ పెట్టుకోవుటకు 5 శాతం షాపులు కేటాయించాలని తెలిపారు. ఇంతవరకు ఎక్కడ అమలు కాలేదని తెలిపారు. ఐదు శాతం షాపు రూములను కేటాయించే విధంగా ప్రభుత్వానికి వినతి పత్రం సమర్పించడం జరుగుతుందని తెలిపారు.అలాగే రజకులకు సంబంధించిన కాంట్రాక్టు ఉద్యోగాలు రజకులకు మాత్రమే కేటాయించాలని అప్పుడే వారు వృత్తిపరంగా అభివృద్ధిచెందుటకు అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అనంతపురం,సత్యసాయి జిల్లాలో మెడికల్ కాలేజీ లు పెద్దపెద్ద ఆసుపత్రులు ఉన్నాయని వీటన్నిటికీ పాత పద్ధతుల్లా కాకుండా అత్యాధునికంగా మార్పు చేసి రజక యువకులకు ఉపాధి కల్పిస్తారని, పాత ధోబి ఘాట్ స్థానంలో మోడ్రన్ దోబి గాట్స్ ఏర్పాటు చేయాలని రజక యువతి, యువకులకు ఉపాధి కల్పిస్తారని ఆశిస్తున్నామని తెలిపారు. దీనిని కలెక్టర్ మరియు స్థానిక ఎమ్మెల్యే, మరియు ఎంపీ గారి దృష్టికి తీసుకెళ్లి రజకులకు సహాయం అందించాలని కోరామన్నారు.ఈ కార్యక్రమంలో రజిక వెల్ఫేర్ డెవలప్మెంట్ ఫెడరేషన్ డైరెక్టర్ రామాంజి ,ఇ డి బీసీ వెల్ఫేర్ అధికారి సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## సంకల్ప, పీఎం విశ్వకర్మ, DSC నైపుణ్యాభివృద్ధి
# కార్యక్రమాలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,**

**అనంతపురం :** సంకల్ప, పీఎం విశ్వకర్మ, DSC నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, అధికారులకు ఆదేశించారు. మంగళవారం




అనంతపురం కలెక్టరేట్ లోని మినీ మీటింగ్ హాల్ లో జిల్లా నైపుణ్య కమిటీ (డిస్టిక్ స్కిల్ కమిటీ) సమావేశం నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. స్కిల్ డెవల ప్మెంట్ మిషన్ సామర్థ్యం పెంపుందేలా చూడాలని జిల్లా లో నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెద్ద ఎత్తున జరిగేలా చూడాలన్నారు. సంకల్ప, పీఎం విశ్వకర్మ, DSC తదితర కార్యక్రమాలనుపై చర్చించి జిల్లా నైపుణ్య అభివృద్ధికి ప్రణాళికను తయారు చేసేందుకు కావలసిన చర్యలు తీసుకోవాలన్నారు. సంకల్ప ద్వారా నైపుణ్యాభివృద్ధి కార్యకలాపాలపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని ఎక్కువమందిని శిక్షణ ఇచ్చేటట్లు, సెంటర్లు పెంచే విధంగా చూడాలని తెలిపారు. దీనికి సంబంధించి నివేదికలు తయారు చేయాలని,శిక్షణ ఇచ్చిన తర్వాత వారికి కంపెనీలలో ఉద్యోగ అవకాశం కల్పించే విధంగా జాబ్ మేళా నిర్వహించాలని తెలిపారు. ఈ జాబ్ మేళా నందు రీజనల్, జిల్లా స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొనే విధంగా చూడాలన్నారు. ప్రతినెలా జాబ్ మేళా నిర్వహించేలా ప్రణాళికలు తయారు చేయాలన్నారు. జాబ్ మేళా నిర్వహించుటకు ఏదైనా సమస్యలు ఉంటే వెంటనే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కమిటీలోని సభ్యులందరికీ అనంతపురం జిల్లా నుండి మంచి నైపుణ్య శిక్షణ, ఉద్యోగ అవకాశాలు పెద్ద ఎత్తున జరగాలని దీనికి అందరూ కృషి చేయాలని తెలిపారు. %ఱూజ% కమిటీ సభ్యులందరికీ మెరుగైన కమ్యూనికేషన్ కోసం %ఱూజ ఔష్ట్రుఁరాూజూజూ% సమూహం ఏర్పాటు చేయాలని సూచించారు. స్కిల్స్ సెన్సెస్ పూర్తిచేసే విధంగా చూడాలని, ఆటోమోటివ్ మరియు మైనింగ్ రంగాల కోసం సమగ్ర శిక్షణా కోర్సులను అభివృద్ధి చేసి, వాటిని అమలు చేయాలని తెలిపారు. కియా సంస్థ ద్వారా 1900 మందికి శిక్షణ ఇస్తున్నామని ప్రతి నెల దాదాపుగా 240 మంది వరకు శిక్షణ పూర్తి చేసుకొని వివిధ కంపెనీలలో ఉద్యోగ అవకాశం కల్పించడం జరుగుతున్నది తెలిపారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాప్ రెడ్డి,సాంఘిక సంక్షేమ శాఖ జెడి ప్రతాప్ సూర్యనారాయణ రెడ్డి, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, జిల్లా ఉపాధి కల్పన అధికారిని కళ్యాణి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీధర్ , డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, ఇడి బి సి వెల్ఫేర్ అధికారి , ఆర్ డి టి, కియో, ఇతర సంస్థల ప్రతినిధులు,పాలిటెక్నిక్, ఐటిఐ ప్రిన్సిపల్స్ తదితర అధికారులు పాల్గొన్నారు

## రాష్ట్ర డిజిపి మరియు ఏపీఎస్ఆర్టీసీ ఎండి గౌరవనీయులు
# శ్రీ సిహెచ్ ద్వారకా తిరుమల రావు
# పుట్టపర్తి డిపో సందర్శన

**పుట్టపర్తి** శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి డిపోను సందర్శించడం జరిగింది ఉద్యోగస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎండి ఉద్యోగులకు వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు ఉద్యోగస్తులకు ఇవ్వవలసినటువంటి RPS 17 ఒకాయిలు ఈ నెల ఆఖరి లోపల చెల్లిస్తామని ఏపీఎస్ఆర్టీసీ CCS వారికి మరియు పీఎఫ్ బకాయిలు పిఎఫ్ వారికి చెల్లించడం జరిగింది అని మరియు ఉద్యోగస్తులకు కార్పొరేట్ శాలరీ ప్యాకేజీ కింద సహజ మరణానికి 5 లక్షలు మరియు ప్రమాదంలో చనిపోతే 85 లక్షలు అదనంగా 10 లక్షలు మొత్తము ఒక కోటి 5 లక్షల రూపాయలు చెల్లించడం జరుగుతుందని తెలియజేశారు లితర్వాత సంక్రాంతి పండగ తర్వాత రద్దీని పురస్కరించుకొని బస్సులు నడిపి ఆర్టీసీ చరిత్రలో అత్యధికంగా నిన్న 20-1-2025 తేదీన 23 కోట్ల 71 వేల రూపాయలు ఆదాయము ఆర్జించడం జరిగిందని ఖర్చులు తగ్గించుకొని టికెట్ రెవెన్యూ మరియు నాన్ టికెటింగ్ రెవెన్యూ మరియు కమర్షియల్ రెవెన్యూ ను పెంచుకోవాల్సిన అవసరం ఉందని సంస్థకు ఎక్కువ ఆదాయం తెస్తే బకాయిలు అన్నీ కూడా పొందవచ్చని ప్రయాణీకులకు మంచి సేవలు అందించి ప్రైవేటు వాహనాలకు దీటుగా పని చేసి ఆదాయం పెంచుకోవాలని పేర్కొన్నారు ముందుగా డిపోలో మొక్క నాటి ఉద్యోగస్తులను ఉద్దేశించి ప్రసంగించారు ఈ కార్యక్రమంలో అనంతపురం రేంజ్ డిఐజి శ్రీమతి డాక్టర్ షేముషి సత్యసాయి జిల్లా ఎస్పీ శ్రీమతి రత్న ఇతర పోలీసు అధికారులు ఏపీఎస్ఆర్టీసీ అధికారులు అన్ని అసోసియేషన్ల నాయకులు సిబ్బంది అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు

## లివర్ సమస్యతో బాధపడుతున్న
# కొత్తపల్లి గ్రామానికి చెందిన బొడ్డపాటి చిన్న

**బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు 5,000 వేలు రూపాయలు ఆర్థిక సహాయం**

**తూర్పుగోదావరి/ గోకవరం జనవరి 21సూర్య న్యూస్:** లివర్ సమస్యతో బాధపడుతున్న ఓ బాధితుడికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు 5,000 వేలు రూపాయలు ఆర్థిక సహాయం చేసారు. గోకవరం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన బొడ్డపాటి చిన్న అప్పారావు లివర్ సమస్యతో బాధపడుతున్నాడు. వల్ల భార్య నాగమణి కంబాల శ్రీనివాసరావు చేస్తున్న సేవా కార్యక్రమాలు గురించి తెలుసుకొని, తంటికొండ రోడ్డు లోని సీఎండీ కార్యాలయానికి వచ్చి సాయం చేయాలని కోరగా తక్షణమే స్పందించిన కంబాల శ్రీనివాసరావు 5,000 వేలు అందజేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ బొడ్డపాటి చిన్న అప్పారావు లివర్ సమస్యతో బాధపడుతున్నాడని ఆపరేషన్ చేయించుకోవడం కోసం హాస్పిటల్ వెళ్లడానికి దారి ఖర్చులకు డబ్బులు లేకపోవడంతో తన వద్దకు వచ్చి సాయం చేయాలని కోరగా ఐదు వేలు రూపాయలు ఆర్థిక సహాయ చేయడం జరిగిందన్నారు.. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాధరావు శర్మ, కట్టా కళ్యాణ్, బీజేపీ గోకవరం మండల మాజీ అధ్యక్షులు సత్తి వెంకట రెడ్డి, రాయపాటి గోవిందు, ఉగరాల ఆదివిష్ణు, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.




# పొలం పిలుస్తుంది

**కొడవలూరు జనవరి 21 సూర్య న్యూస్** మండలంలోని కొడవలూరు, గుండాలమ్మ పాలెం, నార్త్ రాజపాలెం గ్రామాల్లో మంగళవారం నాడు వ్యవసాయ అధికారిని సిహెచ్ఎస్ లక్ష్మీ



పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు వరిలో ఎలుకుల నివారణకు సంబంధించి బ్రోమో డైలీన్ ఉచితంగా పంపిణీ చేశారు. రైతులందరూ ఒకేసారి పొలాల్లో ఒకేరోజు ఎలుకల మందును ఉపయోగించుకోవాలని తద్వారా మంచి ఫలితాలు పొందవచ్చు అని ఆమె సూచించారు. పంట నమోదు చేసుకోవాలని ఆమె రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసా సిబ్బంది కె .విష్ణుప్రియ, జి .కవిత, డి. శ్రీ శివ జ్ఞాన రైతు, మాజీ సర్పంచి, టిడిపి మండల కన్వీనర్ కోటంరెడ్డి. అమరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# పశు ఆరోగ్య శిబిరాలు సద్వినియోగం చేసుకోండి

**ఎటపాక జనవరి 21 సూర్య న్యూస్ :** పశు ఆరోగ్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని మహేశ్వర రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నందిగామ, పిచ్చుకల పాడు లో



పశు అరోగ్య శిబిరాల నిర్వహించిన శిబిరాల్లో పాల్గొని అయన మాట్లాడారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ పశు ఆరోగ్య శిబిరాలు ఈనెల 31 వరకు ప్రతి గ్రామ పంచాయితీలో నిర్వహించనున్నట్లు చెప్పారు. ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు తాగించినట్లు చెప్పారు. ఎదకు రాని ఆరోగ్యం సరిగ్గా లేని పశువులకు, గర్భకోశ వ్యాధులకు వైద్యం చేసినట్లు తెలిపారు. బాహ్య, పరాన్న జీవులను నిర్మూలనకు వైద్యం చేయడము జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాంబాబు, స్థానిక నాయకులు, పశు వైద్యాధికారి మహేశ్వరరెడ్డి, ఎల్ ఎస్ ఏ ప్రభాకర్, ఏ హెచ్ ఎస్ ధర్మరాజు, అల్లేస్, రమేష్, సాయికుమార్ పాల్గొన్నారు.

## శ్రీశైలం శిఖరేశ్వరం వద్ద భక్తుల నిరసన
# రోడ్డుపై బైఠాయించిన భక్తులు

**ఫిట్నెస్ లేదని జీపులను అనుమతించని పోలీసులు**

**శ్రీశైలం జనవరి 21సూర్య న్యూస్** శ్రీశైలానికి సమీపంలోని శిఖరేశ్వరం వద్ద మంగళవారం ఉదయం 10 గంటల నుంచి భక్తులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఇష్టకామేశ్వరి ఆలయానికి జీపులు నడపకుండా నిలిపివేయడంపై భక్తులు రహదారిపై బైఠాయించి ఆందోళన చేస్తున్నారు. ఫిట్నెస్ లేని జీపులను పోలీసులు నిలిపివేస్తూ ఆంక్షలు విధించారు. టికెట్లు తీసు కున్న తర్వాత భక్తులను ఇష్టకా మేశ్వరి ఆలయానికి అనుమతించ కుండా ఆంక్షలు విధించడం సరికా దని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భక్తులు శిఖరేశ్వరం వద్ద ఉన్న ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్నడంతో శ్రీశైలం- దోర్నాల వైపు వెళ్లే ఆర్టీసీ బస్సులు కార్లు నిలిచిపోయాయి. వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.





## ఉప్పరపల్లి వద్ద చీని పంటను, గ్రామ సచివాలయం,
# రైతు సేవా కేంద్రం వ్యవస్థ పరిశీలన

**క్షేత్రస్థాయిలో చీని పంటను, గ్రామ సచివాలయం, రైతు సేవా కేంద్రంను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్.తో కలిసి పరిశీలించిన ఎస్సీల ఉప వర్గీకరణ ఏకసభ్య కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రా ఐ.ఏ.ఎస్ (రిటైర్డ్)**

**అనంతపురం :** అనంతపురం రూరల్ పరిధిలోని ఉప్పరపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, .తో కలిసి ఎస్సీల ఉప వర్గీకరణ ఏకసభ్య కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రా తో కలసి (రిటైర్డ్) పర్యటించారు. సోమవారం సాయంత్రం ఉప్పరపల్లి గ్రామంవద్ద ఎస్సీ కులానికి కాశయ్య, బాబయ్య అనే రైతులకు చెందిన చీని పంటను ఎస్సీల ఉప వర్గీకరణ ఏకసభ్య కమిషన్, జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం గ్రామ సచివాలయం, రైతు సేవా కేంద్రం వ్యవస్థను వారు పరిశీలించారు. అనంతపురం రూరల్ లోని ఉప్పరపల్లి గ్రామంలో ఉద్యానశాఖ ఆధ్వర్యంలో ఎస్సీ కులానికి చెందిన రైతులు కాశప్ప, బాబయ్యలకు చెందిన పొలంలో ఏపీఎంఐపీ కింద భవిష్య డ్రిప్ ఇరిగేషన్ కంపెనీ ద్వారా ప్రభుత్వం అందించిందని, మాకున్న 1.44 హెక్టార్ల భూమిలో మూడో సంవత్సరం చీని తోటలో అంతర్ పంటగా మెంతి ఆకుకూరను పండించడం జరుగుతున్నదని, తద్వారా అధిక దిగుబడితో, అధిక లాభాలు పొంది మా ఆర్థిక పరిస్థితి గతంలో కంటే మెరుగుపడిందని రైతులు ఎస్సీల ఉప వర్గీకరణ ఏకసభ్య కమిషన్, జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా ఎస్సీల ఉప వర్గీకరణ ఏకసభ్య కమిషన్, జిల్లా కలెక్టర్ లు డ్రిప్పు వినియోగించే పద్ధతిని రైతుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుండి ఇచ్చిన పథకాలు సరిపోయాయా, ఇంకా ఏదైనా సహాయం కావాలా అని కమిషన్ రైతులను అడిగారు. గ్రామ సచివాలయ వ్యవస్థ, రైతు సేవా కేంద్రంల వ్యవస్థలో చేపడుతున్న పనులను గురించి ఏకసభ్య కమిషన్ ఆరా తీశారు.

# ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలి-సిపియం వినతి

**చిలమత్తురు జనవరి 21సూర్య న్యూస్ :** మండలం లో దిగువపల్లి దగ్గర అభివృద్ధి కార్యక్రమాలకు వచ్చిన శాసనసభ సభ్యులు నందమూరి బాలక్రిష్ణ కి సిపియం ఇళ్లు స్థలాల పోరాట కమిటీ సభ్యులు వినతి పత్రం అందించారు ఈ సంధర్బంగా సిపియం జిల్లా కమిటీ సభ్యులు ఫిరంగి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూగత వైసిపి ప్రభుత్వం లో చిలమత్తూరు మండల పరిధిలోని ఇల్లు లేని నిరుపేదలు ఇళ్ల స్థలాలు మరియు పట్టాల కోసం సంబందించిన రెవిన్యూ అధికారుల అందరికి కూడా దరఖాస్తు చేసుకున్నారు. అధికారులు దరఖాస్తులను విచారణ చేశారు గుర్తించారు. గత 4 సంవత్సరాల 6 నెలలు క్రితం అర్హత లీస్ట్ ను గత ప్రభుత్వం ప్రకటించారు. పట్టాల మీద సంతకాలు చేయించి పట్టాలు ఇచ్చినట్టు ఇచ్చి వెనక్కి తీసుకొన్నారు. 90 రోజుల ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకొన్న వారికి కూడా ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ప్రభుత్వ భూమిని గుర్తించి పట్టాలు ఇవ్వలేదు. లేఅవుట్ వేసినట్లే వేసి ఆస్థలాన్ని అట్టిచేసి వైసిపి ఆ తర్వత వైసిపి భూ భూ బకాసురలకు అప్పగిచ్చేందుకు సిద్ధం అయ్యారు. దీనిని గ్రహించి సదరు కోడూరు పొలం 805,805-6, 805- 7 సర్వే నెంబరులో గుడిసెలు వేసి దాదాపు 6 నెలలు కాలం పోరాటాలు



చేశాము. అక్రమ కేసులు పెట్టి జైలుకి కూడా పంపారు. అయిన వెనుకడు వేయకుండా న్యాయ స్థానాన్ని ఆశ్రయించాము.. సిమెంటు ఇటుకలుతో రేకుల ఇంటిని నిర్మాణం చేసుకోని దాదాపు 2 సంవత్సరాల 6 నెలలు గా నివాసం ఉంటున్నామని గౌరవ హైకోర్టు గుర్తించింది. ప్రభుత్వ నివాసయెగ్యమైన, ఇప్పుడు బండాలు, సిమెంటు ఇటుకలతో ఇళ్లులో నివాసం ఉంటున్నాము. మాకు గత ప్రభుత్వం కాల యపన చేసి పేదలు పై అక్కసుతో మొసం చేసింది. కావున మెము ఇప్పుడు ఉంటున్న కోడూరు పొల: 805-5,805-6,805-7 లలో ఇళ్ల స్థలాల మంజూరు అయ్యేల అదికారులను సూచించాలని, గౌరవ హైకోర్టు ఉత్తర్వులు ప్రకారం న్యాయం జరిగేలా పట్టాలు మీ ద్వారా ఇప్పిం చాలని కోరారు.ఈ కార్యక్రమం లో సిపియం మండల కార్యదర్శి వెంకటేష్, రామచంద్ర, ఇళ్ల స్థలాల పోరాట కమిటీ నాయ కులు నరసింహా, నాగరాజు, రామాంజి, సాధాశివరెడ్డి, రాహమత్తుల్లా, గాయిత్రి,సావిత్రమ్మ, అలివేలమ్మ,సరస్వతమ్మ, ముబినా, నాగమణి తదితరులు పాల్గోన్నారు.